ఉప వేదాలు

సంగీత సాంప్రదాయ ప్రదర్శిని -1 నుంచి 4



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సంగీత సంప్రదాయ ప్రదర్శిని

శ్రీ గురుగుహ ముద్రాంకిత కృతి వక్తలైన
ముద్దుస్వామి దీక్షితులవారిపుత్రులును,
ఎట్టయపురం సంస్థానం
సంగీత సాహిత్య విద్వాంసులు నైన
బ్రహ్మశ్రీ సుబ్బరామదీక్షితుల వారిచే
రచియింపబడినది.

ద్వితీయ ముద్రణ

సంపాదకులు : ఆచార్య నోరి నాగభూషణం

పర్యవేక్షకులు : గానకళాప్రపూర్ణ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రచురణ

తొలిపలుకు

నృత్య, సంగీత, నాటకోత్సవాలను నిర్వహించటం, ఆ యా కళలలో శిక్షణాలయాలకు సాంస్కృతిక సంస్థలకు, నిస్సహాయస్థితిలో గల వృద్ధకళాకారులకు ఆర్థికసహాయముచేయటం, మరుగున పడి పోతున్న మన సంప్రదాయ, జానపద కళారూపాల పునర్వికాసానికి కృషిచేయటం మున్నగు కార్యక్రమాలతోపాటు ఆ యా రంగాలలో పరిశోధన చేయించి, గ్రంథాలు ప్రచురించే కార్యక్రమాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ చేపట్టింది. ఈ పథకం క్రింద సంస్కృతంలోని ప్రామాణిక సంగీత, నృత్యశాస్త్ర గ్రంథాలను అనువదింపజేసి ప్రచురిస్తున్నాము. ఇంత వరకు "సంగీతరత్నాకరం" మొదటి భాగం, "నృత్తరత్నావళి" ప్రచురించాము.

ప్రాచీన సంస్కృత గ్రంథాల అనువాదాలు చేపట్టటమేకాక తెలుగునాట సంగీత, నృత్య, నాటక కళా వికాసాలను తెలియపరిచే స్వతంత్రగ్రంథాలను ప్రచురించాలని కూడా అకాడమీ సంకల్పించింది. మొదట నాటక కళాభివృద్ధికి దోహదకారులైన తెలుగు నాటకకర్తలను గురించి గ్రంథాలను ప్రచురించాలని నిర్ణయించి, నాటక కర్తలుగా చిలకమర్తి, తిరుపతి వేంకట కవులు గురించిన గ్రంథాలను ప్రథమంగా వెలువరించాము. ప్రసిద్ధులైన మిగతా నాటక కర్తలను గురించి, సంగీత, నృత్య కళాకోవిదుల గురించి కూడా గ్రంథాలు ప్రచురించ తలపెట్టాము.

ఇంతేకాక ప్రస్తుతం ప్రతులు లభించని "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" వంటి అమూల్య గ్రంథాలను పునర్ముద్రించాలని కూడా అకాడమీ నిర్ణయించింది. ఐదు సంవత్సరాలనాడు చేపట్టిన ఈ గ్రంథ ప్రచురణ పథకం నేటికి సఫలమై, తొలి సంపుటము వెలువడుతున్నది. ఇది అత్యంత వ్యయంతో కూడిన కార్యము. ఈ ప్రచురణంలో ఇంత విలంబనానికి ధనాభావమే కారణము. సంగీత సంప్రదాయ ప్రదర్శిని మిగిలిన మూడు సంపుటాలు, ప్రథమాభ్యాస పుస్తకము త్వరలో వెలువరించగలమని ఆశిస్తున్నాము.

పునర్ముద్రణకు "సంగీత సంప్రదాయ ప్రదర్శిని" ప్రాతప్రతిని సిద్ధపరచిన ఆచార్య నోరి నాగభూషణంగారికి, మేము కోరినంతనే ప్రాత ప్రతిని, ఎంతో శ్రమకోర్చి, పరిశీలించి సహాయపడిన గానకళాప్రపూర్ణ శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారికి ధన్యవాదములు తెలియ పరుస్తున్నాము.

కె. ఆర్. పరమహంస
స్పెషల్ ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి

ధన్యవాదలేశము

కర్ణాటకసంగీతపు లక్ష్యలక్షణములను ఎంతో విపులముగా విశదముగాచేర్చి కూర్చిన మహాగ్రంథము ఈ సంగీత సంప్రదాయ ప్రదర్శిని. ఇప్పటి మన సంగీతకళకు ఇదిగొప్పనిధి. దీనివంటిది నాటికి నేటికి ఇంకొకటి లేదు. రహస్యముగా రక్షింపబడుచుండిన యిందలి విషయములను వెలికితీయించిన ఎ. ఎం. చిన్నసామి మొదలియారుది. వెలికితీసి చక్కగా ఏర్పఱిచి గమకాదుల నిండుగుర్తులతో దీనిని తెలుగుభాషలో లిపితో సిద్ధపఱిచిన సుబ్బరామదీక్షితులది. అచ్చపు తమిళ రాష్ట్రమున దీనినింత చక్కగా ఆకాలమున 1904 వ సంవత్సరము ప్రాంతమున అచ్చువేయించి ప్రకటించి యెందఱో సంగీతవిద్వాంసులకు రసికులకు బహుమానముగా ఇచ్చుచుండిన ఎట్టయపుర మహారాజులది-ఈ మూడు ప్రయత్నములలో దేనికంటె ఏది యెక్కువ శ్లాఘాపాత్రమో చెప్పలేము. ముగ్గురును కర్ణాటసంగీత రసికులమూర్తీభవించిన భాగ్యము. ఈ గ్రంథమునకు పీఠము వంటిది ఈ గ్రంథకర్తయే రచించిన 'ప్రథమాభ్యాస పుస్తకము' గూడ ఇట్లే చాలా విలువగలది.

ఈ రెండు పుస్తకముల ప్రతులు ప్రాయశః ముగిసిపోయి ఎన్నో యేండ్లయినవి. సంస్థానములు స్వరూపమును పోగొట్టుకొన్న అవాంతర సమయమున ఎట్టయపురము నగరులో మిగిలియుండిన కొన్ని ప్రతులను ఎవరెవరో సంగ్రహించుకొని దండుచేహారము సాగించుచుండిరి. ప్రాతమనకు పల్చని కాగితములమీద ముద్రితములైనవి గనుక ఆ ప్రతులు గూడ తాకితేచాలును విరిగిపోవు జీర్ణస్థితికి లోనైనవి.

ఈ స్థితిలో దీని పునర్ముద్రణము చేయగల పుణ్యాత్ములకై కలలుగనుచుండిన పలువులో నేనొక్కడను. ఏదైనను గొప్ప సంస్థ యొకటి చేపట్టి, నిర్వహింపవలసిన పని యిది. వ్యయ ప్రయాసములు ఎక్కువ. కేంద్రీయసాహిత్య అకాడమి తెలుగు ఉపసమితిలో నేనున్నప్పుడు ఈ పని నెరవేర్చుడని ప్రార్థించితిని. వారంగీకరించి సూచింపగా కేంద్ర సంగీత నాటక అకాడమి వారు సమ్మతించి ఈ గ్రంథము తెలుగుమూలమును, తమిళ హిందీ భాషలలో దీని పరివర్తనమును గూడ ప్రకటింప నిర్ణయించిరి. అందు హిందీ అనువాదమేస్థితిలో నున్నదో తెలియదు గాని తమిళ తర్జుమా మాత్రము క్రమసంచికలుగా సాగుచున్నది. తెలుగుమూలమును ముద్రించు ప్రయత్నము ఇంతకాలమైనను రూపుగొనకుండెను.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఈమహాకార్యము శ్రద్ధాభిమానములతో నెరవేర్చబూనుకొన్నది. వ్యయము మాట అట్లుండగా అచ్చుకై యథామూలముగా దీని ప్రాతప్రతిని సిద్ధపరచుట సామాన్యకార్యముగాదు. ఎంతో ఓర్పు, శ్రద్ధ, వైదుష్యము, వ్యుత్పత్తి, ఉత్సాహము కలవారుగాని దానిని నెరవేర్చలేరు. ఈ గుణములు నిండిన శ్రీ నోరి నాగ భూషణంగారు ఈ బరువునెత్తికొని నెరవేర్చుటను ఎంత మెచ్చుకొన్నను చాలదు.

అకాడమీ అప్పటి అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావుగారి సహృదయత, కార్య శ్రద్ధ, రసికత, కళాభిమానము, దీర్ఘదర్శిత్వము మొదలగు గుణములు జగమెరిగినవి. ఈ మహా కార్యమునకు ఆయన సూత్రధారత్వము లభించుటగూడ వరప్రసాదమువంటిది.

'సిద్ధమైన దీని ప్రాతప్రతి నీవొకసారి పరికించి యిమ్మని' శ్రీ సూర్యచంద్రరావుగారు నాకు నియమించిరి. యథాశక్తిగా ఆపనిచేసితిని. ఈ అవకాశము నాకు కలిగించిన శ్రీ రావు గారి దయకు నా ధన్యవాదాంజలి.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

విషయసూచిక

	పుట
I. వాగ్గేయకార చరిత్రము	1
II. సంగీత లక్షణ ప్రాచీన పద్ధతి	45
III. సంగీత లక్షణ సంగ్రహము	54
IV. లక్షణ సంగ్రహము	58
V. సంగీత సంప్రదాయప్రదర్శిని	

మేళము	విషయము	రచయిత	
1. కనకాంబరి	రాగలక్షణము	వెంకటముఖి	131
	కనకాంబరి	ముద్దుస్వామిదీక్షితులు	132
ఉపాంగరాగము			
1. ముఖారి	రాగలక్షణము	వెంకటముఖి	135
2. శుద్ధసావేరి	రాగలక్షణము	"	138
2. ఛేనద్యుతి	రాగలక్షణము	"	141
	(శ్రీ) దక్షిణామూర్తి	ము. దీ.	148
3. గానసామవరాళి	రాగలక్షణము	వెంకటముఖి	148
	భైరవీదీక్షరో	ము. దీ.	148
ఉపాంగరాగము			
1. పూర్వవరాళి	రాగలక్షణము	వెంకటముఖి	150
2. భిన్న పంచమము	"	"	158
4. భానుమతి	"	"	156
	గురుగుహస్వామి	ము. దీ.	159
5. మనోరంజని	రాగలక్షణము	వెంకటముఖి	162
	బాలాంబికే	ము. దీ.	165
6. తనుకీర్తి	రాగలక్షణము	వెంకటముఖి	167
	చిదంబర నటరాజ	ము. దీ.	170
	ననుపరీక్షించనేల (పదము)		171

7. సేనాగ్రణి	రాగలక్షణము	వెంకటమఖి	175
	జ్ఞానాంబికే	ము. దీ.	177
8. జనతోడి	రాగలక్షణము	వెంకటమఖి	179
	1. కమలాంబికే	ము. దీ.	181
	2. గానలోలకరుణా	చిన్నస్వామి దీక్షితులు	183
	3. గజవదనా	కుమారయెట్టేంద్రమహారాజు	185
	4. రూపముచూచి (చౌకవర్ణము)	ము. దీ.	187
	5. సరిగానిదాని (స్వరస్థానవర్ణము)	రామస్వామిదీక్షితులు	189
	6. ఆదియారంభ (పదము)	ముక్కు-ప్పులవరు	190
ఉపాంగరాగము			
1. నాగవరాళి	రాగలక్షణము	వెంకటమఖి	195
2. పున్నాగవరాళి	"	"	197
	1. ఏహిఅన్నపూర్ణే	ము. దీ.	199
	2. కమలాంబికాయ	"	201
భాషాంగము			
అసావేరి	రాగలక్షణము		205
	1. చంద్రచూడమానస	ము. దీ.	205
	2. కుమారస్వామినం	"	208
	3. నిత్యానందకార్తికేయే	యెట్టేంద్రమహారాజు	210
9. ధునిభిన్న షడ్జము	రాగలక్షణము	వెంకటమఖి	213
	శ్రీ గురుగుహ మూర్తికి	పొన్నయ్య	216
ఉపాంగరాగము			
1. మోహననాట	రాగలక్షణము	వెంకటమఖి	219
2. ధూపాళము	"	"	221
	1. సదాచలేశ్వరం	ము. దీ.	223
	2. సూళాది. తందెయాగి	వ్యాసరాయలు	225
3. ఉదయరవిచంద్రిక	రాగలక్షణము	వెంకటమఖి	233
	శ్రీగురుగుహమూర్తే	ము. దీ.	234

10 నటాభరణము	రాగలక్షణము	వెంకటముఖి	238
	విశ్వనాథంభజేహం	ము. దీ.	240
11 కోకిలారవము	రాగలక్షణము	వెంకటముఖి	243
	కోదండరామమనిశం	ము. దీ.	245
12. రూపవతి	రాగలక్షణము	వెంకటముఖి	248
	శ్రీకృష్ణంభజరే	ము. దీ.	251
13. గేయహెజ్జజ్జి	రాగలక్షణము	వెంకటముఖి	256
	రామచంద్రభక్తం	ము. దీ.	257
14. వాటి వసంతభైరవి	రాగలక్షణము	వెంకటముఖి	260
	ప్రసన్న వెంకటేశం	ము. దీ.	262
ఉపాంగము			
వసంతభైరవి	రాగలక్షణము	వెంకటముఖి	265
15. మాయామాళవగౌళ	రాగలక్షణము	వెంకటముఖి	268
	1. శ్రీనాథాది	ము. దీ.	272
	2. మాయాతీతస్వరూపిణి	పొన్నయ్య	275
ఉపాంగము			
1. సాళంగనాట	రాగలక్షణము	వెంకటముఖి	277
	అవ్యాజకరుణాకటాక్షి	ము. దీ.	279
2 ఛాయాగౌళ	రాగలక్షణము	వెంకటముఖి	281
	సరస్వత్యా భగవత్యా	ము. దీ.	281
3 మంగళకైశికి	రాగలక్షణము	వెంకటముఖి	284
	ముక్తపదగ్రస్తము	వెంకటముఖి	
	రేరే శ్రీరామ		284
	శ్రీభార్గవీభద్రం	ము. దీ.	285
4 మేఘరంజని	రాగలక్షణము		289
	వెంకటేశ్వర యెట్టప్ప	ము. దీ.	290
5. మేచకగౌళ	రాగలక్షణము	వెంకటముఖి	294
	దేవిదివ్యనామసుందరి	కృష్ణస్వామయ్య	297
6. టక్క	రాగలక్షణము	వెంకటముఖి	300

	సుందరమూర్తి	ము. దీ.	303
ఉపాంగరాగము			
7. నాదనామక్రియ	రాగలక్షణము	వెంకటముఖి	305
	నిన్ననామ ఒందెసాకు	పురందర విఠలదాసులు	307
	వందేసదాశ్రీకృష్ణం	కృష్ణస్వామయ్య	309
8. పాడి	రాగలక్షణము	వెంకటముఖి	311
	శ్రీ గురుణాపాలితోస్మి	ము. దీ.	314
9. రేవగుప్తి	రాగలక్షణము	వెంకటముఖి	316
	సదావినత	ము దీ.	318
10. కన్నడబంగాళ	రాగలక్షణము	వెంకటముఖి	320
	రేణుకాదేవి	ము. దీ.	322
11. గౌళ	రాగలక్షణము	వెంకటముఖి	325
	శ్రీ మహాగణపతి	ము. దీ	328
	త్యాగరాజపాలయాశుమాం	"	330
12. లలిత	రాగలక్షణము		333
	హిరణ్మయీం	ము. దీ	335
13. గుజ్జరి	రాగలక్షణము	వెంకటముఖి	339
	గుణిజనాదినుత	ము దీ.	341
14 గుండక్రియ	రాగలక్షణము	వెంకటముఖి	343
	రాగాంగరాగలక్షణగీతము	వెంకటనుఖి	344
	రాజరాజేంద్ర	ము దీ	349
15. మలహరి	రాగలక్షణము	వెంకటముఖి	352
	పంచమాతంగ ముఖగణపతి	ము దీ.	353
16. బౌళి	రాగలక్షణము		356
	శ్రీ పార్వతీ పరమేశ్వరౌ వందే	ము. దీ	359
17. ఆర్ద్రదేశి	రాగలక్షణము	వెంకటముఖి	361
	శ్రీ గణేశాత్పరం	ము. దీ.	363
18. దేవరంజి	రాగలక్షణము	వెంకటముఖి	366
	వమస్తేపరదేవతే	ము. దీ.	367

వాగ్గేయకార చరిత్రము

శార్ఙ్గదేవులు

ఈ శార్ఙ్గదేవుడు కాశ్మీరదేశస్థుడు, వర్షగణ ఋషిగోత్రమందు జనించిన భాస్కరునిపౌత్రుడు. సొడ్డలదేవుని పుత్రుడు. ఇతఁడు యాదవవంశస్థుడును, "దౌలతాబాద్" అనెడి దేవగిరి నగరమున శకము 1132, క్రీస్తుశకము 1210 మొదలుకొని శకము 1169, క్రీస్తుశకము 1247 సంవత్సరము వరకు రాచరికము జేసినవాఁడునైన సిమ్మణరాజుకాలములో నుండినవాఁడు. సంస్కృతమందును సంగీతమందును అపారపాండిత్యముగల ఈ శార్ఙ్గదేవుడు "అధ్యాత్మవివేకము" అనెడి యొక వేదాంతగ్రంథముఁజేసియున్నాడు. ఇతనిచేఁజేయబడిన సంగీతరత్నాకరములో "నిశ్శంకుడు" అనెడి బిరుదు వహించియున్నట్లును, భరత మతంగ కీర్తిధర కోహల కంబళ అశ్వతర ఆంజనేయ అభినవగుప్త సోమేశ్వరులు మొదలయినవారల మతముల నిరూపించియున్నట్లును జెప్పియున్నాడు. మొదటిది స్వరగతాధ్యాయము; రెండవది రాగవివేకాధ్యాయము; మూడవది ప్రకీర్ణకాధ్యాయము; నాలుగవది ప్రబంధాధ్యాయము; ఐదవది తాళాధ్యాయము; ఆఱవది వాద్యాధ్యాయము; ఏడవది నృత్యాధ్యాయము-ఇటుల ఏడధ్యాయములుగా జెప్పబడియున్నది.

ఈ సంగీత రత్నాకరగ్రంథము ఏడు వ్యాఖ్యానములతోనున్నది. వానిలో సింహళ శార్ఙ్గదేవ కుంభకర్ణనరేంద్ర కల్లినాథులు జేసిన సంస్కృత వ్యాఖ్యానములు నాలుగు, గంగారాముడు జేసిన హిందూస్థాని వ్యాఖ్యానమొకటి, ఆంధ్రభాషావ్యాఖ్యానములు రెంటిలో నొకటి హంసభూపాలుడు జేసినట్లు దోచుచున్నది. వీనిలో కల్లినాథులు జేసిన వ్యాఖ్యానము బహుదేశప్రసిద్ధిగానున్నది.

ఈ రత్నాకరమునఁ జెప్పఁబడిన కొన్నిభాగములు ఈకాలమునఁగల లక్ష్యలక్షణములకు సమన్వయముగాకనున్నవియని రామామాత్యులును వెంకటముఖియును జెప్పియున్నారు. వాడుకయందును అటులనేయున్నవి అని సంప్రదాయజ్ఞులు నుడువుచున్నారు.

అహోబలులు

ఈ వైదీకబ్రాహ్మణుఁడైన పండితుఁడు "సంగీతపారిజాతము" అను గ్రంథమును సంగీతరత్నాకరమతము ఆంజనేయమతముల ననుసరించి జెప్పియున్నాడు. ఈగ్రంథములోకల

కొన్ని లక్షణ లక్ష్యములు యిప్పటి వాడుక ననుసరించియున్నవి. ఈ అహోబల పండితుఁడు అహోబలప్రాంత్యమున రమారమి నాలుగువందలకాలమునకు మునుపుండిన వాఁడుగా దోచుచున్నది.

రా మా మా త్యు లు

ఈయన తోడరమల్ల కులమునం దుద్భవించిన నియోగిబ్రాహ్మణుడైన తిమ్మామాత్యుని కుమారుఁడు. ఆంధ్రభోజుడని ప్రఖ్యాతివహించి యనేక దేశాధిపతులఁజయించి విద్యానగరము అను విజయనగర సంస్థానమును పాలించిన కృష్ణదేవరాయల కుమారిని వివాహముజేసికొని కృష్ణ దేవరాయలకు వెనుక విజయనగరరాజ్యమునేలిన రామదేవరాయలు తన సహోదరుడైన వెంక టాద్రిరాజుతో సభలో నీరామామాత్యునిచే జేయఁబడిన ఏలా, రాగకదంబము, గద్యప్రబంధము, పంచతాళేశ్వరము, స్వరాంకము, శ్రీరంగవిలాసము మొదలైన ప్రబంధములను శ్రావ్యముగా వినుకొనియుండునప్పుడు వెంకటాద్రిరాయలు అభినవ భరతాచార్యుడని బిరుదువహించిన రామా మాత్యునిఁజూచి

శ్లో. సంగీతశాస్త్రే బహుధా విరోధా
స్సంత్యేవ లక్ష్యేషుచ లక్షణేషు,
సర్వం సమీకృత్య సరామమంత్రీ
తనోతు శాస్త్రం వచసా తవేతి.

అని సంగీతశాస్త్రమందు లక్ష్యలక్షణములలో ననేకవిరోధములు గనబడుచున్నవి గావున నన్నియు సమంజసముజేసి యొకసంగీతశాస్త్రముఁ జేయవలెనని చెప్పినతోడనే రామదేవరాయలు తదను గుణంబుగా కర్పూరతాంబూలము మొదలయిన యనేక బహుమానము లొసంగగా రామామా త్యుడుస్వరమేళకళానిధిని ఏడుప్రకరణములుగా రామదేవరాయాంకితముగానే రచించి వినిపించెను.

శ్లో. శాకేనేత్ర ధరాధరాబ్ధి ధరణీగణ్యేథ సాధారణే,
వర్షేశ్రావణమాసి నిర్మలతరే పక్షే దశమ్యాంతిథౌ,
రామామాత్య వినిర్మితస్స్వరతతే ర్నిర్మథ్య రత్నాకరం.
సోయం మేళకళానిధిర్మతిమతా మాకల్ప మాకల్పతాం.

ఇతడు స్వరమేళకళానిధి జేసినకాలము మీదఁజూపించిన శ్లోకముచేత శాలివాహన శకము 1472. క్రీస్తుశకము 1550 అని తెలియవచ్చుచున్నది. మీదఁజూపించిన యీతని ప్రబంధములలో వొకటైనను యీకాలమ్ములో నగుపడలేదు.

కల్లినాథులు

ఇతఁడు తోడరమల్లకులమందు జనించిన లక్ష్మణాచార్యుని కుమారుడు. అభినవ భరతాచార్యరాయఁడనుఁ బిరుదువహించిన చతురకల్లినాథుడు. విద్యానగరమునేలిన ఇమ్మడి దేవరాయల ఆస్థానపండితుఁడు. ఇతఁడు శాలివాహన శకము 1475, క్రీస్తుశకము 1553 లో సంగీతరత్నాకరమునకు కలానిధి అను వ్యాఖ్యానముఁ జేసినవాఁడు. ఈ వ్యాఖ్యానము అన్ని దేశములందును ప్రసిద్ధినొందుకొనియున్నది.

గోవిందదీక్షితులు

విద్యానగరము అను విజయనగరమునేలిన రాయల వంశస్థులవలన రాచరికమును పొంది శకాబ్దము 1452, క్రీ. శ. 1530 మొదలుకొని శకాబ్దము 1592, క్రీ. శ. 1670 వరకు తంజావూరు సంస్థానమును మిక్కిలి ప్రబలముగా పరిపాలించుకొనివచ్చిన నాయక మహారాజవంశములో మొదటిరాజయిన చేవప్పనాయక మహారాజు శకాబ్దము 1452, క్రీ. శ. 1530 మొదలుకొని శకాబ్దము 1494, క్రీ. శ. 1572 వరకు చోళమండలమును నీతిదప్పక పరిపాలించుకొనివచ్చెను. ఈవివరము తంజావూరి రైల్వేస్టేషనుకు డాసిన సంసప్పిరు మసీదులోనుండు నొక రాతికంబమునందు మసీదుకు యేడువేలినేల దానమిచ్చినదని వ్రాసియున్న దానశాసనమువలనఁ దెలియవచ్చుచున్నది.

ఈ చేవప్పనాయని కుమారుఁడు అచ్యుతప్పనాయకమహారాజు, కర్ణాటక స్మార్త బ్రాహ్మణుఁడును, ఆశ్వలాయన సూత్రుడును వాసిష్ఠగోత్రోద్భవుఁడును, గాయత్రీ మంత్రోపాస్తిచే సావిత్రీదేవి ప్రసన్నమునొందిన మహానుభావుఁడును, సకలశాస్త్రపారంగతుఁడునైన గోవిందదీక్షితులను మంత్రిగాఁగైకొని శకము 1499, క్రీ. శ. 1577 మొదలు శకము 1536, క్రీ. శ. 1614 వరకు చోళమండలమునేలెను. స్మృతిలోఁజెప్పినట్లు ఉత్తమశ్రోత్రియులకు ఉభయకావేరీతీరములందుగల పుణ్యక్షేత్రములలో ననేకదానములును, అనేకభూసుర సురాలయములకుఁ బహుసర్వమాన్యములును పంచనదక్షేత్రము మొదలు మాయూరమువరకుఁగల కావేరీతీరములందు సంధ్యామంటపములతో మెట్లును, నేయునట్లు జేసినదిఁగాక తనబుద్ధిబలముచే వృద్ధాచలము మొదలు రామసేతువరకుఁగల భూమిని (అచ్యుతనాయక మహా) రాజుచే పరిపాలించునట్లును జేసెను. ఈతని యనుమతిచే పంచనదక్షేత్ర మాహాత్మ్యమను స్థలపురాణమును శకము

అప్పయ్యదీక్షితులవారి సహోదరుడైన ఆచ్చాదీక్షితుల పౌత్రుడైన నీలకంఠదీక్షితులు వెంకటేశ్వరదీక్షితుల (వెంకటమఖి) యొక్క శిష్యుడని తన గంగావతరణ కావ్యమందు జెప్పి యున్నారు.

శ్లో. శ్రీ కంఠచరణాసక్త శ్శ్రీమానప్పయ దీక్షితః,
విధిత్రయీ యదాక్షిప్తా నాన్యత్రలభతేగతిం,
తత్సమానప్రభావస్య తదనంతర జన్మనః,
ఆసీదాచ్చాదీక్షితస్య పుత్రోనారాయణాధ్వరీ,
జయంతి తనయా స్తస్య పంచసౌభ్రాత్రశాలినః,

* * * *

తేషామహం ద్వితీయోస్మి భూమిదేవీ తనూభవాం,
నీలకంఠ ఇతిఖ్యాతిం నీతశ్శంభోః ప్రసాదతః,
వార్తికాభరణగ్రంథ నిర్మాణవ్యక్త నైపుణాః,
శ్రీ వేంకటేశ్వరమఖి శిష్యే మయ్యనుకంపతే,
కుర్వతీ శ్రవణే వాణీ కోమళాంయస్యసాహితీం,
కర్ణపూర శిరీషేపి కాఠిన్యమివ పశ్యతి.
భాన్తి శిష్యాః పురోయస్య పాణివిన్యస్త పుస్తకాః,
తత్సాక్షి జాహ్నవీపూర శ్రాసేనేవధృతప్లవాః.

నీలకంఠదీక్షితులు నీలకంఠవిజయము అను గ్రంథము జేసినకాలము శకాబ్దము 1560, క్రీ. శ. 1638,

రఘునాథభూపాలునికి వెనుక నతని కుమారుడైన విజయరాఘవభూపాలుడు సకల విద్యాపారంగతుడై చోళమండలము నేలెను.

ఆకాలమున వీణ శ్రుతి స్వర మేళ రాగ ఆలాప తాయ గీత ప్రబంధ తాళములనెడు పది ప్రకరణములతో గూడిన "చతుర్దండిప్రకాశిక" యను సంగీత లక్షణ గ్రంథమును విజయరాఘవ భూపాలుని ప్రేరణవలన వెంకటమఖి రచించెను. ఈ వెంకటమఖియే రాగాంగ ఉపాంగ భాషాంగ రాగములకు శ్లోకరూపముగా లక్షణములును, గీతరూపముగా లక్ష్యములును జెప్పియున్నారు. లక్ష్యములైన ప్రతిగీతమందునుగల ధాతువుల చమత్కారమును, శుద్ధ వికృత స్వరములివియని తెలుసుకొనుటకుగల సంకేతాక్షరములును, చక్రము మేళము లివియని యెఱుగుటకైగల సంకేత ములును రాగాంగరాగగీతమాతువులం దమర్చియున్న చమత్కారమును యీ పుస్తకమందుగల రాగాంగ ఉపాంగ భాషాంగ రాగగీతముల గమనించి జూచితే స్పష్టమగును.

విజయరాఘవ భూపాలునిచే క్రీస్తుశకము 1660 లో నాగపట్టణమును డచ్చివారల కీయబడినట్లు శాసనములు గనుబడుచున్నవి. విజయరాఘవరాజును వెంకటమఖియును సమకాలీయులే. ఈయన విడిగా గీతములును, ప్రబంధములును జెప్పియున్నారు.

ఈ వెంకటమఖి శ్రీ జయదేవులు జేసిన (అష్టపది) గీత గోవిందమువలె శ్రీ త్యాగరాజ విషయమై యిరువదినాలుగు అష్టపదులు జేసినట్లు తెలియవచ్చుచున్నది. ఈయన నేతు యాత్రబోవునప్పుడు చోరబాధాపీడితులై లలితరాగమున ''అరెనిబిడకంటక దుష్ప్రవేశ'' అను గీతమును పాడినతోడనే శ్రీరామలక్ష్మణులు కోదండపాణులై వచ్చి చోరబాధల దీర్చినారట. ఈ గీతము మాయామాళవగౌళ ఉపాంగరాగవరుసలో జూడస్పష్టమగును. ఒకానొకప్పుడు విజయరాఘవభూపాలుడు తనదేశస్థులందరును శంఖచక్రముద్రాంకితులై యుండవలెనని ఆజ్ఞాపించెనట. అప్పుడు వెంకటమఖి మధ్యార్జుధక్షేత్రమున వెలయు మహాలింగమూర్తిని ''శంఖచక్రాంక నత్యాచరేరే'' అని రీతిగౌళలో నొక గీతమునుపాడి ప్రార్థించెనట. తోడనే రాజు ఉదరబాధచే పీడితుడై వేంకటమఖిని ప్రార్థించి తనదేశస్థులు వారివారి మతములోనే యుండవలెనని యాజ్ఞాపించినమాత్రమున తన ఉదరబాధతీరి సౌఖ్యముగానుండెనట. ఇట్లు వెంకటమఖి మహిమలు పెక్కులుగలవు.

కొన్ని గీతములలో ''ముద్దువెంకటమఖి'' ''వెంకటవైద్యనాథుడు'' అను ముద్రలు గనుబడుచున్నవి. వారలు ఈ వెంకటమఖియొక్క డాసిన వంశస్థులనితోచుచున్నది.

తంజావూరు ఆంధ్రమహారాష్ట్ర రాజుల కాలనిర్ణయము తంజావూరు గవర్నమెంటు నార్మల్ స్కూలు ద్రావిడ పండితులు బ్రహ్మశ్రీ కుప్పుస్వామి శాస్త్రులచే దెలిసెను.

గోవిందామాత్యులు

ఇతడు ఆరువేల నియోగిబ్రాహ్మణుడు. ఆపస్తంబసూత్రుడు. కౌండిన్య గోత్రుడు. ఓబయామాత్యుని పుత్రుడు. సంగీతశాస్త్రమును శ్రీరామచంద్రాంకితముగా ఆంధ్రభాషలో పద్యకావ్యముగా రచించెను. ఈ గ్రంథము కొన్నిభాగములందు శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరమునుసరించియు, మేళము, రాగములు రామామాత్యుల స్వరమేళకళానిధిని యనుసరించియు జెప్పియున్నాడు. ఇతడు రామామాత్యునికి వెనుకటివాడును, వెంకటమఖికి ముందటివాడనియు దోచుచున్నది.

పురందరవిఠలదాసులు

ఇతఁడు కర్ణాటక బ్రాహ్మణుడు. మధ్వమతస్థుడు. కర్ణాటకభాషలో గొప్పపండితుడు. భక్తాగ్రేసరుడు. ఇతడు మొట్టమొదట పూనాలో సాహుకారియై కోటీశ్వరుడుగానుండి పాండు

రంగ విఠలుని భక్త్యాతిశయమువలన విరక్తికలిగి మహాభక్తుడై సంగీతసాహిత్యములలో మిక్కిలి ప్రజ్ఞగలవాడై యొక్కొక సందర్భమందును చేసిన కీర్తనములచే శ్రీ పాండురంగవిఠలుని ప్రసన్న తను జెందినవాడై యుండెను. ఇతని యద్భుతచరిత్రములు నెవరికిని వ్రాయనలవిగాదు. ఇప్పటికిని వాడుకలోగల సరళి, జంట వరుసలు, అలంకారములు, పిళ్ళారిగీతములు ఇవి యీమహానుభావుని వలన నేర్పడినవిగా నున్నవి. ఆళ్వారాదులచే జేయబడిన తిరువాయ్ మొఴి అని ద్రావిడ దివ్యప్రబంధమును శ్రీవైష్ణవ బ్రాహ్మణులు సన్నిధులందు ఎటులసేవింపుచున్నారో అటులనే మధ్వమత మఠాధిపతులు వారి వారి యాస్థానదేవతా సన్నిధులందు ఈపురందర దాసుల వారి కీర్తనములనుపాడి కొనియాడునట్లేర్పరచియుండుట నేటికిని జూడవచ్చును. ఇతని వలన జూడబడిన* సూళాదులు పెక్కులుగలవు. ఈతని కీర్తనములు వేదాంతవిషయముగా నసేకములున్నవి. ఈతని కీర్తనములు ఇన్నియున్నవని చెప్పుటకసాధ్యము. ఈపురందర విఠల దాసులు అహోబలుని కాలమునకు మునుపే యుండవచ్చును. ఈతనిసంగీతసాహిత్య ప్రబంధ ధోరణి యీపుస్తకములోగల సూళాదులచే స్పష్టమగును.

రామదాసులు

ఇతడు నియోగిబ్రాహ్మణుడు. కంచల్లకులోద్భవుడు. గోపనామాత్యకుమారుడు. సంగీతసాహిత్యనిపుణుడు. ఇతడు భద్రాచలముతాలూకా తహసీలు గానుండి సుమారు సొమ్ములంతనెత్తి భద్రాచల శ్రీరామభద్రాలయ జీర్ణోద్ధారణము జేసినదిగాక భాగవతులైన బ్రాహ్మణులకు తృప్తిగా ప్రతిదినమును భోజనములు పెట్టించుకొని శ్రీరాములవారి విషయమై యనేక కీర్తనములుజేసి భాగవతులతో నెల్లప్పుడును భజనచేసుకొని తన్ను మరచియుండెనట. ఇదితెలిసి నవాబు ఇతని చెరసాలలోబెట్టి పదిరెండుసంవత్సరములు నిర్బంధపరచినాడట. ఆ సమయ మందు నెడతెగక రాములపై కీర్తనములుజేసి భజించుకొని యుండెనట. కరుణాభద్రుడైన రామభద్రుడు కనికరమున లక్ష్మణునితో బంగారుతుల వేషముదాల్చి యర్ధరాత్రి సమయమున వచ్చి నిద్రబోయ్యెడు నబాబునులేపి చెల్లవలసిన పైకముల జెల్లించి యంతర్ధానమయ్యెనట. ఈ వివరములు రామదాసుల చరిత్రమువలన దెలియనగును. తెనుగున నితని కీర్తనములనేకములు గలవు.

తాళపాకము చిన్నయ

ఇతడు తెనుగు బ్రాహ్మణుడు. వెంకటాచలపతి భక్తుడు. తిరుపతిలో నుండినవాడు. వెంకటరమణ విషయమై భాగవత సంప్రదాయముగా వాడుకలోగల ఉత్సవపద్ధతి నేర్పఅచిన

---

* రచించు అనుటకు "చూచు" అని వాడుట తమిళ సంప్రదాయము. (రా. ఆ)

పుణ్యపురుషుడు. దానిలో తోడయము, మంగళము, శరణు, పెచ్చరిక, కీర్తనములు, ధూప దీపాలంకార నైవేద్యాద్యుపచారముల కీర్తనములు, పవ్వళింపు, దివ్యనామ సంకీర్తనము, వసంతో త్సవముల కీర్తనములు, స్వామిని మేలుకొలుపుటకై కీర్తనములు, ఇని మొదలైనవియు నణగి యున్నవి. ఇదిగాక విడికీర్తనములును గలవు. ఇతని భక్త్యాతిశయమువలన మాటిమాటికి వెంకట రమణుడు ఇతనికి సాక్షాద్దర్శనమిచ్చి మాట్లాడినట్లు పెద్దలు చెప్పుచున్నారు. భజనపద్ధతికి యితడే మూలపురుషుడు. ఇతడు రామామాత్యులకు ముందటివాడని చెప్పుచున్నారు.

క్షేత్రజ్ఞులు

ఇతడు తైలింగ్య బ్రాహ్మణుడు. ఇతనియునికి మువ్వపురి. ఆంధ్రభాషలో మిక్కిలి ప్రజ్ఞగలవాడు. సంగీత సాహిత్యజ్ఞానముగల గొప్పపండితుడు. ఈతడు బాల్యదశలో నొక మహా యోగివలన గోపాలమూలమంత్రముపదేశింపబడి మువ్వపురిలో వెలయు గోపాలాలయము లోనుండి బహుకాలము భక్తితో మంత్రావృత్తి చేసుకొని యుండునపుడు శృంగారరసాధి దేవతయైన గోపాలుడు దర్శనమిచ్చి యనుగ్రహించినతోడనే " శ్రీపతిసుతుబారికి నేనోపలేక నినువేడితే కోపాలా మువ్వగోపాలా" అని వాగ్గేయరూపముగా పదములు చెప్ప ప్రారంభించెనట. ఇతని పదములవలె శృంగారరసము లొలుకునట్లు కైశికీరీతిగాను, మృదుపదములు గలదిగాను, నాయకీ నాయక లక్షణములు దప్పకను, అర్థపుష్టితోను, సందర్భరసములకు దగినట్లు రాగములతోను, ధాతువులతోను ఇతనికి మునుపుగాని వెనకగాని పదములు జూడదగినవారెవరును లేరని నిశ్చయ ముగా చెప్పవచ్చును. ఈతని పదములు శబ్దార్థముల చక్కగానెఱిగి రసానుభవముతో నెవడు (చౌకముగా) విళంబముగా పాడుచున్నాడో ఆపదములుదా రుచించును. ధాతువులను వ్రాసి జూచితే వచ్చినదే వచ్చినట్లుండును. ఇట్లుండుటయే పదసాహిత్యములక్షయ్య. ధాతువులు వచ్చి నదిరాక యుండుట కీర్తనములక్షయ్య. ఈ క్షేత్రజ్ఞులు మధుర, తంజావూరు, గోలకొండ యీ సంస్థానాధిపతులసభలలో యిన్నేసి యిన్నేసి పదముల చెప్పియున్నానన్నందుకు దేశీయదేవగాంధారి రాగమున "వేడుకతో నడుచుకొన్న విటరాయడే" అనునొక పదము చెప్పియున్నారు. ఇదిగాక తంజావూరి విజయరాఘవనాయక భూపాలుని ప్రార్థనచే ఈ రాజాంకితముగా క్షేత్రయపంచరత్న మని ఐదుపదములు చెప్పియున్నారు. ఇతని పదములనేకములు ముప్పగోపాల ముద్రలతో నుండును. కొన్నిపదములు "కంచివరదుడు" "చెవ్వందిలింగడు" అని యుండినప్పటికిని మువ్వ గోపాలముద్రలేక నుండవు.

రసికాగ్రేసరుడైన విజయరాఘవ భూపాలుడు యితనికి సేయునట్టి బహుమానాద్యు పచారములజూచి ప్రబంధ రచనాదురంధరులైన కవీంద్రులు యీసున మహారాజా! "ఇదేమి? ఏరా, రారా, పోరాయనిచెప్పెడి క్షేత్రయమీద నింతమోహమా?" ఇతనికి నింతబహుమానా

ద్యుశ్చార గౌరవమూ?'' అనిన పలుకు లాలకించి క్షేత్రయవచ్చినతోడనే యీ సంగతులు జెప్పెను. క్షేత్రయవిని వారు జెప్పినది సరిదా అనెను. పిమ్మట కాంభోజీరాగమున ''వదరక పోవే'' అను పల్లవి, అనుపల్లవి, రెండు చరణములునుఁజెప్పి మూడవచరణమున ''భామరో శకునములడిగితి మువ్వగోపాలుఁడు వచ్చునని, కామించి నాథులకలయు చెలులజూచి కరగి చింత నొందితి'' ఇంతవరకుఁజెప్పి యీ చరణముయొక్క కడపటి ఖండము మాత్రము కవీంద్రులు పూరింపవలెను అని రాజువద్ద దెలియజేసి సేతుయాత్ర పోయివచ్చెదనని వెడలెను. కవీంద్రులు సభకు వచ్చినతోడనే వారివద్ద పై జెప్పిన పదమునిచ్చి యీపదముయొక్క మూడవచరణమునందు కడపటి ఖండముమాత్రము పూర్తిసేయుడీ యని రాజు చెప్పెను. ఆ కవీంద్రులందరును జేరి క్షేత్రయ తిరిగివచ్చువరకు యోచించియును ఆకడపటి ఖండమునకుఁ దగినవ్యవహారముదోచక చింతిల్లు చుండిరి. క్షేత్రయవచ్చినతోడనే కవీంద్రులందరును క్షేత్రయవద్దికిబోయి ప్రార్థించినారట. క్షేత్రయ ''రామరామ యీమేనితో వానిమోము జూడవలెనా మొదటిపొందేచాలు'' అని పదమును పూర్తిచేసినదివిని కవీంద్రులందరును నీవు సాక్షాద్గోపాలుఁడేయని కొనియాడి రాజువద్దకుబోయి యీ సంగతిని దెలియఁజేసి పొగడిరట.

మావద్దనుండు ప్రాచీనపుస్తకములో పై జెప్పిన పంచరత్నములఁజేర్చి ఏనూరు పదము లున్నవి ఇప్పుడుగల అచ్చుపుస్తకములో బహుపదముల శబ్దములు మాఱ్చబడి యున్నవి ఇది గాక అర్థములు రససందర్భములు దెలియని నవీన గాయకులు రాగములను మార్చియున్నారు. ఇతఁడు పై జెప్పిన విజయరాఘవభూపాలుని కాలమే.

శ్రీనివాసులు

ఇతఁడు ద్రావిడబ్రాహ్మణుడు. ఆంధ్రద్రావిడ భాషలయందును సంగీతమందును పండి తుడు. ఇతడు మధురలో మీనాక్షిగుడి పరిచారకుడు. తనచే జేయబడెడి కైంకర్యములను అప రాధలేశములేక భక్తితో నడుపించుకొని వచ్చునట. ఇటుల నితడుండునపుడు మీనాక్షీధ్వజమంట పమువద్ద నొకతపస్వి రాజమాతంగీదేవి మూలమంత్రమును బహుకాలముగా నావృత్తి జేసుకొని యుండెను. ఒకానొక దినమందు అర్ధజామకాలపూజ నడచినతోడనే మీనాక్షీదేవి అర్థజామా లంకార చిహ్నములతోడ నోరునిండిన తమలముతోడ నొక బోగముపడుచువలె నాతపస్వివద్దికివచ్చి ''ఓరీ! నోరుదెఱచు'' అని జెప్పినమాత్రాన భ్రష్టేఅని తిట్టిన తోడనే అక్కడికి సమీపమున పండు కొని నిద్రబోవుచున్న శ్రీనివాసుని దగ్గరికివచ్చి ''ఓరీ శ్రీనివాసా! లే నోరుదెఱచు'' అన్న మాత్రమున నోరుదెఱచగ వానినోటియందు తమలమును తుప్పెనట. ఆమాతంగీ పరమాను గ్రహాముచలన సంగీత సాహిత్యములలో ప్రజ్ఞగలిగి కీర్తనములు జెప్పదొడగెనట. ఇతని కీర్తన ములు అనేకములుగలవు. అర్థపుష్టియు శబ్దశయ్యయు వ్యవహారములును పొందియుండును.

ధాతువుల శయ్యయు మేలిమిగ నుండును. ద్రావిడభాషలో పలువిధములైన పదములు, కీర్తనములు "విజయగోపాల" ముద్రతో నేయబడియున్నవి. ఇతడు మధుర తిరుచినాపల్లి నేలిన విజయరంగ చొక్కనాథనాయక భూపాలుని కాలమందున్నవాడని తెలియవచ్చుచున్నది.

జయదేవులు

ఇతడు ఉత్తరదేశస్థుడైన విప్రుడు గోవర్ధనాచార్య శిష్యుడు. శ్రీకృష్ణచరణారవింద మరందతుందిల మిళిందాయమాన మానసుడు. సంస్కృతభాషలో నసదృశమైన వాగ్విలాసవైభవముగల కవీంద్రుడు. ప్రసన్నరాఘవ నాటకము మొదలైన పెక్కుగ్రంథములు విరచించిన చతురుడు. శ్రీరాధాకృష్ణ విషయమై శృంగారరస ప్రధానమై ద్వాదశసర్గ సహితమై విలసిల్లెడి "గీతగోవింద" (అష్టపది) అను ప్రబంధమును గాంధర్వముగా విరచించిన మహాత్ముడు. ఈ అష్టపదులకు ఈ జయదేవులవలన నేర్పరుపబడిన రాగములును గేయఘణుతులును సంగీతరత్నాకర రాగవివేకాధ్యాయమునందగల రాగములవలె నెటులనో వాడుకలేకపోయెను. 800 సంవత్సరములకు మునుపుగల దక్షిణదేశస్థులైన సంగీతజ్ఞులు ఇరువదినాలుగు అష్టపదులకును రాగతాళములు, ఆయారాగతాళముల ననుసరించి యేర్పరుపబడిన గేయఘణుతులు, యిప్పుడు వాడుకలోనున్నవి.

ఈ జయదేవకవీంద్రుడు పంతొమ్మిదవ అష్టపది వ్రాసుకొని యున్నపుడు "స్మరగరళఖండనం మమశిరసిమండనం, దేహిపదపల్లవ ముదారం" అని తోచినతోడనే వ్రాయక తాటాకును తన భార్యయైన పద్మావతిచేతనిచ్చి తలంటుకొని తాను స్నానమునకై నదికేగెనట. తోడనే శ్రీకృష్ణుడు తలంటుకొన్న జయదేవ స్వరూపముగావచ్చి పద్మావతిని బిలిచి తాటాకును లేఖినిని బుచ్చుకొని జయదేవులకు తోచినట్లే సాహిత్యములను వ్రాసియిచ్చిపోయెనట. వెంబడిని జయదేవులువచ్చి తాటాకునడిగెను. ఇప్పుడు దానేవచ్చితీసి వ్రాసియిచ్చిపోతిరియని చెప్పగా తాటాకును దీసిచూచి ఆనందసాగరమగ్నుడై 'ఓపద్మావతీ భగవంతుడు నీకు దర్శనమిచ్చెనే. నీ సుకృతము నేమని పొగడుదును' అని చెప్పినదిగాక ఆఅష్టపది ఎనిమిదవ యడుగున "జయతు పద్మావతీ రమణజయదేవకవి భారతీభణిత మితిగీతం" అని తనపేరునకు మునుపు ఆమె నామమునుబెట్టి యిరువది యొకటవ అష్టపదిలోను బెట్టుకొనెనట. ఇటుల బెట్టుకొనుటయే ఆమెకు భగవద్దర్శనమైనందుకు నిదర్శనముగానున్నది. ఇతడు శార్ఙ్గదేవుల కాలముగా నుండవచ్చునని దోచుచున్నది.

ఘనం సీనయ్య

ఇతడు ఆత్రేయగోత్ర పవిత్రుడు ఆపస్తంప సూత్రుడు. శ్రీవైష్ణవుడు వంగల కులజుడు. వాధూలదేశిక కృపాపాత్రుడు. శేషయజ్వకుమారుడు. సంగీత సంస్కృతాంధ్ర భాషా

ప్రవీణుడు. శ్రీవిజయరంగ చొక్కనాథ కరుణాకటాక్ష లబ్ధసంపద్వైభవుడు. మంత్రి శేఖరుడు. శృంగారరస భూయిష్టమైన ''శశాంక విజయము'' అనెడి ప్రబంధమునంది కీర్తివహించినాడు. ఇతని సంగీత విద్యాపారీణతను గురించి శశాంకవిజయములో వర్ణించిన పద్యము.

శా. హాహాహూహులు గానగర్వమునహా హాహూహువంచున్స్వరా,
రోహాప్రక్రియకా తురంగతనులై రూపంబులానన్వృధా,
సాహంకారులమర్త్యగాయకులు జోడానీకు పాండ్యేశ్వర,
స్నేహాలంకృత వంగలాన్వయమణీ సీనా కవిగ్రామణీ.

ఈ సీనయ మన్నారు రంగముద్రతో గేయవాక్కుగా ననేక కీర్తన పదములు జేసి యున్నాడన్నందుకు శశాంక విజయములోగల పద్యము.

క. శ్రీమన్నారు రంగాధిప,
నామాంకిత గేయకల్ప నాతతమతికిన్,
రామానుజ విజయాంకగ
వీ మధురస మోదమాన వేంకటపతికిన్.

ఈ సీనయ క్షేత్రయకు సమకాలీయుండని తోచుచున్నది.

మార్గదర్శి శేషయ్యంగారు

ఇతడు శ్రీవైష్ణవ బ్రాహ్మణుడు. సంగీతమందును సంస్కృతమందును చాలా పాండిత్యముగలవాడు. రంగనాథుని భక్తుడు. అయోధ్యలో నుండి శ్రీరంగమునకువచ్చి సంస్కృత గేయవాక్కుగా రంగనాథునిపై ననేకకీర్తనములుజేసి భజించుకొని వసించెనట. అయోధ్యలో నుండి వచ్చినవాడగుటచే ''కోసల'' యను ముద్రను తన కీర్తనములలో బెట్టుకొని వచ్చెనట. తనచేజేయబడిన కీర్తనములన్నియు నొకపుస్తకముగాబ్రాసి రంగనాథుని యర్ధజామపూజా సమయమున రంగనాథుని పాదముల సమర్పించి బెట్టుమని యర్చకులవద్దనిచ్చి వచ్చెనట. మరునాడుదయకాలమున రంగనాథుని కోవిలకువెళ్లి పుస్తకమును తీసిచూచెనట. ఆ పుస్తకములో నరువది కీర్తనములు మాత్రముండెనట. తక్కిన కీర్తనములన్నియు స్వరూపము దెలియక చెదలుబట్టి పోయెనట. భగవంతుడొప్పుకొన్న అరువది కీర్తనములే ప్రసిద్ధముగా నున్నవి అప్పటి పండితులు ఈతని సంస్కృత వాగ్గేయఘణుతులనుజూచి ఇతనిని మార్గదర్శి శేషయ్యంగారు అని పొగడినారట. ఇతడు సీనయకు మునుపటివాడని చెప్పుచున్నారు.

గిరిరాజ కవి

ఇతడు తైలింగ్య బ్రాహ్మణుడు. ''జననాత్కమలాలయే''అని జనులచే పొగడబడిన తిరువారూరే యీ గిరిరాజకవికి వాసస్థలము. సంస్కృతాంధ్రభాషలలో మిక్కిలి ప్రజ్ఞగలవాడు.

సంగీత విద్యాసంపన్నుడు. ఇతడు తెనుగున భక్తిరసముగాను వేదాంతవిషయముగాను బహు కీర్తనములజేసి ప్రఖ్యాతిని బొందినవాడు. తంజావూరినేలిన మహారాష్ట్రరాజులలో రెండవ రాజయిన సహాజిమహారాజుచే బహుసమ్మాన గౌరవముల నందినవాడు. శ్రీరామానుగ్రహము వలన భక్తిరసముతో తెనుగున ననేకకీర్తనములుజేసి యక్షకాయులై విలసిల్లెడి త్యాగరాజయ్య యొక్క పితామహుడు. రమారమి 170 సంవత్సరములకు మునుపుండిన వాడుగా దోచు చున్నది.

సహాజి మహారాజు

ఇతడు తంజపురినేలిన మహారాష్ట్ర రాజవంశస్థులలో రెండవరాజు. ఏకోజిమహారాజు కుమారుడు. భోసలకులజుడు. సంస్కృత మహారాష్ట్ర, ఆంధ్ర హిందుస్థాని మొదలయిన భాష లలో మిక్కిలి సమర్థుడు. సంగీత సాహిత్య విద్వాపారంగతుడు. ధర్మసంస్థాపనశీలుడు. ఇతడు శకాబ్దము 1605, క్రీ. శ. 1684 మొదలు శకాబ్దము 1633, క్రీ.శ. 1711 వరకు చోళమండలము నేలినవాడు. ఈసాహా మహారాజు అనేక దేవతావిషయములై, పై జెప్పిన భాషలలో ననేక కీర్తనములు జెప్పియున్నాడు. ఇదిగాక తిరువారూరి శ్రీవీధీవిటంక త్యాగరాజస్వామి తెనుగున పల్లకినాటకము అనుపల్లకి సేవాప్రబంధము వాగ్గేయ స్వరూపమై విరచించియున్నాడు. ప్రతి శుక్రవారము స్వామి శయనస్థానమునకు పల్లకిలో వేంచేయునపుడు పల్లకినాటకమునుపాడి ఆడు కొని వచ్చునట్లు ఏర్పాటుజేసియున్నాడు. నేటికిని నడిచివచ్చుచున్నది. ఇట్లు నడిచివచ్చుటకై సాహామహారాజు పదివేలినేల సర్వమాన్యము ఇచ్చియున్నాడట.

లక్ష్మీకాంత మహారాజు

ఈరాజు తృతీయుడు. సంగీత సంస్కృతములం దసాధారణమైన పాండిత్యముగల వాడు. ఇతని కీర్తనములు సంగీత సంస్కృత సాహిత్య చమత్కారములతోగూడి యున్నవి. ఈరాజు ఈ సంస్థానమునేలిన వాడనియు, ఈకాలమున నుండిన వాడనియు తెలియలేదు. ఈయన ఉనికి తెనుగుదేశమో లేకను త్తర దేశమోయనియు, అహోబలునికి పిమ్మట నుండినవాడనియు నెంచవలసినదిగా నున్నది.

వీరభద్రయ్య

ఇతడు తైలింగ్య బ్రాహ్మణుడు. తెనుగున మంచి ప్రజ్ఞగలవాడు. ఇతని వాస స్థలము ఉత్తరదేశము. సంగీత సాహిత్యరచనా విశారదుడు. మహారాష్ట్ర మహారాజులలో సద్వి వేకవితరణ ధురీణుడును, రసికశిఖామణియును, ఔదార్యగుణసంపన్నుడును, నీతిదప్పక చోళ మండలమును పరిపాలించినవాడును, అనేక సురాలయ భూసురాలయములకు సర్వమాన్యములు

నిచ్చినవాడునైన ప్రతాపసింహ మహారాజు శకాబ్దము 1662 క్రీ శ. 1741 మొదలు శకాబ్దము 1688, క్రీ.శ. 1765 వరకు తంజపురినేలెను. ఈతని రాచరికప్రారంభకాలములో నీతని యౌదార్యాది సుగుణములను విని వాగ్గేయశ్రేష్ఠుడైన వీరభద్రయ్య ఉత్తరదేశమునుండి వెడ్డేటిగట్టవచ్చి రాజు భేటికై బహుదినములు కాచియుండెను. ఇతని యోగ్యతాగౌరవములను బహుజనులవలన విని యొకదినము రాజే వీరభద్రయ్యగదికివచ్చి పాటనువిని బహుమానమిచ్చి తంజపురికి పిలుచుకొనిపోయి తగిన జాగనిచ్చి యాదరించి గౌరవించెనట. అదిమొదలు తంజపురినగరిలో కొలువైయున్న భోసలవంశరాజుల కులదైవమైన ప్రతాపరామముద్రను గైకొని బహుకీర్తనములు అనేక రక్తిరాగములందును, బహుదేశీయ రాగములందును గేయకల్పనలు వేర్వేర విలసిల్లునట్లు విరచించెను. ఇదిగాక ప్రతాపసింహ మహారాజుమీద దరు, పదములు, తిల్లానాలు మొదలయినవి యనేక విచిత్రగేయ కల్పనలతోజేసి బహుఖ్యాతినొందెను. ఈ మహానుభావునివలననే దక్షిణదేశపు గాన మార్గము మిగుల పరిష్కారము గలదిగా నేటికిని ప్రకాశించుకొనియున్నది.

కవి మాతృభూతయ్య

ఈ త్రైలింగ్యవిప్రుడు సంగీతాంధ్రభాషా పండితుడు. త్రిశిరగిరి (తిరుచినాపల్లి) వాసుడు. శ్రీ సుగంధి కుంతలాంబా భక్తుడు. ఆమెయనుగ్రహమువలన నీతిభక్తిరసముగల కీర్తనములు అనేకముగా జేసియున్నాడు. శృంగారరసముతో బహుపదములు జెప్పియున్నదిగాక పారిజాతాపహరణమును గాంధర్వరూపమైన యొకనాటకమును జెప్పియున్నాడు. ప్రతి కీర్తనపదములందు "త్రిశిరగిరి" అని ముద్రబెట్టియుండును. పదశయ్యావ్యవహారము గలిగి యర్థపుష్టితోనుండును. ఈ మాతృభూతయ్య తన పేదరికమును సైచక సుగంధి కుంతలాంబవద్ద బహుకీర్తనములచే మొఱ యిడినదిగాక "కాశికప్పణ మీవలనమ్మ" యని జెప్పిన కీర్తనమువిని అమ్మవారు మాతృభూతయ్య స్వప్నమున దర్శనమిచ్చి "తంజావూరిలో నాభక్తుడు ప్రతాపసింహుడున్నాడు. అచ్చటికి వెడలుము. ఆరాజు నీలేమిని పోగొట్టును" అన్నమాత్రమున లేచి తంజావూరికి వెడలెను. ఆదినమే సుగంధి కుంతలాంబ ప్రతాపసింహుని స్వప్నములో "నాభక్తుని నీవద్దికు రమ్మంటిని వానిలేమిని దీర్చుము" అని చెప్పినతోడనే రాజుతెచి మాతృభూతయ్య రాకనుగోరియుండెనట. ఇతడువచ్చి నదితెలిసి యుపచరించి పదివేలరూపాయలిచ్చి త్రిశిరగిరికి పంపించెను. అతడు అచ్చట సౌఖ్యముగా తన కృతులచే శ్రీ మాతృభూత సుగంధి కుంతలాంబలను భజించుకొనియుండెనట.

ఆదిప్పయ్య

ఈ కర్ణాటకబ్రాహ్మణుడు మధ్వ మతస్థుడు. తెనుగందును సంగీతమందును గొప్ప పండితుడు. ఈ ఆదిప్పయ్య ప్రతాపసింహ మహారాజుకాలమందును, తుళజామహారాజు కాలమందు నుండినవాడు. రక్తిరాగములందును, దేశీయరాగములందును "శ్రీ వేంకటగిరిని"

ముద్రతోను, విశేషగమక జాతీయములతోను అనేక కీర్తనములు ఇతనివలన జేయబడియున్నవి. వీరు వీరభద్రయ్య మార్గమునే యనుసరించినవారు. రాగాలాపన, మధ్యమకాలపల్లవి ఘణతులు ఇతనివలననే పరిశుద్ధమైనవని చెప్పుదురు. వర్ణములనేకములు ముందుండినప్పటికిని భైరవిరాగ ములో నితనివలన సేయపడిన "విరిబోణి" యను తానవర్ణము పాడుటకుగాని వీణలో వాయించు టకుగాని యిటువలనే యిక వర్ణముకలుగుట దుర్లభము.

ఈ ఆదిప్పయ్య కుమారుడు వీణకృష్ణయ్య. ఇతడు వైణిక శ్రేష్ఠుడు. మైసూరు, విజయనగరం, కొత్తకోట ఈ సంస్థానాధిపతులమీద (ప్రసిద్ధములుగానున్న సప్తతాళములోగల ధ్రువతాళమందే తక్కిన ఆరు తాళములు నణిగియుండునట్లును, ప్రబంధముపాడి యెత్తునపుడు అన్నితాళముల మొదటి ఘాతలు ఒకేఘాతగా పడునట్లుండెడు) "సప్తతాళేశ్వరము" అనిమూడు ప్రబంధములు జేసియున్నాడు. ఆ ప్రబంధ మాతువులలో రాజుల నామాక్షరము లందొక్కొక్క అక్షరముల నొక్కొక్క ఆ వృత్తాద్యక్షరములుగా నర్థముతో రచించియున్నాడు. ధ్రువతాళము మొప్పదియావృత్తములై తే ఎత్తునపుడు తక్కిన ఆరుతాళములును ఒకేరీతిగా ప్రబంధాద్యక్షరమం దెత్తబడును.

ఈ వీణకృష్ణయ్య కుమారుడు వీణ సుబ్బుకుట్టి అయ్య. ఇతనివలె వీణయందు రాగా లాపన మధ్యమకాల పల్లవి స్వరకల్పనలు గమకమువెలయునట్లును, అతీత అనాగత గ్రహములు వెలయునట్లును వాయించుటనెవరికిని సాధ్యముకానేరదు. వైణికులకు తాళజ్ఞానముండుట యతి దుర్లభము. ఈయనకు గలిగిన తాళజ్ఞానము ఇంకొకరికి గలుగనేరదు. ఈయన వీణవాయించు కొనియే డెబ్బదియేండ్లుండెను. ఇతడు గతించి రమారమి మొప్పదినాలుగు సంవత్సరములుండ వచ్చును.

వెంకట రామయ్య

ఈ బ్రాహ్మణుడు తెనుగున మంచిచదువరి. సంగీతమందును మిక్కిలి ప్రౌఢుడు. ఈ వెంకట్రామయ్య కీర్తనముల జాతీయములనెఱిగి పాడుటకు దుర్లభములుగా నుండుటవలన నప్పటి గాయకోత్తములు "ఇనుప సనిగెలు (శనగలు) వెంకట్రామయ్య" యని పేరిచ్చినారట. ఇతడు బోధేంద్రస్వాములమీద "సతమని" యను తోడికీర్తనము మొదలైనవియును, మధురానల్లూరి మొదటి స్వాములమీద కొన్ని కీర్తనములును "గోపాలకృష్ణ" ముద్రబెట్టి జేసియున్నారు. ఇతడు ఆదిప్పయ్యయొక్క కడపటి కాలమని దోచుచున్నది.

సొంటి వెంకటసుబ్బయ్య

ఈ తైలింగ్య బ్రాహ్మణుడు తెనుగందును సంగీతమందును సామర్థ్యము గలవాడు. వేంకటమఖచే జెప్పబడిన రాగాంగాది రాగ సంప్రదాయములను విశేషముగా దెలిసినవాడు. ఈ

వెంకటసుబ్బయ్య, ఆదిప్పయ్య అను నీయిద్దరును సమకాలికులై యుండినప్పటికిని యీ వెంకట సుబ్బయ్య వయస్సున చిన్నవాడే. ఇతడు తుళజామహారాజుమీద బిలహరిరాగములో నొకవర్ణము విచిత్ర కల్పనలతో జేసియున్నాడు. రసికాగ్రేసరుడై ఔదార్యస్వరూపుడై ప్రఖ్యాతిజెందిన మణలి చిన్నయామొదలారి సభలో బహుమానింపబడి బహుచమత్కారములతో నితనివలన జేయ బడిన సంగీతసాహిత్యములు వెక్కులుగలవు. ఇతనికుమారుడు వెంకట రమణయ్య. సంగీత సాహిత్యమార్గమందును, గానమార్గమందును, తన తండ్రికిమించినవాడని జెప్పుదురు. ఇతడు శరభోజి మహారాజు కాలమందుగూడ నుండెనట. వీరికి సొంటియనుట ఇంటిపేరు.

రామస్వామి దీక్షితులు

శకాబ్దము 1657, క్రీ.శ. 1735 లో జన్మించిన ఈ ద్రావిడ బ్రాహ్మణుడు ఔత్తు రుడు. కాశ్యపగోత్రుడు. ఆపస్తంబసూత్రుడు. ఇతని తండ్రి వెంకటేశ్వర దీక్షితులు. తల్లి భాగీ రథియమ్మ. ఇతడు ఏడవవయస్సున గుట్టపువారి కలహముచే కాంచీమండలమునుండి ఏండ్లుచెల్లిన తల్లిదండ్రులతోవెడలి మధ్యార్జున క్షేత్రమునకు సమీపముననున్న గోవిందపురమునకువచ్చి క్రమాం తము అధ్యయనముజేసుకొని యుండెను. అటుతరువాత ఆయనతల్లిదండ్రులు ఆరునెలలు ముందు వెనుకగా లోకాంతరము జెందిరి. సంస్కృతభాషలో మంచి వ్యుత్పత్తినిజెంది ఆంధ్రభాషను నేర్చు కొనెను. స్వభావముగా తనకు మంచి శారీరముకలిగియుండుటవలన వినికిచే శ్రావ్యముగా పాడ నేర్చుకొనెను. పాటపైనుండు భ్రమవలన తంజావూరికిపోయి వీరభద్రయ్యగారివద్ద రెండుసంవత్స రములుండి రక్తిరాగములందును దేశీయరాగములందు నతనిచేజేయబడిన కీర్తనములును స్వర జ్ఞానము కలుగునట్లభ్యసించి ఆలాపన పల్లవి స్వరములు పాడునట్లు నేర్చుకొని మాయూరమునకు వచ్చియుండునప్పుడు సంగీతలక్షణము దెలుసుకొనవలెనను అపేక్షచే చింతిల్లుచుండెను. ఒకదినమం దొక పెద్దలువచ్చి "మధ్యార్జునమునకు వెడలుము నీచింతలు దీరును. లక్షణ విద్వాంసుడౌదువు" అని యనుగ్రహించిన మాత్రమున మధ్యార్జునమునకు వెడలి అచ్చట నిత్యాగ్నిహోత్రియు వెంకటముఖి మాతులపౌత్రుడునైన వెంకట వైద్యనాథ దీక్షితుల పరమానుగ్రహమువలన ఒక్క సంవత్సరములో వీణనభ్యసించి పిమ్మట చతుర్దండి ప్రకాశిక రాగాంగోపాంగ భాషాంగ రాగగీత ములు సకలరాగ తాళలక్షణములు సాంగోపాంగముగా దెలుసుకొని తనగురువులనాజ్ఞ చొప్పున తంజావూరికేగి అచ్చటి రాజసభలో గొనియాడబడి బహుసమ్మాన గౌరవములనంది మాయూర మునకువచ్చి శ్రీ త్యాగరాజమహోత్సవ దర్శనార్థమై తిరువారూరికివెడలి శ్రీ కమలాంబా త్యాగరాజులసేవించి భజించుకొనియుండెను. దర్శనార్థమై యచ్చటికివచ్చిన అమరసింహ మహా రాజు ఈయనవలన తనమీద చేయబడిన రాగమాలికనువిని బహుమానించి ఆదరించెను. ఈ రామ స్వామి దీక్షితుల భక్త్యాతిశయమువలన శ్రీ వీధి విటంక త్యాగరాజస్వామి స్వప్నదర్శనములో నాజ్ఞయిచ్చినప్రకారమే స్వామి వీధికి విజయముసేయు సమయములందు ధ్వజమంటపము మొదలు

తిరిగి ధ్వజమంటపమువరకు వచ్చుదాక ఇచ్చోటనిచ్చోట నిటులనిటుల వాయించవలెనని నాగస్వర వాద్యగాండ్లు మొదలయినవారికి చేసిన యేర్పాటువలె పరంపరగా ఇప్పుడును వాయించుకొని వచ్చుచున్నారు. ఇతనికి నలువదియేండ్లవరకు సంతతిలేనందువలన తనభార్యతో శ్రీ వైద్యనాథుల గుడికిపోయి శ్రీ ముద్దుకుమారస్వామి సన్నిధిలో భజనయుండిరి. కొన్ని దినములలో నితని భార్య సుబ్బమ్మ గర్భవతియైనతోడనే తిరువారూరికివచ్చి యుండునపుడు మంచిలగ్నమున నొక సుపుత్రునిగనెను. ఆ బిడ్డకు ముద్దుస్వామియని పేరుపెట్టిరి. కొన్నిసంవత్సరములకవతల బుట్టిన రెండవపుత్రుడైన చిన్నసామి దీక్షితులకు తన గురువులపేరైన వెంకట వైద్యనాథ శర్మమును పెట్టిరి. ఈ చిన్నస్వామి దీక్షితుల తోడబుట్టిన ఆడుబిడ్డకు బాలాంబయనియు, కడపటికొడుకునకు బాలస్వామియనియు పేళ్ళుపెట్టిరి. ఇతని కుమారులలో ముద్దుస్వామి దీక్షితులు క్రమాంతము అధ్యయనముజేసి కావ్యనాటకాలంకారములు చదివి వ్యాకరణమూలమైన కౌముదీ చదువుకొని సంగీతమును నేర్చుకొనియుండెను. ఇతనితమ్ములు వారివారియేండ్లకు దగిన విద్యలనభ్యసించు కొనియుండిరి. ఆకాలమున దర్శనార్థమై తిరువారూకి వచ్చిన మణలి ముద్దుకృష్ణ మొదలారు అను గొప్పప్రభువు రామస్వామి దీక్షితుల యోగ్యతను గమనించి బహుమానించినదియుగాక సకుటుంబముగా వీరిని వెంటనేబిలుచుకొని మణలికిపోయి గౌరవముగా కొన్నిసంవత్సరములు ఆదరించుకొనియుండెను. తరువాత నతనికుమారుడును, సకలవిద్యాపారంగతుడును, రసికాగ్రేసరుడును, ఔదార్యస్వరూపుడునైన వెంకటకృష్ణుడను చిన్నయా మొదలారు రామస్వామిదీక్షితులచే జేయబడిన నూటయెనిమిది రాగతాళమాలికను విని కనకాభిషేకముజేసి గారవించినది గాక అర్థపుష్టిగల ఆరాగమాలికను పాడివినిపించిన చిన్నస్వామి బాలస్వాములకు బహుసమ్మానములుజేసి యాదరించినారు. అక్కాలమున వేంకటముఖ ప్రపౌత్రులని వచ్చిన గోవిందదీక్షితులను మొదలారు మిగులనాదరించి చతుర్దండి ప్రకాశిక మొదలయిన పుస్తకముల జూడవలెనని యడిగినందుకు మేమిచ్చెదు మూర్ఛనను ఈరాగమని జెప్పితే పుస్తకముల నిత్తునని అతడిచ్చిన మూర్ఛనను మొదలారిచేనందుకొని రామస్వామిదీక్షితులు మొదలారువచించినట్లు "నన్ను బరీక్షించనేలా" అను పదమునుజూచి కడపటి స్వరమందు గోవిందదీక్షితులిచ్చిన మూర్ఛననమర్చి చిన్నసామి బాలసామి యను నిద్దరు కుమారులగొని వినిపింపజేసినది విని గోవిందదీక్షితులు మేమిచ్చిన రాగమే వీరు మావెంకటముఖ శిష్యులేయని పొగడినారు. తన రెండవకుమారుడైన చిన్నసామయ్యకు కండ్లు దెలియకపోయినందున మిక్కిలి చింతాక్రాంతుడై సకుటుంబముగా తిరుపతికేగి వేంకటాచలపతిమీద "మనసా వేరితరుల దలచక" అను నలువదియెనిమిది రాగములుగల యొక రాగమాలికను, "ఇంకా దయరాకున్నను" అను కీర్తనమును వేగవాహిని రాగములో జూచి నలువదిరైదు దినములు భజించుకొనియుండగా కండ్లు దెలిసి చిన్న సామయ్య తన కాలమువరకు సౌఖ్యముగానుండెను ఈ రామస్వామిదీక్షితులు ప్రత్యేకాదశులందును గీత

గోవింద (అష్టపది) ద్వాదశ సర్గమును తప్పక పారాయణముజేసి వ్రతముందురు. శ్రీ మీనాక్షీ దేవిమీద నలువదినాలుగు రాగములుగల ఒకరాగమాలికయును, రీతిగౌళ, హిందోళ, మనోహరి, పూర్ణచంద్రికరాగములలో చౌకవర్ణములును, శంకరాభరణ తానవర్ణమును, అనేక కీర్తనములును "వెంకటకృష్ణ" ముద్రతో జేసినదిగాక "హంసధ్వని" అను రాగమును గల్పించి ఆరాగములో ప్రబంధమురచించి ప్రసిద్ధిబొంది తనయవసానకాలము దెలిసి* రామస్వామిదీక్షితులు సకుటుంబముగా తిరువారూరికివచ్చి యశఃకాయులై శకాబ్దము 1739, క్రీ. శ. 1817 ధాతసంవత్సరము మాఘమాసము శివరాత్రి పుణ్యకాలమందు పరమపదమునొందెను.

శ్యామాశాస్త్రులు

శ్రీ కాంచి కామాక్షీదేవి యుత్సవమూర్తియైన శ్రీ బంగారు కామాక్షీదేవి దాక్షిణ్య తురకల కలహాములవలన పూజకులును, ద్రావిడ బ్రాహ్మణులలో ఔత్తరులునైన కొన్ని స్థానీకులతో వెడలి శ్రీపురమను తిరువారూరి క్షేత్రమునకువచ్చి రమారమి ముప్పదియైదు సంవత్సరముల వరకు తంజపురిరాజులవలన నేర్పరుపబడిన పూజోపచారాదుల నంగీకరించుకొని యున్నపుడు ఈ శ్యామాశాస్త్రుల తలిదండ్రులు శ్రీ కామాక్షిని యత్యంతభక్తితో పూజించుకొనియుండుటయుగాక, తనకు పుత్రుడులేనందున ప్రతిమాసములందును కడపటి స్థిరవారములో వెంకటాచలపతి ప్రీతిగా బ్రాహ్మణ సంతర్పణలు నడిపించుకొనివచ్చునపుడు ఒకస్థిరవార బ్రాహ్మణ సంతర్పణ నడచుచో నొకముదుసలి బ్రాహ్మణునిమీద వెంకటాచలపతి యావేశించి "ఓ దంపతులారా! మీకు ఒక సంవత్సరములోపల యశోవంతుడైన యొకసుపుత్రుడు గలుగును" అని చెప్పినట్లే ఇతనితల్లి గర్భవతియై పదినెలలునిండినతోడనే శకాబ్దము 1685, క్రీ. శ. 1763 చిత్రభానుసంవత్సర మేషరవి కృత్తికా నక్షత్రమందు శ్రీనగరము అను తిరువారూరిలో ఈ శ్యామాశాస్త్రులు జన్మించెను. ఇతడు బాల్యమందే సంస్కృతాంధ్రభాషలలో మహాప్రౌఢుడై బంగారు కామాక్షితో తంజావూరికివచ్చి తనబంధువులలో నొకరివద్ద సరళిమొదలు స్వరజ్ఞానమువరకు నేర్చుకొనెను. అంతలో శ్రీవిద్యా పరమానుగ్రహమందెను. ఇతని భాగ్యవిశేషమువలన ఉత్తరదేశమునుండి సంగీతస్వాములని సంగీతవిద్యాపారంగతుడైన యొక యతీంద్రుడువచ్చి ఇతనిని అంతేవాసిగాగైకొని మూడుసంవత్సరపర్యంతము సంగీతలక్ష్యలక్షణ మర్మములన్నియు క్రమముగా నభ్యసింపించి ఇతని గానసామర్థ్యములనెఱింగి మిక్కిలి యశోవంతుడవౌదువని అనుగ్రహించి ఆదిప్పయ్యపాటను కొన్నిదినములు వినుమనిచెప్పి పండితస్వాములు కాశికివెళ్ళిరి. కొంతకాలమునకు పిమ్మట శ్రీ కామాక్షీదేవి యనుగ్రహమువలన సాహిత్యచమత్కారములు గేయకల్పనలు తాళవిషయములు పెలయ "శ్యామకృష్ణ" అను ముద్రతో బహుకీర్తనములు స్వర

* గాయకశ్రేష్ఠులని యశముబొందిన అలసూరుకృష్ణయ్య ఈ రామస్వామిదీక్షితులశిష్యులే.

జతులు తానవర్ణములు విరచించి బహుశిష్యులవలన ప్రకాశపరచి యశఃకాయులై శకాబ్దము 1749, క్రీ. శ. 1827 వ్యయసంవత్సర మకరరవి శుక్ల దశమినాడు శ్రీపురము జేరెను. నాటికి పైనుండు నితనికీర్తనముల నచ్చొత్తునపుడు ఇతని యద్భుతచరిత్రములనెల్ల విరివిగా వ్రాసెద.

ఇతని కీర్తనముల గేయపదయతులు, అతీతానాగతగ్రహచమత్కారములతో నారికేళపాక రీతిగా నుండుటవలన గాయకులలో తెలియని కొన్ని సొమరులు రంజనముగలిగించుటకు సామర్థ్యములేక గడుసనిజెప్పుచున్నారు. దీనికి శ్రీనాథకవిచే తెనుగింపబడిన శృంగారనైషధ కావ్యములో ప్రథమాశ్వాసమునగల

చ. పనివడి నారికేళ ఫలపాకమునం జవియైన భట్టహ
ర్షుని కవితాను గుంభములు సోమరిపోతులు కొందబయ్యలౌ
నని కొనియాడనేరరది యట్టిద! లేజవరాలు చెక్కు గీ
టిన వసవల్చు!, బాలకుడు డెందమునం గరగంగనేర్చునే!

అను నీ పద్యార్థమే నిదర్శనముగానున్నది.

ఈ శ్యామాశాస్త్రులకు ఇద్దరు కొమారులు. వారిలో, రెండవకుమారుడైన సుబ్బరాయ శాస్త్రులు శకాబ్దము 1725, క్రీ. శ. 1803 దుందుభి సంవత్సర సింహ్మారవికృత్తికానక్షత్రంలో జన్మించెను. ఇతడు సంస్కృతాంధ్రమందును సంగీతమందును అతిసమర్థుడు. ఆంధ్ర వాగ్గేయచమత్కారములు ప్రకాశింపగా నితడు జేసిన బహుకీర్తన స్వరజతులు వాడుకలో ప్రసిద్ధముగానున్నవి. ఇతడు శకాబ్దము 1784, క్రీ. శ. 1862 దుర్మతి సంవత్సర చాపరవి కృష్ణదశమిలో శ్రీపురమేగెను.

ఈ సుబ్బరాయశాస్త్రుల అన్నకుమారుడైన అణ్ణాసామి శాస్త్రులు కావ్యనాటకాలంకార వ్యాకరణములు సంగీతాంధ్రములు దెలిసిన వాగ్గేయకారకుడు. ఇతడు అనేక కీర్తన దరు తానవర్ణములు జేసియున్నదిగాక ఫిడేల్ వాద్యములో నతిసమర్థుడు. ఇతడు శకాబ్దము 1740, క్రీ. శ. 1827 వ్యయ సంవత్సర మీనరవి ఆశ్లేష నక్షత్రములో జన్మించి శకాబ్దము 1822, క్రీ. శ. 1900 లో తన డెబ్బదిమూడవ వయసున వికారి సంవత్సర కుంభరవి కృష్ణ తృతీయలో శ్రీపురమేగెను.

గురుమూర్తి శాస్త్రులు

ఇతడు తైలింగ్య బ్రాహ్మణుడు. మురికినాటివాడు. తిరునల్వేలిజిల్లా కయత్తారు అను గ్రామము ఇతని జన్మభూమి. చతుశ్శాస్త్ర పండితుడు. సంగీతములో నతిసమర్థుడు. ఇతని యెల ప్రాయములో చెన్నపట్టణము వెడలి మణలి చిన్నయా మొదలారిచే బహు సమ్మానము జెందిన

కీర్తివంతుడు. అనేక గీతప్రబంధకీర్తన రచనావిశారదుడు. బహురాగములలో ప్రతిభగల చతురుడు. ఇతడు రామస్వామి దీక్షితులవారి కాలములోనుండి నప్పటికిని ఆతనికి మిగులపిన్న.

వీణ పెరుమాళయ్య

ఈ పెరుమాళయ్య అని వీణలో నసాధ్యపాండిత్యముగల ఒక మహానుభావుడుండెను. ఇతడు పూర్వమందున్న వీణకాళహస్తి అయ్యవంశస్థుడు. ఆంధ్రబ్రాహ్మణుడు. పరంపరాగత వైణికుడు. తంజావూరి సంస్థానపండితుడు. బహు సర్వమాన్యముల బొందినవాడు. ఘన రాగ తానములు వాయించుటయం దతి ప్రగల్భుడు. భైరవి మొదలయిన రక్తిరాగములలో నొక్కొక్క రాగమును ఒక్కొక్కరాతిరి రెండు జామములవంతున వచ్చినదిరాక పదిదినములవరకు క్రమముగా వాయించి పూర్తిజేసును. ఇటులనే ఉత్తరదేశ సంస్థానములందును వాయించి ఛత్రచామర పల్లకీలు రత్నఖచితవీణ మొదలైన యనేక సమ్మానములబొంది కొత్తకోటకువచ్చి రఘునాథ (తొండమాన్) మహారాజు సభలో నొకరాగము ఇరువదిదినములు క్రమముగా వాయించి పదివేలరూపాయలు సమ్మానము బొందెను. ఇదిగాక ఇతడు పెద్దలకీర్తనము మొదలయిన సాహిత్యములో నొక్కొక్కదినమునకు నొక్కొక్కరాగమున నున్నవానినే వాయించి వినికజేసును. ఇతడు సౌరాష్ట్రమందును, సావేరియందును, అటతాళములో రెండు తానవర్ణములు జూచియున్నాడు. ఆ గేయరచనాసామర్థ్యము లెవరికిని లభించదు. వీణలో తాళములు దప్పక వాయించుట యందతి సమర్థుడు. ఇతడు ముద్దుస్వామి దీక్షితులవారి ముప్పది యేండ్లవరకుండెను. ఇతని తమ్ముడైన వీణ నారాయణ సామయ్య ఇతనివలెనే యోగ్యతగలవాడు. ఇతనితమ్ముడు కొండయ్య. సావేరిలో నొక స్వరజతి జేసియున్నాడు.

త్యాగరాజయ్య

రమారమి 250 సంవత్సరములకు మునుపు తిరువారూరిలో గిరిరాజకవియను నొక బ్రాహ్మణోత్తముడుండెను. ఆయనకు ఐదుగురు కుమారులు. కడపటివానికి రామబ్రహ్మము అని పేరు. ఇతడు వేదశాస్త్రములందు మహానిపుణుడు. ఇతనికి పంచాపకేశుడు, రామనాథుడు, త్యాగరాజుడు అని ముగ్గురుకుమారులు. రామబ్రహ్మము లేమిచే మిగుల కష్టబడి తన భార్యాపుత్రులతో తిరువారును విడచి తిరువైయేరు అనుపంచనదక్షేత్రమునకువచ్చి తన దుత్తమగుణశీలములే సహాయముగా గొని కాలక్షేపము జేసుకొనివచ్చెను. ఈతని కుమారులలో ముందటివారిద్దరును లౌకికకృత్యములందు కుదురుకొనిరి. మూడవకుమారుడు తండ్రికి అనుకూలుడైయుండుకొని వేదాధ్యయనమును సంస్కృతమును నేర్చుకొనివచ్చెను. ఈతని పదునాలుగవ ప్రాయమున తండ్రియును డాసిన సంవత్సరమున తల్లియును కాలము జేసినారు. దీనిలోపల క్రమముగా అధ్యయనమును, కావ్యనాటకాలంకార వ్యుత్పత్తియును పొందెను. వెనుక సంగీతము అభ్యసింపవలెనను

అపేక్షచే తానువాసముచేయు పీఠిలో వసించుకొనియున్న నగరి విద్వాంసుడైన సొంటి వెంకట రమణయ్య వద్ద సంగీతమభ్యసింపదొడగి ఏకసంతగ్రాహియై ఒకసంవత్సరములోపల సంగీతలక్షణ ములు రాగాలాపనము పల్లవి తాళము మొదలయిన సంగీతవిషయములో వీరికి సమానము ఎక్కడ లేరని విలసిల్లెను. ఇటు లుండునపుడు కాంచీపురమున నుండి పంచనదమునకు వచ్చియుండిన ఒక భాగవతోత్త మునివద్ద శ్రీరామనామ మంత్రోపదేశము బొందెను. ఆ భాగవతోత్తముడు తొంబది యారు కోటి నామము జేయువారు జీవన్ముక్తులగుదురనియు, నీవు అట్లుజేసితే ముక్తినందుదు వనియు అనుగ్రహించిన ప్రకారమే ప్రతిదినమును 1,25,000 నామమువంతునజేసి ఇరువదియొక సంవత్సరమున 96,0000000 నామముజేసి పూర్తిజేసెను. దీనికి పిమ్మట భగవంతుడైన శ్రీరాములు మూడుసార్లు ప్రత్యక్షమై సాహిత్యములు జేయునట్లనుగ్రహించెను. ఒకనాడు శ్రీరాముల సన్నిధానమందు గూర్చుండి నామముజేసుకొని యుండునపుడు వాకిలితలుపు సద్దు వినిన మాత్రమున గమనించి జూచుచో శ్రీ రాఘవులు లక్ష్మణ సమేతులై విశ్వామిత్రులతో యాగసంరక్షణార్థముగా వెడలి యేగుసమయముగా దర్శనమిచ్చి యొక నిమిషములో నంతర్ధా నముజెందెను. తోడనే ఒక ప్రయత్నమును లేక "బాలకనకమయచేల సుజన పరిపాల శ్రీరమా లోల" అను కీర్తనరూపముగా శ్రీరాముల స్తుతింప దొడంగెను. ఇదిదా ఈయన మొదటిసాహిత్యము. అతానారాగమున చమత్కారముగల వర్ణక్రమముతో నమర్చిన యీ కీర్తనమును వినిన సంగీతవిద్వాంసులును, అర్థపుష్టులతో నమర్చబడిన పదశయ్యల వినిన రామశేష శాస్త్రులు, భాష్యం కృష్ణశాస్త్రులు మొదలైన సుసంస్కృతపండితులును ఈయన గంధర్వుడో! నారదమునీం ద్రుడో! యనిభ్రమించి నుతించిరి. తరువాత "రామానిన్నే నమ్మినాను" అను హుశానికీర్తనము మొదలైన యనేకకీర్తనములు తెనుగు సాహిత్యముగా జేసుకొనివచ్చెను. ఇటులుండుతరి యొక నాడు నారదమహామునీంద్రులు సన్యాసివేషముతో ప్రాతఃకాలమున ఈ త్యాగరాజయ్య ఇంటికి వచ్చి యీతనిగని త్యాగరాజుడని యెవడో ఒకసంగీతవిద్వాంసు డున్నాడట. వానిగానము విన వలెనని వాంఛ నాకుగలిగియున్నది యనిజెప్పిన మాత్రమున తైలమంటుకొనియున్న త్యాగ రాజయ్య ఆ సన్యాసిని యుపచరించి నమస్కరించి నేనే త్యాగరాజుడని దెలియపరచి ఒక ముహూర్తకాలము గాంధర్వ గానమని యెంచునట్లు అమ్మునీంద్రులముందట గానముజేసెను. యతిశ్రేష్ఠులు ఉల్లమలరి నీకు సదృశముగా గానరసమెఱిగినవాడు యీ భువిలో నెవరును లేరని బలికి యీ పుస్తకము నీవద్ద నుండనీ యని యొకపుస్తకమునిచ్చి అనుష్ఠానముదీర్చి తిరిగి భిక్షకు వచ్చెదనని వెళ్లి యంతర్ధానమందెను. వెనుక నాయతిని యెక్కడవెతకియు గానక చించలబడి సూర్యాస్తమయ సమయముదాక ఆహారములేక నుండి రాత్రినిపూజజేసి నిద్రబోవుచో స్వప్నమున పగలందు యతివేషముతో దర్శనమిచ్చిన మహాపురుషుడు దోచి అయ్యా! నేను నారదుడు. నీదు విద్యామహిమ భక్తి అనుష్ఠానము వీనికి కట్టుబడి సంతోషచిత్తుడై పగటిలో నీకు దర్శనమిచ్చితిని

నేను నీకిచ్చిన పుస్తకము "స్వరార్ణవము" అనెడి సంగీతగ్రంథము. ఇదివరకు భూలోకంనబు నెవరు నెఱుగరు. నిన్నుదక్క నెవరు నీ గ్రంథంబును జూడ నర్హులుగారు. నీవలన సంగీతము ఈ భువిలో ప్రసిద్ధిపడవలెనను మనసుతో నీ స్వరార్ణవమును నీకు నిచ్చితిని. ఇక నీచంచలము నివృత్తి యౌను" అనిబలికి మఱుగుజెందెను. ప్రాతఃకాలమైన తోడనేలేచి తాను పుస్తకంబునుజూడ స్వప్నమున గన్నట్లే యుండగ పరమానందమునుజెంది "నారదగురుస్వామి" అను దర్బార్ కీర్తన మును "శ్రీ నారద నాదసరసీరుహా" అను కానడ కీర్తనమును శ్రీ నారద "నారదగానలోల"* అను అఠాణాకీర్తనమునుజేసెను. స్వరార్ణవమను గ్రంథమును జూడంగ జూడంగ సంగీతము యొక్క అద్భుతమైన రాగరహస్యములన్నియు బయటుపడి యనేకఅపూర్వరాగములందును, మేళకర్తలందును సంగీతలక్షణము దప్పక భక్తిమార్గముల కాస్పదమై సహస్రసంఖ్యగల కీర్తనముల రచించి బ్రహ్మానంద వైభవముల బొందినారు. ఇవి వ్రాయసాధ్యముగాని విషయము.

షట్కాల గోవిందదాసుల విషయము. ఇతడు గొల్లడు. కేరళదేశస్థుడు. గాన విద్యయం దును భక్తియందును శ్రేష్ఠుడు. వీడు అద్దేశంబున వసించుకొని యుండునపుడు ఒకనాడు రాత్రిలో "పంచనదక్షేత్రంబున నాదుభక్తశిరోమణియైన త్యాగరాజుడు గానమూర్తియై వెలయుచున్నాడు. వానివద్దవెడలి వానినిదర్శించి నీదుగాన విద్యాసమర్థతయును, భక్తినిజంబును జూపించగలవు" అని శ్రీరాఘవులు స్వప్నమందాజ్ఞాపింప నారీతిగానే † త్యాగరాజయ్యను వెతకికొనివచ్చి తన గానంబును వినిపించి యతనిగానంబును విని పరమానంద భరితుడై, ఇతడు భక్తిజ్ఞానము సంగీత శాస్త్రము వీనిని పరిపాలనంబుజేసి నిజభక్తుల కనుగ్రహించుట కొరకై యవతరించిన ఈశ్వరాంశ మైన మూర్తియేగాని వేఱులేదని గొనియాడి తానుగనిన స్వప్నంబును తక్కిన వృత్తాంతంబులు నెవరు నెఱుగునట్లుబలికి త్యాగరాజయ్యకు పాదపూజజేసి నమస్కరించి యనుగ్రహమునుబొంది పండ్రాపురిజేరెను. అవతల ఇదేతీరున గంగాతీరంబున నుండి యొక భక్తశిరోమణి స్వప్నంబుగని తిరువై యేటికివచ్చి అయ్యవారిని దర్శించి యనుగ్రహంబుజెంది తన వృత్తాంబు నెఱుగించినతోడనే "దాశరథీ" అను తోడికీర్తనము జూచెను. ఇట్లు త్యాగరాజయ్య యొక్క అమానుషకృత్యంబులు లోకమందెల్ల వ్యాపించగానే మైసూరు తంజావూరు మొదలయిన దేశాధిపతులు ఈతని జూచుట కిచ్ఛించి పత్రికలుబంపగా శ్రీ రాఘవులదప్ప తక్కినవారికృప తనకపేక్షలేదని యసడ్డజేసెను.

---

*ఇది సరిగాతోపదు. ఈ కీర్తన అనుపల్లవి 'నీరదసమనీలా'అని. నారదునిదిధవళవర్ణము. పాఠాంతరము లభించువఱకును ఇది మేఘశ్యాముడైన శ్రీరామునిగూర్చినదే అనుకోవలయును (రా అ)

†పట్కాల గోవిందసామి తిరువై యేటికి వెళ్ళునపుడు ఎట్టయపురమునకువచ్చి బాలస్వామి దీక్షితులచే మహారాజు భేటిచేయించుకొని వీరిభక్తికిమెచ్చి కొన్ని నెలలిచటనే భజనజేసుకొనియుండి తిరువై యేటికి వెడలెను.

ఒక సమయమున తంజపురి శరభోజి మహారాజు తిరువైయేటికి వచ్చినపుడు త్యాగరాజయ్యను జూచుటకపేక్షించి దూతలనంప దానికి సమ్మతింపక "నిధిచాలసుఖమా రామునిసన్నిధి చాల సుఖమా" అను కీర్తనము జేసియు "రామా! ఇటులనెల్ల నన్నన్యులు హింసించక నన్నుగ్రహించ తగదా" అను నర్థముగల వేఱొకకీర్తనమునుజేసి పూర్తికరించెను. ఇటుల పలువిధంబులుగా నాయా సమయంబులకు తగినట్లును, తనకు అనుగ్రహంబు జేసినట్లును అనేకకీర్తనములు జేసి యున్నారు. వానిని విస్తరించి జెప్పుటవలన పెరుగును. శ్రీరంగమునకేగిన సమయంబున "ఓరంగశాయి" అనియు, "రాజు వెడలెజూతామురారే" అనియు శ్రీ రంగనాథుల స్తుతిగా కీర్తనములును, తిరుపతికిబోయిన సమయమున "తెరతీయగరాదా" అనుకీర్తనమును జేసి యున్నారు ఒకనాడు ఇతని అన్నలు ఈయనయందు వందురంది రాజులుజెప్పియంపినప్పటికిని పోనని జెప్పుచున్నాడు. విద్యగలిగిన నేమిఫలము సంపదయంద పేక్షలేక నొకపట్టాభిషేక విగ్రహమును గట్టుకొని తిరుగుచున్నాడు. ఈ విగ్రహముండుట బాధగానున్నది'యని ఇతనికి దెలియక విగహమునెత్తి బావిలోవేసిరి. అదిదెలిసి "ఏ పాపము జేసితినో" అను కీర్తనమును జేసెను. ఇటువంటి సహోదరులు నా తోబుట్టి భక్తిసేయ విడువక నన్ను శ్రమపరచెదరని మొఱబెట్టెను. "ఎట్లా దొరికితివో" అని వేఱొకకీర్తన రూపముగా రామా! చుట్టుకామడ దూరమువరకు నన్ను జేరినవారు భక్తిమార్గము దెలియనివారుగానుండ మీరు నాకులభించిరది యెట్ల'నియు "ఎంత రాని తనకెంతబోని, చింత విడువజాల శ్రీరామా" అని పలు విధములుగా పాడియున్నారు. ఇట్లు ఈతని ఆయుష్కాలమంతయు ప్రతిదినమును తనచే సేయబడిన సత్కర్మానుష్ఠానములును భజనమును విలసిల్ల "కొలువమరెగా" అనియు కీర్తనముజేసెను. త్యాగరాజయ్యకు భగవంతు డైన శ్రీ రఘునాథులు అత్యంత స్నేహితునివలె స్నేహభావముగానుండ ఉత్తరప్రత్యుత్తర రూప ములుగా కీర్తనములుజేసెను. శ్రీ రఘునాథులు మూడుసార్లు దర్శనమిచ్చియున్నారు. ఇతని నిర్యాణమునకు పదినెలల మునుపొకనాడు స్వప్నమున శ్రీరాములు దర్శనమిచ్చి యింక పదినెలలు నీవు ఈ భువినినుండవలెనని యాజ్ఞాపించినారట. మరుసటి దినము వేకువయందు మొదటి దిన స్వప్నమున తనకును శ్రీరాములకును జరిగిన విషయమును ప్రకాశపరచి "గిరివై నెలకొన్న రాముని" అని కీర్తనముజేసెను.* పదినెలలు జరిగిన పిమ్మట నొనడనమందొకనాడు స్వప్నమయి నీ కింకొక జన్మమున్నదని జెప్ప 'నేను ఇంతకాలము మిమ్ము నారాధించి పునర్జన్మ మందను' అనినతోడనే శ్రీ రఘునాథులు కనికరమున 'మరునాడు సన్యాసాశ్రమము దీసికొమ్ము, డాసిన దినమే నిన్ను ఐక్యము జేసికొందును' అని వాక్కుచ్చెను. ఈసంగతి నెవరికిని దెలియపరచి భగ వంతుడాజ్ఞాపించిన ప్రకారమే మరుసటి దినమందు అనేక విద్వాంసులు, భక్తులు, సాధువులు గూడి

---

*ఈ కీర్తనమున ఇప్పటి పాఠము 'పది పూటలవై' అనికలదు. ఇట్లే 'పరితాపము కనియాడిన' అను కీర్తనమందు 'పదిపూటలవై కరుణించెద?' ననియే శ్రీ రాముని మాటగానున్నది (రా.అ)

యుండగ పరమహంసాశ్రమము దీసికొనెను. మరునాడుదయ కాలములో "సా(శ్యా)మ సుంద రాంగ" అని కీర్తనమునుజేసి పాడి తన శిష్యులు, విద్వాంసులు, భక్తులు, లౌకీకులు, వైదీకులు అందరియందును ఆనాటి పగలు పదిరెండు ఘంటలకు తాను నిర్యాణము జెందుదుననియు, అటు లనే తనకు భగవంతుడు నియమించియున్నాడనియు దెలిపింప తిరువైయేటికి చుట్టుపక్కలను తంజావూరు మొదలయిన చోటులందునుండి ఈ వైభవములగని సంతసించుటకై లెక్కలేనిజనులు వచ్చిగూడిరి. త్యాగరాజయ్య జెప్పినకాలము సమీపింపగ ననేకుల గానమును, వైదీకుల వేద ఘోషమును, బహుభక్తుల నామావళియును వ్యాపించియున్న సమయములో శ్రీ త్యాగరాజయ్య తననోటిచే 'భగవంతుడు నిర్ణయించిన కాలమిదిదా దీపారాధన సేయుడీ' అని యాజ్ఞాపించిన ప్రకారమే పట్టాభిరాములకు దీపారాధన జేసినారు. తోడనే తనవాక్కుచే "జానకీకాంతస్మరణే" అని నామావళిసేయ సకలజనులును "జయజయ రామా" అని జెప్పగ అంజలి హస్తములతో భగవంతునిముందర నమస్కరించిన పిమ్మట సకలజనులును సమీపించిజూడగ ప్రాణము విడిచిన వారుగా గనుబడిరి. తోడనే అనేక వైభవములతో తిరువైయేటి శ్రీ జానాస్వామి మెట్లగట్టిన త్యాగరాజయ్య పుణ్యశరీరము నణగింపబడెను. వీరు డెబ్బదియేడవ వయస్సులో దేహవియోగ మైనారు. ఇతనికి పురుష సంతతిలేదు. ఈయన ముప్పదియైదవ వయస్సులో మొదటిభార్య లోకాంతరమందెను. పిమ్మట వివాహము జేసుకొన్న రెండవభార్య వీరికాలమునకు కొంతమునుపే ఒక ఆడుపడుచును విడిచిపెట్టి గతించెను. ఆ బాలికకు ఒక మగబిడ్డ కలిగెను. వానిపేరు త్యాగ రాజుడు. వాడు ముప్పదైదవ వయసున లోకాంతరముజేరెను. ఇప్పుడు సంతతి యొకరును లేరు.

సంగీత రత్నాకరములో ఏనూరు సంవత్సరములుగా వాడుకలోలేని లక్షణములును, వాడుకలోలేని రాగవివేకాధ్యాయమునగల రాగములును, లక్ష్యలక్షణ సమన్వయముగా వాడు కకుగొనివచ్చుట కొఱకు బద్ధకంకణులై రత్నాకరాది సంగీత గ్రంథములను ఊహాపోహములతో పరిశోధించి వ్రాసికొనియున్న కొత్తకోట మహారాజు కాలేజీ ప్రిన్సిపాల్ మహారాజరాజ శ్రీ యస్. రాధాకృష్ణయ్యగారి వలన, ఈ త్యాగయ్యగారి చరిత్రము ద్రావిడవచన రూపముగా నాకు యీయబడెను.

సంగీతశాస్త్ర ప్రథమాచార్యుడును, తారకమంత్రోపదేశకర్తయును, సదాశివస్వరూపు డైన శ్రీ త్యాగరాజస్వామియే పండితపామరజన సమూహముల నుత్తమగతి జెందజేయవలెనను అభిప్రాయముతో కమలాలయమను తనక్షేత్రమందే వైజెప్పిన త్యాగరాజయ్యగా నవతరించి సంగీతవిద్యాసారామృతములను శ్రీరాముల భక్తమార్గములను ప్రకాశింపజేసిరి.

త్యాగరాజయ్య శిష్యులు

(1) గాయకోత్తములును, వైణిక శ్రేష్ఠులును, తెనుగున గేయచమత్కార ఘణు తులు వెలయ బహుతానవర్ణ కీర్తనములు విరచించిన మహానుభావులునైన తిరువత్తూరు వీణ

కుప్పయ్య. ఇతడు తన పుత్రునికి త్యాగయ్య అని తన గురువు పేరేపెట్టెను. ఈ త్యాగయ్య సంగీతమందును తెనుగందును ప్రజ్ఞగలవాడై కొన్ని తానవర్ణములును జేసినదిగాక "పల్లవి స్వర కల్పవల్లి" అనునొక పుస్తకము రచించి ముద్రింపించి ప్రకటీకరించెను. ఇతడిప్పుడునున్నారు.

(2) సంగీత విద్యాశిరోమణియైన బాలాజిపేట వెంకటరామ భాగవతులు. ఇతని వలన ననేక సౌరాష్ట్రులు సంగీతములో నేర్పరులై త్యాగరాజయ్య కృతుల ననేకములు పాఠముజేసి ప్రకాశపరచుకొనియున్నారు.

(3) అయ్యాభాగవతులు. (4) సుబ్బరామ భాగవతులు. (5) తిల్లస్థానం రామయ్యం గారు. (6) ఉమయాపురం కృష్ణభాగవతులు. (7) సుందరభాగవతులు. వీరిద్దరు నిప్పుడు మున్నారు.

గోవిందసామయ్య

ఇతడు తైలింగ్య బ్రాహ్మణుడు. త్రిలింగభాషయందును, సంగీతమందును మంచి పాండిత్యముగలవాడు. ఇతని తెనుగుపదముల రచనలు మిగులనల్లికతోను శృంగారరస ప్రధాన ముగానుండును. కావేటినగర సంస్థానాధిపతులమీద జూచిన మోహనరాగమందొక వర్ణమును, పై జెప్పినట్లే దైవములమీద నవరోజు, కేదారగౌళ రాగములలో జూచిన వర్ణములును మిక్కిలి ప్రసిద్ధముగా విలసిల్లుకొనియున్నవి. గోవిందసామయ్య ఆదిప్పయ్యగారికి మునుపటివాడనియు, ఉనికి కావేటి నగరమనియు జెప్పుచున్నారు.

కూవన సామయ్య

ఇతడు సంగీతాంధ్రరచనలందు మిక్కిలి ప్రౌఢుడు. ఈతనిచే నాటకురంజి రాగములో జేయబడినయొక తానవర్ణము మాత్రము ప్రసిద్ధమైయున్నది. ఇతనిని పై జెప్పిన గోవింద సామయ్య సహోదరుడని జెప్పుచున్నారు.

వైకుంఠశాస్త్రులు

ఇతడు ద్రావిడ బ్రాహ్మణుడు. సంస్కృతభాషలో కావ్యనాటకాలంకారములు వ్యాకరణాదిశాస్త్రములు సంగీతము ఈ విద్యలలో నసాధారణ మహిమగలవాడు. సంస్కృత వాగ్గేయకారులలో శ్రేష్ఠతముడు. ఇతడు సంస్కృతములో గేయకల్పనలతో రక్తిదేశీయ రాగములందు బహుకీర్తనములు జేసియున్నాడు. ఇతడు చోళదేశస్థుడనియు, రామస్వామి దీక్షితులకు సమకాలీయుడనియు జెప్పుచున్నారు. "వైకుంఠ" ముద్ర ఇతని కీర్తనములందు గనుబడును.

విజయగోపాలులు

ఈ విజయగోపాలం అనువారు మహాభక్తులు. సంస్కృతాంధ్ర సంగీతములలో నతిసమర్థులు. భక్తిరసములొలుకునటుల "విజయగోపాల" ముద్రతో సంస్కృతాంధ్ర సాహిత్యకీర్తనములు వెక్కులు గనుబడుచున్నవి. ఈయన 200 సంవత్సరములకు మునుపు గలవారని వెప్పుచున్నారు. విచారణీయము.

కుప్పుస్వామి అయ్య

ఇతడు ద్రావిడబ్రాహ్మణుడు. తెనుగున మంచి ప్రజ్ఞగలవాడు. ఇతడు అమరసింహ మహారాజు కాలమందును, శరభోజి మహారాజుయొక్క ఆరంభదశయందు నుండినట్లు వెప్పుచున్నారు. ఇతని కీర్తనములు భక్తిరసవ్యవహారములు గలిగియుండును. శృంగారరస ప్రధానము లైనకొన్ని పదములు వెప్పియున్నాడు. గేయకల్పనలు మిక్కిలిచమత్కారముగాను పదలాలిత్యములతోడ "వరద వేంకటేశ" అను ముద్రతోను వెలయును.

పల్లవి గోపాలయ్య

ఇతడు ద్రావిడ బ్రాహ్మణులలో నొత్తరుడు. తంజపురియే ఇతనికి వాసస్థానము. సంగీతమునందును తెనుగునందును విశేషప్రజ్ఞగలవాడు. గాయకులలో నేపండితుడును ప్రతిభతో పల్లవిపాడుటలో నితనికి సమానముగాలేనందున పల్లవి గోపాలయ్య అని ప్రసిద్ధిగలిగెను. ఇతని సంగీతకల్పనా చమత్కారములు అట తాళములో నితనివలన నేయబడిన "వనజాక్షి" అనుకళ్యాణి తానవర్ణమును గమనించితే ఒరిక మొదలయిన గమకములు స్వరకల్పనల శయ్యయుస్పష్టమగును. ఇదిగాక కాంభోజి తోడిరాగములలో అటతాళమందు తానవర్ణములు, కొన్ని రక్తిరాగములలో కీర్తనములు "వెంకట" అను ముద్రచే రచించి యశముబొందెను. ఇతడు అమరసింహ నరేంద్రుని కాలమందును శరభోజి మహారాజు కాలములో బహుకాలము నుండెను.

ముద్దుస్వామి దీక్షితులు

ఇతడు రామస్వామిదీక్షితులకు శకాబ్దము 1697, క్రీ. శ. 1775 మన్మథ సంవత్సరమున తిరువారూరిలో పుత్రుడై జనించెను. ఇతని తల్లి సుబ్బమ్మ. పదియారువయసులోపల క్రమాంతము వేదాధ్యయనము, కావ్యనాటకాలంకారము కౌముదియు, కొన్ని వ్యాఖ్యానములు సంగీతమును నేర్చుకొని, జ్యోతిషము వైద్యము మాంత్రికము ఈశాస్త్రములందు మిగులప్రజ్ఞగలవారై ప్రఖ్యాతినొందెను. ఇతడు వివాహమై మణలి చిన్నయా మొదలారివద్దనున్నప్పుడు ఇతనిజన్మాంతర సుకృతవిశేషమువలన చిదంబరనాథయోగి యనునొక మహాసిద్ధులు మణలికివచ్చి కొన్ని దినములుండినప్పుడు ఇతనిభక్తికి సంతసిల్లి (శ్రీ)విద్యామహామంత్రము నుపదేశించి వెంటబెట్టుకొని

గంగాతీరమునకుచని ఐదువర్షములవరకు క్రమముగా మంత్రావృత్తిచే సిద్ధిబొందించి అష్టమహా సిద్ధుల నందజేసి యితను మహాపురుషునిగా నెఱిగి యనుభవముతో వేదాంతశాస్త్రమునుపదేశించిన తరువాత నామహాత్ముని యనుమతివలన తిరిగి మణలికివచ్చి దేవతలతృప్తికై క్రమముగా అంతర్యాగ బహిర్యాగముల నడిపించి తిరుత్తణిక్షేత్రమునకువచ్చి సన్నిధిలో సుబ్రహ్మణ్య పంచదశాక్షరీమహామంత్రము నావృత్తిజేసుకొనియుండునపుడు ఒకదినమందు చెంగల్వరాయడు ఒక మహాపురుషునివలె వచ్చి నోరుదెరుచుమని జెప్పి నోటిలో కండచక్కెరనువేసి మఱుగుజెందెను. తోడనే దీక్షితులు మాళవగౌళరాగమున ప్రథమావిభక్త్యంతముగా "శ్రీనాథాది గురుగుహో జయతి" యని మొట్టమొదట సంస్కృతమున కీర్తనముజేయ ప్రారంభించెను. ఇదిగాక సంబుద్ధి ప్రథమ మొదలుకొని యేడుకీర్తనములు గురుగుహవిషయముగా జేసినారు. తరువాత కాంచీపురమునకువచ్చి తన సహోదరులతో నాలుగుసంవత్సరములవరకు నచ్చట వసించుకొని శ్రీకామాక్షి సన్నిధానమందు శ్రీవిద్యాఉపాస్తి జేసుకొని "కంజదళాయతాక్షి" "ఏకామ్రనాథం భజేహం" మొదలైన అనేకకీర్తనములు గేయకల్పనలు విలసిల్ల విరచించి తనతమ్ములచే ప్రసిద్ధిపరచెను. ఆ క్షేత్రమున వసించుకొనియుండిన ఉపనిషద్బ్రహ్మముతో వేదాంతవిచారణ జేసుకొని యతనిచే నేయబడిన రామాష్టపదులకు వర్ణక్రమములతో రాగతాళములనేర్పరచెను. పిమ్మట కుటుంబముతో తిరువారూరికివచ్చి వసించునప్పుడు "గురుగుహ" ముద్రతో శ్రీత్యాగరాజస్వామిమీద ననేక కీర్తనములును, ఆనందేశ్వర, సిద్ధేశ్వర, అచలేశ్వర, హాటకేశ్వర, వల్మీకేశ్వరులమీదను, ఆక్షేత్రమందున్న షోడశగణపతులమీదను, చోళమండలమున వెలయు శివక్షేత్ర విష్ణుక్షేత్రములగల దేవతలమీదను పృథ్వ్యాదిపంచభూతక్షేత్రస్థాములమీదను, సంస్కృతమం దసాధారణములైన వాగ్గోరణులతో నద్వైతభావన దప్పక వెంకటమఖి సంప్రదాయ రాగముల విడువక గమకజాతీయములు, అయారాగజీవస్వరములు రాగనామము విలసిల్ల కీర్తనములు రచించినదిగాక సూళాది సప్తతాళములలో నేయబడిన నవగ్రహకీర్తనములను, కమలాంబావిషయమై నవావరణ పూజాక్రమముగా తొమ్మిది కీర్తనములును రచించి తనశిష్యులచే జగత్ప్రసిద్ధిగా నాచంద్రతారార్కముగా విలసిల్లు వట్లు జేసెను. తనతమ్ములు తనవద్దనుండి కీర్తనముల పాఠముజేసుకొనియుండునపుడు రసికులైన ప్రభువులచే మధురకు రమ్మనివచ్చిన పత్రికలవలన చిన్నసామి బాలసామి మధురకువచ్చి కొన్ని సంవత్సరములుండగా చిన్నసామిదీక్షితులు కాలముజెందెను. బాలస్వామిదీక్షితులు భ్రాతృవియోగమువలన విరక్తిజెంది హరియను శిష్యుని వెంటబెట్టుకొని సేతువునకువెడలి ఎట్టయపురమునకు వచ్చి మహారాజుచే నాదరింపబడియుండెను. దీక్షితులు తనభ్రాతృవియోగము లోకస్వభావమని దలంచి తనపినతమ్ముని సంతతిగా భావించుకొనియుండుటచేత తనతమ్ముడు విరక్తిచే నెక్కడ వెడలెనోయని చింతించుకొని తనభార్యలిద్దరితో శిష్యుడైన సుబ్రహ్మణ్యయ్యను తోడబెట్టుకొని మధురమార్గముగా శాత్తూరికివచ్చి శాత్తూరివెరుమాళ్ళ గుడివాకిలిమంటపమున దిగి పూజచేసుకొని

యున్న సమయమున పదియారేండ్లుగల కొన్ని వైష్ణవబ్రాహ్మణులు ఎట్టయపురం మహారాజు వారు తిరువారూరిలోనుండివచ్చియున్న బాలస్వామియను నొక విద్వాంసునికిని రామేశ్వరములో నుండి రప్పించిన పడుచునకును రేపు వివాహము జరుగబోతున్నది. మనమందరముపోదమురండీ యనిజెప్పిన మాటవిని దీక్షితులు సంతోషపరవశులయి వెరుమాళ్లు సన్నిధియందే "వెంకటేశ్వర ఎట్టప్పభూపతిమాశ్రయేహం" అని మేఘరంజనిలో నొకకీర్తనముజేసి సుబ్రహ్మణ్యయ్యకు జెప్పి పెట్టెను. పిమ్మట నచ్చటనుండు వైష్ణవబ్రాహ్మణులజూచి ఎట్టయపురమునకు మమ్మును వెంట బెట్టుకొనిపొండీయనిజెప్పి వారలతో వెడలి ఎట్టయపురమునకు వచ్చుమార్గములో వానలేక వాడుచున్న పంటనుగని కనికరముగలిగి అమృతేశ్వరిని ధ్యానించి అమృతవర్షిణిరాగమున "ఆనందామృతకర్షిణి అమృతవర్షిణి" అను కీర్తనమును రచించి తనశిష్యునికి జెప్పిబెట్టుకొని యుండునపుడే నిర్మలమైన ఆకాశమందు నీలమేఘ మొకటి దోచబడి రానురాను నభివృద్ధియై సయిచని వర్షము గురిసెనట. రేకటినేలగనుక బండిపారకనిలిచె. తనతోడవచ్చిన వైష్ణవబ్రాహ్మణులచే బండితోలబడి సంకటపడుకొని మెల్ల మెల్లగ ఎట్టయపురమునకు సాయంకాలముపచ్చి చేరి తనతమ్మునిగని సంతసిల్లిరట. దీక్షితులవారు వచ్చినది తెలిసి మహారాజువారు తనచేకట్టి ఈయబడిన యింటికివచ్చి దీక్షితులవారిని యుపచరించి వారిచేజేయబడిన మేఘరంజికీర్తనమునువిని చాలా సంతసిల్లి మరునాడువచ్చి పెండ్లిని నడిపించిరి. పెండ్లి నడిచినతోడనే దీక్షితులు తమ్మునిభార్యకు తోడుగ తన పెద్దభార్యనుంచి మహారాజువారి నంపించుకొని తిరువారూరికి వెడలి యచ్చట వసించెను. కొంతకాలమునకు పిమ్మట ఎట్టయపురమున మహారాజువారి జ్యేష్ఠకుమారులకు జరుగు పెండ్లికై రమ్మని వచ్చిన పత్రికనుజూచి తనకవసానకాలము సమీపించియుండుటవలన తనస్నేహితులు శిష్యులు మొదలగువారివద్ద తిరుగరానని అంపించుకొని కుటుంబముతో ఎట్టయపురమునకు వచ్చి యువరాజు పెండ్లిజరిగిన మూడవనెలయైన శకాబ్దము 1757, క్రీ. శ. 1835 మన్మధసంవత్సరము తులాకృష్ణ చతుర్దశియందు యశఃకాయులై స్కందగిరిచేరిరి. ఈ ముద్దుస్వామిదీక్షితులు ఈ గ్రంథకర్తయొక్క పెత్తండ్రి.

ముద్దుస్వామి దీక్షితులవారి శిష్యులు

(1) సంగీత ద్రావిడ పండితులైన తిరుక్కడయూరుబారతి. (2) ఆవడయారు గుడి వీణ వెంకటరామయ్య, (3) తేవూరు సుబ్రహ్మణ్యయ్య, (4) సంగీతమృదంగ లక్ష్యలక్షణములలో సమర్థుడైన తిరువారూరు శుద్ధమృదంగం తంబియప్పడు, (5) భరతశ్రేష్ఠుడైన ఎంజపురి పొన్నయ్య, (6) వడివేలు, (7) భరత లక్ష్యలక్షణసమర్థుడైన కొరనాడు రామస్వామి, (8) నాగస్వరవాద్యమందలి ప్రతిభగల తిరువళుందూరు బిల్వవనం, (9) బహుతానవర్ణ పదముల రచించిన తిరువారూరు అయ్యాసామి, (10) నాట్యగానవిద్యలో మిక్కిలి కీర్తిగొందిన తిరువారూరు కమలము, (11) గానమున సమర్థురాలైన వళ్ళలారుగుడి అమ్మణి.

చిన్నసామి దీక్షితులు

ఇతడు ముద్దుస్వామి దీక్షితులసహోదరుడు. సంస్కృతాంధ్రభాషలలో మంచిచదువరి. సంగీతవిద్యలో ప్రవీణుడు. వైణికశ్రేష్ఠుడు. జంత్రగాత్రములుగల మహానుభావుడు. మణలి చిన్నయామొదలారి సభయందును, తక్కినరాజసభలందును విశేషగౌరవము జెందిన యశోవంతుడు. ఇతడు తిరువారూరిలో కుటుంబముతోవచ్చి వసించుచున్నపుడు రసికులైన ప్రభువులు, పండితులు మొదలైనవారు వచ్చియున్నసభలో నొకరాత్రియందు "నాగవరాళి" అను రాగము నాలాపించు కొనియున్నపుడు ఇతనియెదుట నొకపెద్ద సర్పము పైగప్పుననుండిబడి పడగనెత్తి యాడుకొని యుండుచో జనులందరు వెఱవ నచ్చటనున్న దీక్షితులు 'వెఱవవద్దు వీణను నిలుపక వాయించ వలె'నని జెప్పినట్లే వాయించుకొనియున్నపుడు, ఆ పాము బాహెడు పొడుగు పడగనెత్తి యాడి శ్రమపడి రాగ రాగ తగ్గించుకొని భూమితో పడగనుజేర్చినదిజూచి "అందరును నమస్కరింపుడు వీణనుబెట్టి నమస్కరింపుము" అని దీక్షితులు జెప్పినట్లే నమస్కరించినారు. తోడనే సర్పము బోయెను. ఈసంగతి కనులారజూచిన సుబ్రహ్మణ్యయ్య మొదలైన దీక్షితులవారి శిష్యులు జెప్పుదురు. ఇతడు నారదులమీద తోడిరాగమున "గానలోల కరుణాలవాల" అనియు, కళ్యాణిరాగమున "నారాయణానంత" అనియు రెండు కీర్తనములు జేసియున్నారు. ఇతడు తనతమ్మునితో మధురకువచ్చి 45 వ వయసున లోకాంతరము జెందెను.

బాలస్వామి దీక్షితులు

ఇతడు రామస్వామి దీక్షితుల మూడవ పుత్రుడై శకాబ్దము 1708, క్రీ. శ. 1786 పరాభవసంవత్సర మిథునరవి అశ్వినీనక్షత్రములో కన్యాలగ్నమున జనించెను. ముద్దుస్వామి దీక్షితులవారి కనిష్ఠ సహోదరుడు. బాలకృష్ణ శర్మడు. తెనుగున మంచి ప్రజ్ఞగలవాడు. సంగీతములో మిక్కిలి సమర్థుడు. వీణ, స్వరబత్తు, ఫిడిలు, చితార్, మృదంగము మొదలైన వాద్యములు వాయించుటయందు మిక్కిలి సమర్థుడు. సంగీత లక్ష్య లక్షణ మర్మముల లెస్సయెఱిగినవాడు. ఇతని బాల్యమందే మణలి చిన్నయా మొదలారువారు ఫిడిల్ వాద్యమందలి సమర్థుడైన యొక ఆంగ్లేయునివద్ద మొదట ఫిడిల్ అభ్యసింపుమని యితని నేర్పరచెను. మూడు సంవత్సరములభ్యసించి ఆంగ్లేయసంగీతమును, హిందూసంగీతమును లెస్సవాయించి మణలి మొదలారు మొదలయిన రసికుల తృప్తిబొందించెను. ఇతనిబాల్యములో నొకనాడు మొదలారి సభయందు సొంటి వెంకట సుబ్బయ్య టక్కారాగగీతతానములు వాయించి మొదలారిని జూచి 'ఈరాగము మా యింటిలోదాకద్ద' ని చెప్పినమాత్రమే చిన్నవయసుతో నా సభయందుండిన బాలసామి దీక్షితులు మొదలారిని గని 'ఈ టక్కారాగగీతమును నేనిదో పాడెద వినుడీ' యని "అరమర్జు అపరాధ" అని పాడినతోడనే ఒక ముత్యాల కంఠియును, జోడుసాల్వలును యిచ్చి బహుమానించెను.

కొంతకాలమునకుపిమ్మట మహాప్రౌఢులైన తన అన్నలతో కంచి మొదలైన క్షేత్రములందు వసించి తిరువారూరికివచ్చి యచ్చట కొన్ని సంవత్సరములుండి, తనవద్ద బాల్యముమొదలుకొని యుండిన హరి అను శిష్యునితోడను, తన రెండవ అన్నతోడను మధురకువచ్చి కొన్నాళ్ళుండి, తన అన్నకాలమునకు వెనుక హరిని వెంట బెట్టుకొని సేతువునకువెళ్ళి ఎట్టయపురమునకువచ్చి మహారాజునిగని, అప్పటికాలములో కొత్తవాద్యమైయున్న పిడిలును వాయించగా మహారాజు వారు సంతసిల్లి బహుమానించి యీతని సంగీత లక్ష్య లక్షణసామర్థ్యములను, వీణవాయించు మేలిమియునుగని ఇల్లుగట్టియిచ్చి తన ఆస్థానపండితులుగా నియమించి, రెండవ పెండ్లిజేసిపెట్టిరి. అప్పటి మహారాజు మొదటికుమారులైన కుమారఎట్టప్పమహారాజు ఈతనివలన సంగీతలక్ష్య లక్షణ ములనెఱిగెను. ఆమహారాజేపట్టాభిషిక్తులై సంస్కృతభాషలో బహురాగములందువర్ణక్రమములతో రచించిన కీర్తనములకు బహుచమత్కారకల్పనలుగల ముక్తాయిస్వరములు మహారాజువారు సంతసిల్లు నట్టితడేరచించినది గాక శ్రీగృధ్రాచల కార్తికేయవిషయమై సారంగ దర్బార్ కన్నడ రుద్రప్రియ రాగములలో తెనుగునకీర్తనములుజేసెను. జ్యోతిష్మాస్త్రీములో మహాప్రౌఢులైన కుమార ఎట్టప్పమహారాజుననుమతిచే దౌహిత్రుడయిన నన్నుస్వీకరించి బ్రహ్మోపదేశముజేసిపెట్టి, వీణను నేర్పించి సంగీతలక్ష్యలక్షణములన్నియుదెలియజేసెను. కుమారఎట్టప్పమహారాజుమీద నాటరాగ ములో అటతాళమందు ఒకతానవర్ణమురచించి, యాతానవర్ణమునగల ప్రతిస్వరములును బహు చమత్కృతితోనుండునట్లును, కడపటినాలుగావృత్తస్వరములో నాలుగుజాతులును క్రమముగా ఒక్కొక్క ఆవృత్తమందు నిమిడించియుండునట్లును స్వరమురచించిన తానవర్ణమును మహారాజు వారువినివేయివరహాలు విలువగల కెంపులుచెక్కబడి సింహలలాటముగల జోడితోడాలు బాలస్వామి దీక్షితుల రెండుచేతులలోదొడిగి జోడిసాలువబట్టలిచ్చిబహుమానించిరి. వర్ణముపాడినశిష్యులకు బహుమానమిచ్చిరి. ఆమహారాజునకుపిమ్మట నతనిసహోదరులు పట్టాభిషిక్తులై యితనివద్దనే సంగీతవిద్యనేర్చినవారై గాంధర్వస్వరూపులైన వెంకటేశ్వర ఎట్టప్పమహారాజుమీద రుద్రప్రియ, దర్బార్ వసంత యీరాగములలో పాటవసంబంధములైన ముక్తాయిస్వరములతో జూచినదరువులను మహారాజువారువినిదరువొకటికి జోడుసాల్వలును వెయ్యేసివరహాలునుఇచ్చి సమ్మానించిపోషించిరి. ఇతడు ఏకాదశితప్పకగీతగోవిందము (అష్టపది) పాడి భగవద్భజనజేసుకొనియుండును. ఇటు లుండగ నొకఉపాధియులేకనే శకాబ్దము 1781, క్రీ. శ. 1859 పింగళసంవత్సర కుంభరవిశుక్ల తృతీయయందు పరమపదమునొందెను.

చౌకం సీనువయ్య

ఇతడు ద్రావిడబ్రాహ్మణుడు. సంగీతమందలిచతురుడు. ఇతనివలెచౌకముగా (విళంబ ముగా) రాగాలాపనము మొదలైనవి పాడుటలో నింకొకగాయకునివలకానేరదు. గనుక అప్పటి

ప్రభువులు పండితులు ఇతనికి చౌకముసీనువయ్యఅనిపొగడిరి. ఇతడుశరభోజిమహారాజు కాల మందును, శివాజిమహారాజుని ఆరంభకాలమందునుండెను.

దొరసామయ్య

ఇతడు ద్రవిడబ్రాహ్మణులలో నొత్తరుడు. సంగీతమందును తెనుగునందునుపండితుడు. ఇతనికీర్తనములు "సుబ్రహ్మణ్య" ముద్రతో మిగులరంజనమును సులభశైలియునుగానుండును. ఇతడు శరభోజిమహారాజుకాలమందును, శివాజిమహారాజు ప్రారంభమందును పంచనదక్షేత్రమందు వసించియుండెను.

మధ్యారుజనం ప్రతాపసింహ మహారాజు

తంజపురినేలిన అమరసింహమహారాజుకుమారులు. సంస్కృత మహారాష్ట్ర భాషా విచక్షణులు. సంగీతమందుమిగుల ప్రజ్ఞగలవారు. మృదంగవాద్యములో నతిసమర్థులు. ఈయన మహారాష్ట్రభాషలో వర్ణక్రమములు విలసిల్ల "నవరత్నమాలిక" యను రాగతాళమాలిక యొకటి స్వరచమత్కృతులతో జేసియున్నారు. ఈమహారాజు శివాజిమహారాజునకు కొన్ని సంవ త్సరములకుముందు కాలముజేసిరి.

కులశేఖర పెరుమాళ్

ఈ కిరీటపతి తిరువనంతపురం సంస్థానమును పరిపాలించిన మహారాజు. ఈ కేరళదేశాధి పతి సంస్కృత ఆంధ్ర, మహాణ, కేరళ, హిందుస్తానాద్యనేక భాషలనేర్చినసమర్థులు. సంగీతమందు విశేష ప్రతిభగలవారు. అనేకరక్తిరాగ దేశీయరాగములలో గేయకల్పనా చాతుర్యములు విలసిల్ల సంస్కృత సాహిత్యరూపములైన చౌకవర్ణములు సంఖ్యలేని కీర్తనములు "పద్మనాభ" ముద్రతో విరచించిన మహోత్కృలు. సంస్కృతమందు చంపుమొదలయిన బహుకావ్యములు రచించి యున్నా రట. తెనుగున చౌకవర్ణపదములు జేసియున్నారు. కేరళభాషయందును బహుకృతులు జేసి యున్నారు. ఈపద్మనాభదాసులు శ్రీపద్మనాభ పాదారవిందైక్యమయి రమారమి యేబదియేండ్లగు చున్నది.

వెంగు భాగవతులు

ఇతడు ద్రావిడ బ్రహ్మణులలో నొత్తరుడు. ఇతని ఊనికి తిరునెల్వేలి. తెనుగునందును, సంగీతమందును విశేష ప్రజ్ఞగలదు. ఇతనికి ప్రాచీన కీర్తనములు సంఖ్యలేక పాఠములుగలవు. రాగాలాపన పల్లవి స్వరములు లెస్సపాడును. ఇదిగాక దరు, తానవర్ణములు రచించినాడు. మహా భక్తుడైన ఇతడు డెబ్బదియేండ్లవరకు జీవించియుండి గతించిన ఆనంద సంవత్సరములో లోకాంతర మొందెను.

శేషాచల భాగవతులు

ఇతడు కొత్తకోట సంస్థాన గాయకపండితుడు. శ్యామాశాస్త్రిశిష్యుడు. గానమందతి సమర్థుడు. తెనుగున గేయరూపముగా కృతులుజేసియున్నాడు. ఈతని సహోదరులైన రామదాసులు సంగీతసాహిత్య విద్వాంసులు. తెనుగున గేయకల్పనలుచెలగ "రామ" ముద్రతో జేసిన కీర్తనములుగలవు. ఇతనికుమారుడు మాతృభూతయ్య. ఇతడు సంగీతవిద్వాంసుడు. ఇతని కుమారుడు గోపాలసామిఅయ్య. ఇతడు సంగీత లక్షణ లక్ష్యముల నెఱిగిన గొప్పగాయకోత్తముడు. ఇతడిప్పుడును కొత్తకోట సంస్థాన సంగీత విద్వాంసుడుగా నున్నాడు. ఇప్పటికాలములో సంగీతజ్ఞులు ఇతనివలె ప్రాచీనకీర్తనములుగాని, పల్లవి మార్గములుగాని, ఆయారాగజీవములుచెలగ గమకజాత్యములతో పాడేవారెవ్వరును లేరని జెప్పవచ్చును.

రామానంద యతీంద్రులు

ఈ రామానందయతులు సంస్కృత సంగీత రచనాసామర్థ్యులు గలిగినవారు. ఈయనవలన నేయబడిన గౌరీరాగ ప్రబంధమును గమనించితే యితనిపాండిత్యము స్పష్టమగును. అహోబల పండితునికి వెనకటివారని దోచుచున్నది.

నారాయణ తీర్థులు

మహాభక్తిగల యీయతీంద్రుల సంస్కృత సంగీతసాహిత్య ఫణుతులు ఈయనవలన విరచింపబడిన తరంగములచే విశదమగును. వీరు 300 సంవత్సరములకు ముందుండినవారనియు నుత్తరదేశస్థులనియు జెప్పుచున్నారు.

సదాశివబ్రహ్మము

అమరావతీ తీరమందుగల కరువూరందును, కావేరీతీరమైన నెరూరు కొడుమూడి మొదలైన పుణ్యక్షేత్రములందును 168 సంవత్సరములకు మునుపు దిగంబరులై సంచరించు జ్ఞానపరులైన సదాశివబ్రహ్మము అను మహాపురుషులు బ్రహ్మానంద పరవశులైయున్న సమయములందు గేయవాగ్రూపముగా సంస్కృత కీర్తనములనేకము జేసియున్నారు. అవి యిప్పుడును ప్రసిద్ధముగానున్నవి. ఇతనియద్భుత చరిత్రముల నేకములు గలవు. క్రీస్తుశకము 1890 అక్టోబరు నెల 20 తేదిలో కొత్తకోట సంస్థానమున బ్రహదంబా విలాసయంత్రశాలలో సదాశివబ్రహ్మము యొక్క చరిత్రము ద్రావిడవచనరూపముగా నచ్చొత్తబడియున్నది, ఆచరిత్ర పుస్తకమునుజూచితే ఈమహాపురుషుని మాహాత్మ్యము స్పష్టమగును. ఈమహాత్ముల పరమానుగ్రహమువలననే కొత్తకోట సంస్థానము రానురాను మిక్కిలి శ్రేయస్సును పొందుకొనియున్నది. ఈ సంస్థానరాజులవలన నేటికిని నెరూరిలోనున్న ఈమహాపురుషుని సమాధికి సంవత్సరోత్సవ నిత్యోత్సవపూజలు నడిపించుకొని

వచ్చుచున్నవి. ఈయన ఆజ్ఞచొప్పున ప్రతిశుక్రవారమును కన్యకలకు స్వయంపాకమును, ప్రతి సంవత్సరమును బహుద్రవ్య వ్యయముతో నవరాత్రిపూజా సంతర్పణలును ఇప్పుడును నడుచుకొని వచ్చుచున్నవి.

అక్కిళ్ స్వాములు

ఈ యతీంద్రులు రమారమి అయిదవది సంవత్సరములకు మునుపుండినవారుగా జెప్పు చున్నారు. శ్రీకృష్ణభక్తులు. వీరుచిదంబరమునకు సమీపమున కొళ్లడమను కావేరీ తీరమందు గల యొక అగ్రహారములో తన జన్మాంతర కర్మవశమున ఒడలంత వ్రీలి ఉపాధిచే కష్టపడుకొని బహు దినములుండునపుడు, ఒకనాడు తన శిష్యులజూచి ప్రాతఃకాలమందు నన్నెత్తుకొనివెడలి కొళ్లడ యేటి యిసుకదిబ్బలో విడిచి సాయంకాలమువచ్చి నన్ను జూడుడీయనిన తోడనే శిష్యులల్లే విడిచి వచ్చిరి. ఆయతీంద్రులు మనసున శ్రీకృష్ణునిధ్యానించి "తావక కరకమలే" అనుకీర్తనము కళ్యాణిరాగమున రచించిపాడి భజించుకొనియుండుచో భగవంతుని కృపచే ఎండతగ్గుకొని వచ్చు నట్లితడుయుపాధితీరిన శరీరముతో నుండునపుడు, శిష్యులువచ్చి యతీంద్రులను జూచి సంతసించి నమస్కరించి తమ యగ్రహారమునకు దోడ్కొనిపోయిరి. పిమ్మట అక్కిళ్ స్వామి తనవలన సంస్కృతమున చేయబడిన కీర్తనములచే బహుకాలము భగవంతుని భజించుకొనియుండి సిద్ధిబొందెను.

స్వయంప్రకాశయతీంద్రులు

సంస్కృత ఆంధ్రభాషలలో నతిపాండిత్యముగలవారు. సంగీతమందును అతిసమర్థులు. ఈయనచే చేయబడిన సంస్కృతకీర్తనములచే ఈతనివాగ్గేయఘనుతులు తేటయగును. ఏబది సంవత్సరములకు మునుపు మాయూరక్షేత్రములో వసించినవారు.

శివరామాశ్రములు

ఈయతీంద్రులు రామనాథపురశాఖానగరమైన లక్ష్మీపురమున వైదికలింగ బ్రాహ్మణకుల ములోజన్మించి మరుదానల్లూరిస్వాములవారి శిష్యులై భక్తిమార్గకీర్తనములు, భాగవతోత్సవ సంప్ర దాయ కీర్తనములు, అష్టపది, ద్రావిడరామాయణకీర్తనములు, సంస్కృతకావ్యములు నభ్యసించి ఇరువదేండ్లలో యతులై సకలక్షేత్రములదర్శించుకొని తిరువారూరికివచ్చి త్యాగేశ్వరునిపై గల భక్త్యాతిశయముచే యక్షేశ్వరుని ఘట్టమునవసించుకొని సంస్కృతమందును తెనుగందు ననేక కీర్తన ములుజేయునదిగాక, గాంధర్వరూపముగా "నిజభజన సుఖపద్ధతి" అనునొకపుస్తకమును రచించి చెన్నపురిలో అచ్చొత్తబడి ప్రసిద్ధపరచి తిరువారూరియందే క్రీ. శ. 1897లో సిద్ధిబొందెను. ఈ శివరామాశ్రములు డెబ్బదియేండ్లుండెను.

యువరంగుని పదములు

ఇవి తుళజామహారాజుకాలములో రసికాగ్రేసరుడై, వితరణశీలుడై, ఉడయార్పాళయ సంస్థానాధిపతియైవెలసిన యువరంగేంద్రునిమీద గేయకల్పనలతో తెనుగున ననేకవాగ్గేయకారులచే నేయబడినపదములను యువరంగునిపదములని చెప్పుచున్నారు.

పరిమళరంగడు

"పరిమళరంగ" ముద్రతో గేయకల్పనలు విలసిల్లి తెనుగున ప్రాసయమకములతో పద ములురచించిన గొప్పపండితుడు. ఈతడు చెన్నపట్టణమున కవతలిదేశస్థుడనియు, 200 సంవత్సరము లకులోపలివాడనియు చెప్పుచున్నారు.

సారంగపాణి

ఇతనిపదములు శృంగారరసముగాను, హాస్యరసముగాను పెక్కులుగలవు. హాస్యరస ప్రధానమైనపదములలో గ్రామ్యోక్తులుపెక్కులుగలిగి "వేణుగోపాల" ముద్రతోనుండును. ఇతడు 200 సంవత్సరములకులోబడు ఉత్తరదేశీయుడైన తెనుగుబ్రాహ్మణుడు.

మెరటూరు వెంకటరామశాస్త్రులు

ఇతడు శైవలింగ్యబ్రాహ్మణుడు. తంజావూరికిసమీపముననున్న మెరటూరిగ్రామ వాసస్థుడు. ఇతడు శరభోజిమహారాజు కాలమందును, శివాజిమహారాజుకాలములో కొన్నిసంవత్సర ములునుండినవాడు. ఆంధ్రభాషలో నసాధారణమైనపాండిత్యముగలవాడు. ఇతనిపదములు శైలికి రీతిగా పదసౌష్ఠవముగలిగి శృంగారరసభూయిష్ఠమయియుండును.

తెనుగుశృంగారరస పదకవులు

ఘటపల్లివారు	...	శైలాసపతిముద్ర
బొల్లపురమువారు	...	బొల్లవరము ముద్ర
జటపల్లివారు	...	జటపల్లిగోపాలముద్ర
శోభనగిరివారు	...	శోభనగిరిముద్ర
ఇనుకొండవారు	...	ఇనుకొండ విజయరామముద్ర
శివరామపురమువారు	...	శివరామపురము, రామపురముద్ర
వేణంగివారు	...	వేణంగిముద్ర
మల్లికార్జునుడు	...	మల్లికార్జునముద్ర

వీరు ఆంధ్రదేశస్థులును, శైలింగబ్రాహ్మణులును, ధర్మాధిమి 200 సంవత్సరములకు లోబడినవారుగా చెప్పుచున్నారు.

తోడి సీతారామయ్య

తోడిరాగము ఇతనిసొమ్మట. తోడిరాగమునుకుదువబెట్టి వడ్డికి రూపాయలుతీసి సెలవు జేసునట. ఇతనివద్దపాటవినుటకు నభిలాషపడినరాజులు, ప్రభువులు కుదువబెట్టిన తోడిరాగమును వడ్డితో మొదలునిచ్చి తోడిని త్రిప్పియిచ్చిపాడుమని జెప్పి సమ్మానింతురట. ఇతనిచే గేయకల్పనలు గలకొన్ని సాహిత్యములు గలవని జెప్పుచున్నారు. ఇతడు శరభోజిమహారాజు ఆరంభకాలమందుండిన వాడని జెప్పుచున్నారు.

తచ్చూరు శింగరాచార్యులు

ఇతడు ఆంధ్రవైష్ణవ బ్రాహ్మణుడు. శ్యామాశాస్త్రిలకుమారుడైన సుబ్బరాయ శాస్త్రిలశిష్యుడు. సంగీతసంస్కృతాంధ్రములలో గొప్పవిద్వాంసుడు. గేయకల్పనలు వెలయ సంస్కృతమున నితనివలననేయబడిన కీర్తనములుకొన్నిగలవు. ఫిడిల్ వాద్యములో మిక్కిలి సమర్థుడు. ఇతనిచేతను, ఫిడిల్ వాద్యములో నతిచతురుడైన తచ్చూరి చిన్నసింగరాచార్యులను తన తమ్మునిచేతను సంగ్రహముగా సంగీతలక్ష్య లక్షణములును, పెద్దలగీతవర్ణ కీర్తనపదములలో ననేక ములును ప్రకాశిలునట్లు బహుజనోపకారముగా మొట్టమొదట (1) స్వరమంజరి; (2) గాయక పారిజాతము; (3) సంగీతకళానిధి; (4) గాయకలోచనము; (5) గాయకసిద్ధాంజనములగు నీయిదు పుస్తకములనేర్పరచి అచ్చుకూర్పించి ప్రచురింపబడెను. చిన్నశింగరాచార్యులు ఇప్పు డున్నారు.

ద్రావిడవాగ్గేయకారకులు

అరుణాచలకవిరాయలు: ఇతనియునికిశియ్యాళి. ద్రావిడభాషలో పంచలక్షణములు దెలి సిన విచక్షణుడు. కంబరామాయణమును అర్థప్రసంగముజేసుటయం దతిచతురుడు. ఇతడు తుళజా మహారాజుకాలమున నుండినవాడు. శ్రీమద్రామాయణమును కథా సందర్భములువిడువక ఆయా రసములకుదగిన రాగములతో వర్ణక్రమములు వెలయఆఱుకాండములవరకు ద్రావిడకీర్తనములుగా రచించి మణలి ముద్దుకృష్ణ మొదలారిసభలో నాదుపితామహులైన రామస్వామి దీక్షితులు మొద లైన విద్వాంసులుండుచో వినిపించి కనకాభిషేకముజెంది కీర్తిబొందెను. ఇతడు సంగీత విద్యా సమర్థుడు.

ముత్తు త్తాండవరు

ఇతడుద్రావిడ భాషయందును సంగీతమందును పండితుడు. శివభక్తాగ్రేసరుడు. చిదంబర సభాపతులమీద భక్తిరసముగాను శృంగారరసముగాను అనేకపదకీర్తనములు జేసినవాడు. ఇతడు అరుణాచలకవికి మునుపటివాడని జెప్పుచున్నారు.

పాపవినాశ మొదలారు

ఇతడు సంగీతద్రావిడ భాషాపాండిత్యముగలవాడు. " పాపవినాశ " ముద్రతో నిందా స్తుతిగా బహుపదములు రచించినాడు. ఇతడు తుళజా మహారాజుకాలమందున్నవాడు.

ఘనం కృష్ణయ్య

ఇతడుబ్రాహ్మణుడు. సంగీతమందును ద్రావిడమందును ప్రజ్ఞగలవాడు. పల్లవిపాడుట యం దతిసమర్థుడు. ఇతనిపదములు శృంగారరసములును, గడుసైన వర్ణక్రమములును, ఒరిక యునుగలిగియుండును. ఇతని ఉనికిఉడయారాళయము. ఆరాజుమీద ఇతనిపదములు కానాగలవు. ఇతడు త్యాగరాజయ్య కాలముననుండినవాడు.

శంకరాభరణం నరసయ్య

శంకరాభరణరాగము ఈ విప్రునిసొమ్మే. ద్రావిడములలోగేయకల్పనలుచెలంగ ఇతని పదములు కొన్నిగలవు ఇతడు శరభోజిమహారాజు కాలముననుండినవాడు.

అనతాండవపురం బాలకృష్ణభారతి

ఈ విప్రుడుశివభక్తుడు. ద్రావిడభాషయందును సంగీతవిద్యయందును పండితుడు. రక్తి రాగదేశీయరాగములుగాక కొన్నిఅపూర్వరాగములందును గేయకల్పనాచమత్కారములు వెలయు నట్లు అనేకకీర్తనములు " గోపాలకృష్ణ "ముద్రతోజేసియున్నాడు. నందన్‌అనుభక్తచరిత్రమును, మామినాటకమును గేయరూపముగా హాస్యరసకరముగాజేసి బ్రహ్మచారివ్రతముతో డెబ్బది యేండ్లవరకుండి నేటికిపదియాఱవసంవత్సరమునకు మునుపుకైలాసవాసియాయెను.

వైద్దీశ్వరుని గుడి సుబ్బరామయ్య

ఈవిప్రుడు సంగీతద్రావిడములందును ప్రజ్ఞగలవాడు. శృంగారరసముగ్రీ " ముద్దు కొమరుని " ముద్రతోననేక పదములురచించుకొని నలువది సంవత్సరములకుముందుండెను.

వెంకటేశ్వర ఎట్టప్పమహారాజు

శకాబ్దము 1738, క్రీ. శ. 1816 మొదలు, శకాబ్దము 1761, క్రీ. శ. 1839 వరకు ఈఎట్టయపురమునేలిన వెంకటేశ్వర ఎట్టప్పమహారాజులు గవర్నెమెంటువారికి యుద్ధమందుమిగుల సహాయముజేసి పాంచాలంగురిచిసీమ, అనేకబిరుదులు, గౌరవములుపొందిన జగద్వీరరామకుమార ఎట్టప్పమహారాజులకుమారులు. ఈవెంకటేశ్వర ఎట్టప్పమహారాజులు సంస్కృతాంధ్రద్రావిడ సంగ్ర తములందు నతిసమర్థులు. వైణికోత్తములు. ఈయనవలన 30000 రూపాయలు వ్యయముజేసి ఎట్టయపురములో ఉత్తరపుతెప్పగుంటను రాతిచే గట్లుమెట్లుగట్టించినదిగాక, శకాబ్దము 1756,

క్రీ. శ. 1883లో తిరునెల్వేలి శాలివాటీశ్వరస్వామికిని కాంతిమతీదేవికినిజరిగిన అష్టబంధనములో 50,000 రూపాయలు వ్యయముజేసి బ్రాహ్మణభోజనముసేయించినారు. గళుగుమలలో శ్రీకార్తికేయులకు 20,000 రూపాయలు విలువగల అపరంజిగలసిన కర్ణాటక దంతపల్లకియు, రజతమయ వాహనములు, స్వర్ణదీపములు జేసిబెట్టినారు. ఇదిగాక ననేకధర్మములుజేసియున్నారు. ఈజగద్వీర రామవెంకటేశ్వర ఎట్టేంద్రులు ముఖారిరాగంబున '' శివగురునాథనై ''అనుద్రావిడకీర్తనమును, అనేకద్రావిడ వృత్తములును జేసియున్నారు.

జగద్వీర రామకుమార ఎట్టప్పమహారాజు

ఈమహారాజు సంస్కృత ఆంధ్రద్రావిడసంగీత విద్యాసంపన్నులును మహాధర్మశీలులునై వేంకటేశ్వర ఎట్టప్ప మహారాజులవారి జ్యేష్ఠపుత్రులు. కావ్యనాటకాలంకారాది విద్యలలో మహాసమర్థులు. షట్శాస్త్రమర్యాదదెలిసిన మహాపురుషులు. సంగీత లక్ష్యలక్షణముల బాగుగా నెఱిగిన వైణికోత్తములు. ఆంధ్రద్రావిడభాషలలో నతిచతురులు. శ్రీగణపతి మొదలయిన దేవతల విషయమై '' శ్రీకార్తికేయ '' ముద్రతో బహుమార్గికలు, బహుశ్లోకములు, అనేక రక్తిరాగ దేశీయరాగములలో గేయకల్పనలు విలసిలునట్లు బహుకీర్తనములురచించిన మహాసుకవులు. తన సభలో చతుశ్శాస్త్రపండితుడైన విద్వాన్ శ్రీరంగం కుప్పనయ్యంగారు, చతుశ్శాస్త్రపండితులును అప్పయదీక్షితుల వంశస్థులునైన తిరువాలంగాడు విశ్వేపురిదీక్షితులు, మీమాంసాదిశాస్త్రసమర్థులైన తిరుకోడికావల్ కోదండరామశాస్త్రులు, వైయాకరణపండితులైన శ్రీవిలిపుత్తూరు వీరరాఘవ తాతాచార్యులు, తార్కికశిరోమణియైన విట్లాపురం మన్నారయ్యంగారు, సంస్కృతాంధ్రములందును, కామికాద్యష్టాదశాగమములందు నతిసమర్థులైన గళుగుమల అహోబలశాస్త్రులు, తక్కిన సంస్కృతపండితులును, ఆంధ్రవైయాకరణనిపుణులైన విశాత్తికుళం కృష్ణయామాత్యులు, ఆంధ్ర ద్రావిడములలో మహాకవియైన ఆవల్ నత్తం రామలింగయ్య, ఆంధ్రపండితులైన బాలయ్య, గోపాలయ్య, ఆంధ్రకవీంద్రులగు కేశవరాజుమొదలైన భట్రాజులును, కడికైప్పులవరు, మూకుప్పులవరు, అష్టావధాని ముద్దుకుమారప్పులవరు, పరమశివప్పులవరు, నమశివాయప్పులవరు, పాండ్యప్పులవరు మొదలయిన ద్రావిడకవీంద్రులును, వాగ్గేయకారకోత్తములును, వైణికశ్రేష్ఠులునయిన బాలస్వామిదీక్షితులు, వైణికకులోత్తములయిన సుబ్బుకుట్టిఅయ్య, ఈసంస్థానమున పరంపరవైణికులును బాలస్వామిదీక్షితులవారి శిష్యులునైన వీణమీనాక్షిసుందరమయ్య, వీణలోనతి సమర్థులయి ఈసంస్థానపు సంగీతపండితులయిన వీణసుబ్బయ్య అణ్ణావి, గాయకోత్తములయిన తిరునెల్వేలి వెంకు భాగవతులు, మధురరామయ్యగాయకశ్రేష్ఠులు, ముద్దుస్వామిదీక్షితులవారి శిష్యులైన తేవూరు సుబ్రహ్మణ్యయ్య మొదలయినగాయక శిఖామణులును వెలయగా ప్రతిదినంబులందును వారి వారి విద్యాప్రసంగంబుల తారతమ్యంబులెఱింగి తగిన సమ్మానములనిచ్చి వారివారియోగ్యతకుదగిన జీతములనేర్పఱచినదిగాక వారివారి కుటుంబంబులనడుచు ప్రస్తుతవిశేషములకుదగినట్లిచ్చి గౌర

వంబుగ నాదరించుకొనియుండెను. ఇదిగాక గృధ్రాద్రి శ్రీకార్తికేయాలయ జీర్ణోద్ధారణమును, స్వర్ణకలశములువెలయ విమానములును, రజతమచుబులగు షోడశోపచారదీపంబులు, బహు వాహనాదులను, లక్షవరహాలు విలువగల రత్నఖచిత కిరీటకుండలములును, నవరత్నాభరణ ముక్తా హారంబులు మొదలైన అనేకాభరణంబులును, పూర్వమందున్న గ్రామములుగాక విశేషపూజానై వేద్యోత్సవాద్యుపచారాదులకై బహుగ్రామములు సర్వమాన్యంబులుగ నేర్పఱచినారు. ఎట్టయ పురిలోనున్న శివాలయవిష్ణ్వాలయ జీర్ణోద్ధారణంబులును, స్వర్ణకలశ విమానములును, ఉత్సవములు నడిచివచ్చుటకై పూర్వమందున్న గ్రామములకంటెనధిక గ్రామములును. సర్వమాన్యములుగా విడిచినది యిప్పుడును నడుచుకొనియున్నది. ఈమహారాజు తనసొంతమున రమారమి 25,000 రూపాయలువెచ్చము జేసి గంగకొండాన్ చిత్రానదియందును, కయత్తారుపాళనదియందును, జనోప కారముగా వంతెనలు గట్టించిరి. ఈఎట్టయపురిలో సకలవీధులందును బురుదబడక గులకరాళ్లువేసి ఘట్టించి చెట్లుబెట్టించి తటాకములందు రాళ్ల మెట్లుగట్లు గట్టించి అర్థులకుముంగొంగుపసిండియై వెలింగెను. ఇటువంటి పుణ్యశ్లోకుడు ఈరాజవంశములో మునుపుగలిగియుండరని నిశ్చయముగా జెప్పవచ్చును. ఈమహారాజునకవతల ఇతని మొదటి సహోదరులైన

జగద్వీర రామవెంకటేశ్వర ఎట్టప్పమహారాజు

ఈజగద్వీరరామ వెంకటేశ్వర ఎట్టేంద్రమహారాజు పట్టాభిషిక్తులై రాజ్యమేలెను. వీరు ద్రావిడభాషలో నతిసమర్థులు. ఇతరభాషలనెఱిగినవారు. సంగీతవిద్యాపారంగతులు. వీణ, స్వరపత్తు, సితార్, జలతరంగ మృదంగ ఘటవాద్యముల నతిచమత్కారకల్పనలు వెలయవాయించివినిపించును. గానమున రెండవనారుదులో అనిజెప్పునట్లు రాగాలాపన, మధ్యమకాలపల్లవి మొదలైనవి పాడుచై నది. బహుకల్పనాచాతుర్యములు విలసిల్ల ఆణిముత్తెముల నెత్తివిసరునట్లు మిక్కిలి శ్రావ్యముగా నుండును. ఏవేళను గానరసమనుభవించుకొని యుండుటయుగాక వేదాంతవిచారణతో బ్రహ్మ ధ్యానపరులై జ్ఞానమూర్తియెబరగును. తనకులపురోహితులను, వైయాకరణపండితులును, చతు ర్విధకవిత్వాతిశయవైభవముగలవారును వల్లీపరిణయచంపు ప్రబంధంబురచించి "కవికేసరి"యను బిరుదువహించిన సామిదీక్షితులకు 7000 రూపాయలు వెచ్చము జేసి శకాబ్దము 1778, క్రీ.శ. 1856 ఆనందసంవత్సరవైశాఖమున సోమయాగము జేయించిబెట్టిరి. తన అన్నవలెనే సకలవిద్వాంసుల నాదరించుకొని ధర్మపరిపాలనము జేసుకొని యాచకులకు తనభుజాదండము కల్పశాఖియై చెలగకీర్తి జెందెను. ఈజగద్వీరరామవెంకటేశ్వర ఎట్టప్పమహారాజు రుద్రప్రియరాగమున "మురుగాఉనై నంబినేనయ్యా" అనుద్రావిడభాషలో నొకకీర్తనమును, స్వరజతులునురచించెను. కడపట నిర్వికల్ప సమాధిజెంది పరంజ్యోతితోనై క్యమొందెను. తరువాత ఇతని సహోదరులైన

ముద్దుస్వామి ఎట్టప్పమహారాజు

ఈముద్దుస్వామి ఎట్టప్పమహారాజు పట్టాభిషిక్తులై గాన విద్యాలోలులై రసభావాభినయ జ్ఞానవివేకచతురులై పరంపరగావచ్చుపండితుల నాదరించువారై దేశాంతరముననుండి వచ్చుచుండు పండితులకును అర్థులకును చింతామణియై ప్రకాశించి ఐరావతమే సాక్షాత్కరించి దివినుండి భువికి వచ్చేనోయనిజనులెంచునట్లు గృధ్రాద్రి శ్రీకార్తికేయ స్వాములకు రమారమి 10,000 రూపాయల లో రజతగజవాహనము, 10,000 రూపాయలలో మహారథమును జేయించిసమర్పించి ఖ్యాతి జెందెను. ఈమహారాజుకుమారులిద్దరు. వీరిలోజ్యేష్ఠులైన

రాజ జగద్వీర రామకుమార ఎట్టప్పమహారాజు

ఈ రాజ జగద్వీర రామకుమార ఎట్టప్పమహారాజు పట్టాభిషిక్తులై రాచరికముజేసెను. వీరు హూణ ఆంధ్రద్రావిడభాష లోనతిసమర్థులు. చట్టములను న్యాయశాస్త్రములెఱిగిన వివేక ధుర్యులు. తన ఆస్థానమందున్న పరంపరాగత సకలపండితులను బోషించినవాడు. శ్రీమహాభారత మందు బద్ధస్పృహులు. కవిత్రయమువారిచే తెనుంగింపబడిన ఆంధ్రమహాభారతము నీమహారాజు అనుమతివలన వచనరూపముగా నాచే ద్రవిడీకరించబడి అచ్చొత్తబడినది. శ్రీకాంచీకామకోటి పీఠాధిపతులగు జగద్గురు శ్రీశంకరాచార్యులస్వాములు దక్షిణదేశపుణ్యక్షేత్రయాత్రగా వెడలిన సమయమందు ఈమహారాజుయొక్క భక్త్యాతిశయమువలన నిచటికేతెంచిన జగద్గురువులవారికి రమారమి 10,000 రూపాయలు పాదపూజజేసి సమర్పించి ఆరాధించిరి. కొన్నిసంవత్సరములకు పిమ్మట ఈమహారాజుకుమారులైన

రాజ జగద్వీర రామవెంకటేశ్వర ఎట్టప్పమహారాజు

ఈరాజజగద్వీర రామవెంకటేశ్వర ఎట్టప్పమహారాజు శకాబ్దము 1821, క్రీ. శ. 1899 వికారివత్సరమార్గశిరమాసజ్యేష్ఠానక్షత్రమందు పట్టాభిషిక్తులైరి. ఈమహారాజు హూణాంధ్ర ద్రావిడ భాషాసమర్థులును, వీణావాదనతత్పరులును, శ్రీకార్తికేయ చరణాసక్తచిత్తులును, ఆశ్రితవిద్వజ్జన పోషకులును, మహాశాంత గుణసంపన్నులునై మనునీతిదప్పక రాజ్యమేలుచున్నసమయములో గృధ్రాద్రికార్తికేయుల ఉత్సవమూర్తికి రమారమి 12,000 రూపాయలలో స్వర్ణకవచమును, 10,000 రూపాయలలో రజతమయమై లాసవాహనమును చేయించిసమర్పించినదిగాక ద్రావిడ భాషలో ఖమాజురాగమునందు "మురుగాతరుగిలయా" అనియు, భైరవిరాగమందు "వావా వానీవల్లిమణాలా" అనియు రెండుకీర్తనములుజేసియున్నారు. రమారమి క్రీ. శ. 1885 సంవ త్సరముమొదలుకొని హిందూసంగీతమును ఒకభాషవలె సంగీతజ్ఞులు జూచినమాత్రమున నెఱిగి పాడునట్లు సేయవలెనను అభిప్రాయముతో చిన్నసామిమొదలారు M A. బాలాజీపేట కృష్ణ భాగవతులవద్ద త్యాగరాజయ్యయొక్క 800 కీర్తనములు తానే నొట్టేషనులోవ్రాసి 40 కీర్తన

ములు వరకు స్టాఫ్‌నొట్టేషన్‌లో నచ్చొత్తించినదిగాక కొన్నిచిల్లర కీర్తనములు వారువారుజెప్పిన లక్షణములును ద్రవ్యము వ్యయముజేసియచ్చొత్తించెను. తరువాతనన్నుదెలిసి రప్పించి వెంకటముఖి సంప్రదాయమునగల రాగాంగోపాంగ భాషాంగగీతములును, దీక్షితులవారి కీర్తనములును స్టాఫ్‌నొట్లేషన్‌లోవ్రాసి అచ్చొత్తించవలెనని జెప్పెను. గమకస్వరూపములుదెలియక కీర్తనములు మొదలైనవి యెటులపాడనగును అన్నదిమొదలు నాలుగుసంవత్సరములవరకు నావలన గమకస్వరూపములును లక్ష్యలక్షణములతో లెస్సగాదెలుసుకొని గమకములకు గుఱుతులేర్పఅచి పోయింపుచో నతనికి రాజవిద్వరమును నేత్రోపాధియుగలిగెను. అపుడు నేనెట్టయపురమునకు వచ్చినపిమ్మట కొన్నిదినములలో చిన్నసామిమొదలారిచటికివచ్చి మహారాజునుగని నేనెత్తినపనిని తెనుగుభాషలోనైన పూర్తిసేయింపవలెననికోరినదిగాక ఈమహారాజుల పినతండ్రియును, ద్రావిడ భాషాపంచలక్షణములును పంచకావ్యములునెటిగిన మహా సమర్థులును, సంగీతసాహిత్యరసికులును, దీనజనులకును, ఆశ్రితజనులకును పెన్నిధియునుగా విలసిలుకొనియున్న పిన్నమహారాజయిన వెంకటేశ్వర ఎట్టపాండ్యులగని తనకోరికనుజెప్పివేడుకొనెను పిన్నమహారాజుగారు మహారాజు సముఖమున దెలియజేసినతోడనే తెలుగుఅచ్చక్షరములు రప్పించి ఈ "సంగీతసంప్రదాయప్రదర్శిని"ని అచ్చొత్తమని ఉత్తరవిచ్చినది మొదలు ఈపుస్తకము పూర్తియయ్యేవరకు రమారమి 10,000 రూపాయలకుపై వెచ్చముకావచ్చును. ఇన్నూటయేబది సంవత్సరములమొదలు నేటివరకుగలిగిన వాగ్గేయకారకుల సంగీతసాహిత్యగేయ ఘణుతులునశింపక ఆచంద్రతారార్కముగా భాషలవలె ప్రకాశిలునట్లును, ఇకమీదగలుగు వాగ్గేయకారకులు తమ సంగీతసాహిత్యగేయఘణతులను ఈపుస్తకమువలెనే చూచినమాత్రమునఅభిజ్ఞులు దెలుసుకొనునట్లేర్పఅచగల మార్గమును స్థాపించిన పుణ్యశ్లోకులైన ఈమహారాజును ఈసంగీతసంప్రదాయప్రదర్శినినిజూచిన సకలపండితులును మెచ్చుకొనియాడి పుత్రపౌత్ర దీర్ఘాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి గలుగవలెనని ఆశీర్వదింతురుగాక!

ఈరాజ జగద్వీరరామవెంకటేశ్వర ఎట్టప్పమహారాజులు యీ సంస్థానపుస్కూలును అభివృద్ధికి కొంచుకొనిరావలెనని యెంచియుండునప్పుడు ఇండ్యా (India) చక్రవర్తియొక్క ఏడవ ఎడ్వర్డు (Edward VII) పట్టాభిషేకమును కొనియాడవలసి ఢిల్లీ దరుబారునకురావలెనని గవర్నమెంటువారివద్దనుండి ఆహ్వానపత్రికవచ్చినది. తోడనేనెడలి 1903 సంవత్సరము జనవరినెల 1వతేది జరిగిన ఉత్సవమునకు మహారాజులు డిల్లీకియేగియున్న సమయమందు, వారిఆజ్ఞచొప్పున నిచ్చట ఎట్టయపురమందును రాజవర్గస్థులు చక్రవర్తిపట్టాభిషేకదినమును గొనియాడి ఆపట్టాభిషేక జ్ఞాపకము శాశ్వతముగానుండుకొఅకు స్కూలునుపూర్తిసేయుటకై మెట్రికులేషన్ క్లాసు నేర్పఅచిఅభివృద్ధిజేసిరి. స్కూలుయొక్క సౌధమునకుముందటి పందిలియందుగతించిన విక్టోరియా మహారాణియొక్కపేరిమి యొల్లప్పుడును జ్ఞాపకముండుటకయి. (Victoria Memorial Athenaeum) అను సభయేర్పఅుపబడియున్నది. తరువాత చక్రవర్తి యొక్క పట్టాభిషేక దరుబారు

కేగియుండిన జ్ఞాపకముండుటకొఱకు స్కూలుయొక్క పెద్దహాలునకు పట్టాభిషేకహాల్ (Coronation Hall) అనినామకరణముచబడెను. దానియందు చక్రవర్తి చక్రవర్తిని, ఇతర చక్రవర్తులు వీరిపటములనుంచి అలంకరింపబడినది అహోలందే చదువువారికి నుపయోగపడునట్లు నొకపుస్తకశాల నుంచబడియున్నది. దానికి ఎడ్వర్డుహాల్ (Edward VII Alexandra Library) అనిపేరు. యంత్రములు పాఠముచెప్పిపెట్టుటకు తగినసామగ్రులును పూర్తియైనవెనుక మహారాజులవారి వుత్తరువు చొప్పున రికగ్నిషన్ (Recognition)కు అప్లికేషన్ జేసిన తోడనే గవర్నమెంటువారు సంతోష మొంది మొదటిసారియందే పర్మనెంటుసెక్షన్‌లో జేర్చుకొని స్కూలునొప్పుగొనిరి. ఈవర్షమందే 10 బాలకులు మెట్రికులేషనుకును, 16 బాలకులు లోయర్ శెకండరీపరీక్షకును పోయియున్నారు. ఇదిగాక నిచ్చటి సత్రమందు పైజెప్పిన స్కూలులోచదువుటకై లేమిగలఅనేకబాలులకు భోజనము మొదలైన సౌకర్యములుజేయించి ధర్మమునడిపించుచున్నారు. ఇదిగాక అనేకవిధములుగా నభివృద్ధిజేయవలెనని అభిప్రాయముతో క్రికట్టు, టెన్నిస్, ఫుడ్‌బాల్ (Cricket, Tennis, Football) మొదలైన ఆంగ్లేయక్రీడలాడుటకై యీస్కూలుయొక్క ఉత్తరపు భాగములోగల కోవిల్పట్టికే గుమార్గమువరకు గల నేలలను స్కూలుతోజేర్చి ఆనేలలందే తక్కినచోటులనుండివచ్చెడు బాలురకు సౌకర్యముగానుండిచదువుటకును, సాపాడుబస (Hostel accommodation) యని అమర్చుటకు నేర్పాటుజేసుకొనియున్నారు. ఇవి మొదలైన కారణములవలన రాగరాగ స్కూలభివృద్ధికివచ్చి అనేకవిధములైన ఖ్యాతులు మహారాజులవారికి యెచ్చోటను వ్యాపించుటకు సందేహమేలేదు. ఇటులజేయుటకై మొదటనుంచియే యీజిల్లాలో మిక్కిలిప్రసిద్ధిజెందిన(Rev. C.A. Margoschis) దొరగారికి జాబువాసి తెగనిప్రయత్నము, ధైర్యము, సత్యవచనము, శాంతముమొదలైన సద్గుణములతో 20 సంవత్సరములు హైస్కూల్‌కాలేజిమొదలైనతావుల నభివృద్ధిజేసుకొనివచ్చిన మహారాజరాజశ్రీ S. రామకృష్ణయ్య B. A. L. T. యనువారిని పంపవలెనని అడిగినతోడనే ఆదొరగారికి ప్రేమాస్పదులుగా నుండిన ఈతనిపంపెను. ఈయన తగినప్రయత్నమెత్తి అభివృద్ధికి గొంచువచ్చుటకు ఏర్పాటుచేసుకొనియున్నారు. మహారాజులు వేదశాస్త్రపాఠశాలలు నేర్పఱచియున్నారు.

సుబ్బరామ దీక్షితులు

బాలసుబ్రహ్మణ్యశర్మమునుజెందిన నేను ముద్దుస్వామిదీక్షితుల కనిష్టసహోదరులైన బాలస్వామిదీక్షితులపుత్రుడు. బాలస్వామిదీక్షితుల పిన్నకూతురు అన్నపూర్ణియమ్మ, ఆమెవెనిమిటి భారద్వాజగోత్రులును ద్రాహ్యాయన సూత్రులునైన శివరామయ్య. అతనికి మొదటికుమారులై

జనించిన రామస్వామి అయ్యన్* గానమందును వీణయందును అతిసమర్థులై బహురాజ సమ్మానములంది 45వ వయసున పరగతి జెందెను. నేనుళకాబ్దము 1761, క్రీ. శ. 1839 విళంబిసంవత్సర తులారవి హస్తానక్షత్రమున రెండవపుత్రుడై తిరువారూరినిజనించితి. బాలస్వామిదీక్షితులునను ఐదేండ్లలో ఎట్టయపురమునకు దోడ్కొనివచ్చిసంస్కృతాంధ్రములను సంగీతమునునేర్పించుకొని యుండుచో జ్యోతిశ్శాస్త్రములందలి సమర్థులైన జగద్వీరరామకుమార ఎట్టప్పమహారాజు జ్యోతిశ్శాస్త్రజ్ఞులరావించి నాజాతకమునుజూచి బాలస్వామిదీక్షితులగని "మీముగ్గురికిని ఈజాతకుడే పుత్రుడు. వీనిస్వీకరించుకొనుడు, దీక్షితులవలెప్రఖ్యాతివంతుడై యుండును." అని ఉత్తరవిచ్చిన ప్రకారమే నామాతామహులైన బాలస్వామి దీక్షితులు ప్లవంగసంవత్సర మకరరవిలో నన్నుస్వీకరించి బ్రహ్మోపదేశమును, శ్రీవిద్యోపదేశమును జేసిబెట్టెను. కావ్యనాటకాలంకారములును, మనుచరిత్ర, వసుచరిత్రాది మహాకావ్యములును, వ్యాకరణ ఛందస్సులును సంస్కృతాంధ్ర పండితులైన విళాత్తికొళం కృష్ణయామాత్యునివలన దెలుసుకొంటిని. నాతండ్రిగారివద్ద వీణనభ్యసించినదిగాక సంగీత లక్ష్యలక్షణ మర్మములు వివరముగాదెలుసుకొంటిని. పదియేడవవయసున శ్రీకార్తికేయుల మీద దరుబార్ రాగము అటతాళములో ఒకతానవర్ణము రచించి సంగీతవిద్యాపారంగతులైన జగద్వీరరామవెంకటేశ్వర ఎట్టప్పమహారాజుల సముఖమున వినిపించితి. సభలోసున్నకొందఱు ఈతని ప్రసిద్ధికై ఈవర్ణమును ఇతని తండ్రిగారే రచించియిచ్చియుండవచ్చును. అని జెప్పిన వెనుక ఒకనాడు మహారాజునన్ను బిలిపించి "ఇదిగో, స్వారివెళ్లెద. ఒక ఘంటలోవత్తును. ఇచటనేయుండి యమునారాగమందు ఒక జతిస్వగము నేయుటలో స్వరరూపముగా పల్లవి అనుపల్లవి పిమ్మట ధైవతము ఎడుపుగల స్వరము నవతలిస్వరములో క్రమముగా మొదటిది, రెండవది, మూడవది, మూడవది, రెండవది, మొదటిది యునైనకాలములతో కడపటముక్తాయినమర్చవలెను." అని జెప్పి కావలిబెట్టిస్వారిబోయిరి. పెద్దలయనుగ్రహాముచలన మహారాజు సవారి వచ్చుటకొకఘడియకు మునుపే జతిస్వరమునుజూచి వ్రాసి మహారాజువచ్చినతోడనే సభలోవినిపించితి. సంతసిల్లి నన్ను బిలుచుకొని మాయింటికివేంచేసి నాతండ్రిగారినిగని "అయ్యా! యమునారాగములో నొకజతి స్వరమువినవలెను" అని నన్నుగనిపాడుమని జెప్పినతోడనే నేనుపాడిన జతిస్వరమునువిని నాతండ్రి గారు నారచనగానెంచి మహారాజుయొక్క సభావిశేషమేయని తెలియజేసెను. మహారాజువారు జోడుసాల్వలును పదిపవునులును సమ్మానము జేసిరి. కొన్ని సంవత్సరములకుపైన ముద్దుస్వామి జగద్వీరరామఎట్టప్ప మహారాజు తనపేరిట నృత్యోపయోగకరమైన ఆనందభైరవి సురటిరాగములందు చౌకవర్ణములును, తొమ్మిదిరాగములుగల ఒకరాగమాలికయును జేయవలెనని ఉత్తరవిచ్చి

---

* ఈరామస్వామిఅయ్యకు, వీణచిన్నసామి, ఈసంస్థానం మహారాజా హైస్కూల్ త్రితియోపాధ్యాయుడును గానవిద్వాంసుడును అయిన వెంకట్రాముడు F. A, అని ఇద్దరు కుమారులున్నారు.

నట్లే రచించి వినిపించి సమ్మానములనందితి. రామక్రియరాగములో నొకతానవర్ణమును, శంకరాభరణములో శంకరాచార్యమను నొకకీర్తనమును రచించికుంభఘోణం జగద్గురువులదర్శించి, ఆసభలోవచ్చియుండిన వీణసుబ్బుకుట్టిఅయ్య, తిరుమలరాజన్ పట్టణం రాముడుభాగవతులు, తిరుక్కడయూరు భారతి మొదలయిన సంగీతవిద్వాంసులును,చతుశ్శాస్త్రవేత్తలైన పండితులునువినునట్లువినిపించితి. తరువాత నిదివరకు నాచేరచింపబడిన అనేకచౌకవర్ణ తానవర్ణకీర్తన రాగమాలిక రాగసంచారులను ఈ పుస్తకమున కనుగొనవచ్చును. A. M. చిన్నసామిమొదలారు M. A., సంగీతమును ఒకభాషవలెనేర్పఅచవలెనను అభిప్రాయముతో ''ప్రాచీనగానము'' అనునొక పుస్తకమును ఇంగ్లీషునొట్టేషన్‌లో 1895 సంవత్సరముప్రారంభించిఅచ్చొత్తించుకొనియున్నపుడు, నన్ను దెలిసిరప్పించి తానెత్తినపనినిచాలించుకొని మూడుసంవత్సరములదాక గమకవిషయములను, వెంకటముఖి సంప్రదాయముల నెఱిగికొనెను. అవతల ఎట్టయపురమునకువచ్చి మహారాజున్నుగని గమకముల గుఱుతులు, తాళకాలప్రమాణగుఱుతులు, ఇవిమొదలైనవానితోనే తెనుగందు సంస్థానపు విద్వాంసులసీ ముద్రాక్షరశాలలో ముద్రింపించవలెననియు, వెంకటముఖి సంప్రదాయమైన లక్ష్యలక్షణముల మఱుగించకఅచ్చుకునిచ్చి ఈసంగీతసంప్రదాయప్రదర్శినిని పూర్తిజేయునట్లుసుబ్బరామదీక్షితులకు నుత్తరువునేయవలెననియు ప్రార్థించినట్లే మహారాజువారు నాకుత్తరవిచ్చిన ప్రకారమే 1901 సంవత్సరము డిశెంబరునెల 21వతేదీప్రారంభించి పూర్వవాగ్గేయకారకుల చరిత్రము దాక పూర్తియైనదిగాక, ఈపుస్తకములో వెలయుగమక తాళముల గుఱుతులవివరములకు ఆధారమైన సంగీతలక్షణ సంగ్రహముయొక్కపని 1903సం॥ డిశెంబరునెల 17వతేది మొదలు జరుగుచున్నది. నాకు సంగీతవిద్యలో నేర్పరియైన ముద్దుస్వామియని ఒక కుమారుడున్నాడు.

సదాశివరావు

ఇతడు మహారాష్ట్రిబ్రాహ్మణుడు. ఇతనిఉనికి మహిసూరిసంస్థానము సంగీతసంస్కృతాంధ్రములలోపండితుడు. ఇతనిచేసేయబడిన అనేకకీర్తన వర్ణతిల్లానాలు ప్రసిద్ధిగనున్నవి. ఇతడు 20 సంవత్సరములకుమునుపుండెను.

పట్టణం సుబ్రహ్మణ్యయ్య

ఈద్రావిడ బ్రాహ్మణుని ఉనికి పంచనదము. సంగీతాంధ్రములలో విచక్షణుడు. ఇతడు తెనుగునజేసిన కీర్తనములనేకములున్నవి. ఈయన 5 సంవత్సరములకు మునుపుగతించెను.

వెంకటేశ్వర శాస్త్రిలు

ఇతడు సంగీతసంస్కృతాంధ్రములలో పండితుడు. వైణికుడు. ఈయన క్రీ శ. 1882లో సంగీతస్వయంబోధిని అనునొక పుస్తకము తెనుగున అచ్చొత్తిప్రకటీకరించెను. ఇతనిచే సేయబడిన సంస్కృత కీర్తనములు కొన్నిగలవు. ఈయన 7 సంవత్సరములకు మునుపుగతించెను.

గర్భపురివారు, ధర్మపురివారు

వీరలు "గర్భపురి" "ధర్మపురి" ముద్రలతో తెనుగులో శృంగారరసప్రధానములుగా అనేక జావళులు జేసియున్నారు. వీరుగతించి స్వల్పకాలముండును.

రావుబహదూరు C. నాగోజిరావు. B. A., F. M. U.

ఈయన మహారాష్ట్ర బ్రాహ్మణులు, ఆంగ్లేయభాషా విచక్షణులు. ఇదిగాకఅనేక భాషలందును సంగీతమందు నతిసమర్థులు. ఈయన (Inspector of Schools, Southern Circle.) వీరు వర్ణక్రమములతో ద్రావిడభాషలోనొక సంగీత పుస్తకమురచించి క్రీ. శ. 1900లో అచ్చుగూర్చించి ప్రకటీకరించియున్నారు.

ఈరాయలవారి ప్రేరణచే, కొన్నిసంవత్సరములకు మునుపు సంగీతలక్షణ లక్ష్యము లెఱిగిన గాయకోత్తములై యశముజెందియుండిన మహావైద్యనాథయ్య శిష్యుడును, గానవిద్యా సమర్థుడునుగానుండు పళమాన హరిస్వామినాథయ్యగారిపలన రాగవిబోధిని అను పుస్తకము ద్రావిడభాషలో సేయబడి రాయలవారిచే క్రీ. శ. 1901లో అచ్చొత్తించి ప్రకటీకరింపబడియున్నది.

సంగీతలక్షణ ప్రాచీనపద్ధతి

శ్లో. బ్రహ్మగ్రంథిజ మారుతానుగతినా చిత్తేనహృత్పంకజే,
నూరీణా మనురంజకః శ్రుతిపదం యోయం స్వయంరాజతే,
యస్మా ద్గ్రామ విభాగ వర్ణరచనాలంకార జాతిక్రమో,
వందే నాదతనుం తముద్దుర జగద్గీతం ముదే శంకరం.

శ్లో. సదాశివ శ్శివాబ్రహ్మ భరతః కశ్యపోమునిః
మతంగో యాష్టికో దుర్గాశక్తిః శార్దూల కోహలౌ,
విశాఖిలో దన్తిలశ్చ కంబలోశ్వతర స్తథా
వాయుర్విశ్వావసూ రంభార్జున నారద తుంబరాః
ఆంజనేయో మాతృగుప్తో రావణో నందికేశ్వరః
స్వాతిర్గుణో బిందురాజః తేత్రరాజశ్చ రాహలః
రుద్రటో నాన్యభూపాలో భోజభూవల్లభ స్తథా
పరమర్ది చ సోమేశో జగదేక మహీపతిః
వ్యాఖ్యాతారో భారతీయే లోల్లటోద్భట శంకుకాః
భద్రాభినవ గుప్తశ్చ శ్రీ మత్కీర్తిధరోపరః
అన్యేచ బహవః పూర్వే యే సంగీత విశారదాః,

ఈ శ్లోకంబుల గనియున్న సదాశివ భవాన్యాదులు సంగీత శాస్త్రకర్తలైన పూర్వాచార్యులనియు, వీరుగాక ఇతరులనేకులు గలరనియు సంగీతరత్నాకరమున జెప్పబడియున్నది.

శ్లో. నాదోపాసన యాదేవా బ్రహ్మావిష్ణుమహేశ్వరాః,
భవన్త్యుపాసితా సూనం యస్మాదేతే తదాత్మకాః.

నాదబ్రహ్మ స్వరూపులైన బ్రహ్మావిష్ణుమహేశ్వరులు నాదోపాసనవల్ల నిశ్చయముగా ఉపాసితులగుచున్నారు.

1. శ్లో. నాదేనవ్యజ్యతేవర్ణ ఃపదం వర్ణాత్పదాద్వచః,
వచసో వ్యవహారోయం నాదాధీనమతోజగత్.

నాదమువలన అక్షరమును, అక్షరమునుండి శబ్దములును, శబ్దమునుండి వ్యవహారమును కలిగెను గనుక లోకములన్నియు నాదస్వరూపముగా నున్నవని శార్ఙ్గదేవులు మొదలైన పండితులు జెప్పుచున్నారు. ఇప్పటి వాడుకలోగల సంగీతవిద్యను పలుకదొడగుటకు మునుపు ప్రాచీన

కాలమందుండిన సంగీతరీతిని గుఱించి లక్షణసంగ్రహముతో జెప్పని విషయములందు కొన్నిటిని సంగ్రహించి జెప్పుచున్నాము. మనుష్యుల శరీరమునుండి కలిగెడినాదము హృదయ కంఠ శిర స్సుల మంద్రమధ్యతారములను మూడు స్థాయిలయందు పెరిగి బయలువెడలును. ఆనాదము ఒక్కొక్క స్థాయియందును ఇరువదిరెండు శ్రుతులుగా భాగింపబడి ఆశ్రుతి సమూహములచే షడ్జ ఋషభ గాంధార మధ్యమ పంచమ ధైవత నిషాదములను ఏడు శుద్ధ స్వరములు కలుగు చున్నవి. వీని సంకేతాక్షరములు స, రి, గ, మ, ప, ధ, ని అనియు, ఈస్వరములకు క్రమముగా 4, 3, 2, 4. 4, 3, 2, శ్రుతులనియు, ఇవియే శుద్ధ (ప్రకృతి) స్వరములనియు జెప్పబడి యున్నది.

2. వికృత స్వరములు: శార్ఙ్గదేవులమతము. ఒక్కొక్కస్వరమును ఏశ్రుతులనుండి కలుగుచున్నదో ఆశ్రుతి ఆస్వరమునకు నియతశ్రుతియని జెప్పబడును. (1) ఒక శుద్ధ స్వరము తన నియతశ్రుతి యందుండునపుడు దానికేర్పడిన శ్రుతులు తగ్గినను కూడినను అది వికృతస్వర మని జెప్పబడును. ఉదాహరణము: (1) శుద్ధషడ్జము తనకేర్పడిన నాలుగు శ్రుతులలో రెండు శ్రుతిని తన రెండవశ్రుతియందు బుట్టెడు కాకలినిషాదమునకిచ్చి తాను రెండు శ్రుతితో తన నియతి శ్రుతియందుండియు శ్రుతి తగ్గినందువలన అచ్యుతషడ్జము అను వికృతస్వరమగుచున్నది. (2) శుద్ధ ఋషభము తన నియత శ్రుతిస్థానముననుండియు షడ్జము తన మూడవ శ్రుతియందు చ్యుతషడ్జమైనపుడు ఆషడ్జముయొక్క నాలుగవ శ్రుతినిగైకొని చతుశ్రుతి ఋషభము అను వికృత స్వరమగుచున్నది. (2) ఒక శుద్ధ స్వరము తన నియత శ్రుతిని విడిచి వేఱొక శ్రుతి యందు దోచినట్టయిన అదియును వికృత స్వరమేయగును. ఉదాహరణము: చ్యుతషడ్జము తన యొక్క నియతశ్రుతిని విడిచి మూడవశ్రుతిలో దోచినప్పుడు షడ్జము అనెడి నామమును వహించి యుండియు చ్యుతషడ్జము అనెడి వికృతస్వరమగుచున్నది. ఈవిధముకలుగు వికృత స్వరములు పండ్రెండు. అవి ఏవియనిన? (1) కైశికినిషాదము; (2) కాకలినిషాదము; (3) చ్యుతషడ్జము; (4) అచ్యుతషడ్జము; (5) చతుశ్రుతి ఋషభము; (6) సాధారణగాంధారము; (7) అంతర గాంధారము; (8) చ్యుతమధ్యమము; (9) అచ్యుత మధ్యమము; (10) త్రిశ్రుతిపంచమము; (11) కైశికి పంచమము; (12) చతుశ్రుతి ధైవతము. ఇట్లు ఏడుశుద్ధస్వరములును, పదిరెండు వికృతస్వరములును ఇరువదిరెండు శ్రుతులలో పదునాలుగు శ్రుతిస్థానములనుండి కలుగుచున్నవి.

3 సోమనాథులమతము: శుద్ధ స్వరములు ఏడు, వికృతి స్వరములు ఏడు. ఈ పదు నాలుగు స్వరములును పదునాలుగు స్థానములనుండి కలుగుచున్నవి. ఇతడు శార్ఙ్గదేవుల మతమునగల అచ్యుతషడ్జము, చతుశ్రుతిఋషభము, అచ్యుత మధ్యమము, కైశికి పంచమము, చతుశ్రుతి ధైవ తములైన ఐదు వికృతిస్వరములను తోసి చ్యుతషడ్జమును మృదుషడ్జమనియు, చ్యుతమధ్యమమును మృదుమధ్యమమనియు, త్రిశ్రుతిపంచమమును మృదుపంచమమనియు, వేఱువేరులిచ్చి జెప్పి యున్నాడు. ఈ రెండుమతముల శుద్ధ (ప్రకృతి) వికృతిస్వరములు ఏ ఏ శ్రుతులందు కలుగు చున్నవి అనుటయును, వాని పేళ్ళును క్రింద కనపింపబడిన శ్రుతిపథకమునజూడుడు.

శార్ఙ్గదేవుల మతము			సోమనాథుల మతము	
వికృతి స్వరములను శ్రుతి సంఖ్యలను, వాటి			శ్రుతి స్వరములను, వాటి	వికృతి స్వరములను శ్రుతి సంఖ్యలను, వాటి
ధైవతము (4)		1		కైశికీ నిషాదము (3)
కాకలీ నిషాదము (4)		2		కాకలీ నిషాదము (4)
చ్యుత షడ్జము (2)		3		మృదుషడ్జము (2)
అచ్యుత షడ్జము (2)	స 4	4		
		5		
		6		
చతుశ్రుతి ఋషభము (4)	రి 3	7		
		8		
	గ 2	9		
సాధారణగాంధారము (3)		10		
అంతరగాంధారము (4)		11		
చ్యుతమధ్యమము (2)		12		
అచ్యుతమధ్యమము (2)	మ 4	13		
		14		
		15		
త్రిశ్రుతి పంచమము (3)		16		మృదుపంచమము (3)
కైశికీ పంచమము (4)	ప 4	17		
		18		
		19		
చతుశ్రుతిధైవతము (4)	ధ 3	20		
		21		
	ని 2	22		

(3) ఇప్పటి వాడుకలోనుండు శుద్ధవికృతి స్వరముల వివరము. (4) గ్రామత్రయనిర్ణయం. (5) వాదిసంవాది లక్షణము. వీనిని లక్షణ సంగ్రహములో జూడుడు. (6) తానము. తానమను నది స్వరముల విస్తరింపు. అది శుద్ధతానము కూటతానములని రెండు విధంబులు. (1) శుద్ధ తానమనునది స్వరంబులు వరుసక్రమంబుగా వచ్చెడి తానము. ఇది ఔడవ. షాడవ, సంపూర్ణం బుబుగా నుండును. (2) కూటతానంబనునది స్వరంబులు వరుసక్రమంబు దప్పికన్నట్లు (వక్ర ముగ) కలిసివచ్చుతానము. ఇది ఆర్చిక, గాథిక, సామిక, స్వరాంతర, ఔడవ, షాడవ, సంపూర్ణ భేదంబులు గలిసియుండును. వీని నామ, సంఖ్య, ఫలము మొదలైనవానిని గ్రంథవిస్తర భీతిచే నిచట జెప్పలేదు. గనుక, వీనిని సంగీత రత్నాకరము మొదలైన గ్రంథములచే దెలియదగినది. (7) గానక్రియలైన వర్ణములను లక్షణసంగ్రహములో జూడుడు. ఈ వర్ణ క్రమంబుల ననుసరించి శార్ఙ్గదేవులు ప్రసన్నాది నామంబులతో 6ని అలంకారములు జెప్పియున్నారు. అలంకారములు లేని గీతి ప్రకాశింపదనుటకు భరతమునులు

శ్లో. శశినారహితేవనిశా విజలేవనదీ లతావిపుష్పేవ,
అవిభూషితేవ కాంతా గీతిరలంకార హీనాస్యాత్.

(రాగవిబోధం)

(8) గమకము: శ్రోతృచిత్త సుఖావహమైనస్వరముల కదలింపు గమకము. అది లక్షణ సంగ్ర హములో జెప్పికన్నట్లు, తిరుపము మొదలు మిశ్రితముపరకుగల పదియైదువిధంబులుగలవు. గమక వివరమునకు పిమ్మట గమకములతో జేర్చియు జేర్చకను సంగీతరత్నాకరమందు స్థాయములని పదివిధధ్వనిభేదములు జెప్పబడియున్నవి. ఏదైన ఒక స్వరశ్రుతిని అల్పముగా దగ్గించియు నెక్కించియు స్వరాంతరముగా (రెండు స్వరములకు నడిమివచ్చునట్లు) ఒకస్వరమును గనుపింప బడినదైన స్వరకాకు అనుపదియు స్థాయభేదమే. ఆ పదిస్థాయభేదములును వాని అవాంతర భేదములును జెప్పనట్టయితే పెరుగును. (9) మేళము. మేళము అనునది పూర్వాచార్యు లైన శార్ఙ్గదేవులకాలమందు జాతియను పేళ్ళచే ప్రకాశించుకొనియుండెను, శార్ఙ్గదేవులు జాతి పదునెనిమిదియని జెప్పియున్నారు. వానిలో పదునొకటి మధ్యమగ్రామము జేరినవియు, ఏడు జాతులు షడ్జగ్రామము జేరినవియుగా నగును. మధ్యమగ్రామజాతులు పదునొకండు. అవియేవి యనిన: 1. షడ్జకైశికి 2. షడ్జోదీచ్యవా 3. షడ్జమధ్యమా 4. గాంధారోదీచ్యవా 5. రక్త గాంధారి 6. కైశికి 7. మధ్యమోదీచ్యవా 8. కార్మారవి 9. గాంధారపంచమి 10. ఆంధ్రీ 11. నందయంతీ. షడ్జగ్రామజాతులు ఏడు. అవి యెవ్వియనిన: 1. షాడ్జీ, 2. ఆర్షభీ, 3. గాంధారీ, 4. మధ్యమా, 5. పంచమీ, 6. ధైవతీ, 7. నైషాదీ.

(10) రాగము: ఈ రెండుగ్రామములనుండి జనించిన రాగములు మార్గము, దేశీ యను భాగములవలన పదివిధములగును. మార్గరాగము లేవియనిన. 1. గ్రామరాగము, 2. ఉపరాగము, 3. రాగము, 4. భాష, 5. విభాష, 6. అంతరభాష అని ఆఱువిధములు. దేశీరాగము లేవియనిన. 1. రాగాంగము, 2. భాషాంగము, 3. ఉపాంగము, 4. క్రియాం గము అను నాలుగు విధములు. గ్రామరాగమైనది క్రమముగా షడ్జగ్రామ మధ్యమగ్రామ జాతులనుండి జనించిన రాగములు. ఉపరాగము మొదలైన ఐదువిధములు గ్రామరాగముల ననుసరించిన వేఱ్వేఱుభాగములు. ఈ రాగములు.

శ్లో. గ్రహోంశ మంద్రతారాశ్చ న్యాసాపన్యాసకాతథా,
అల్పత్వంచ బహుత్వంచ షాడవౌడవయోరపి. (రత్నాకరం)

గ్రహ అంశ మంద్ర తార న్యాస అపన్యాస అల్పత్వ బహుత్వ షాడవ ఔడవములైన పదిలక్షణములతో విలసిల్లుకొనియుండును. శార్ఙ్గదేవులు 264 రాగములును వాని లక్షణములును సంగీతరత్నాకరములో జెప్పియున్నారు. అవి వాడుకలోనుండి తొలగినవని వెంకటముఖి జెప్పి యున్నారు. పూర్వాచార్యులైన మతంగమునులచే ఇరువదిరాగములు జెప్పబడియున్నవి.

అవి శ్రీరాగము మొదలు నట్టనారాయణిని కడపటిదిగా గొనియున్నవి. 1. పూర్వ మందు పురుషరాగము స్త్రీరాగము అని విభాగింపబడియున్నవి. ఇప్పటికిని బంగాళమందు పురుషరాగములు ఆఱు. స్త్రీరాగములు ఆఱు. ఒక్కొక్కటికి ఆఱువంతున పుత్రరాగములు ముప్పదియాఱు. అంతు నలువది యొనిమిదిగా జెప్పుచున్నారు. వానికి స్వరూపములైన పటము లును పర్ఫు అచిబెట్టుకొనియున్నారు. దేశీరాగమునుజేరిన క్రియాంగరాగము దేవతాస్తుతి శోకో త్సాహయుద్ధవీరపరాక్రమములైన క్రియలకు ఉపయోగింపబడు రాగమనబడును. ఇది పూర్వ కాలములో మిగులవాడుకలోనుండెను.

(2) శ్లో. శుద్ధంతు శివరూపేణ శక్తిరూపేణసాలగం. రాగము శుద్ధ, సాలగ, సంకీర్ణ ములని మూడువిధములందురు (1) శుద్ధమనునది శాస్త్రములో జెప్పినలక్షణములన్నియుగల రాగము. (2) సాలగమనునది అనేకముగా శుద్ధరాగమునుబోలి వేఱొక రాగచ్ఛాయయును జెంది రంజనము నిచ్చునదియగును. (ఛాయ = సదృశము, లగము = జెందుట.) (సాలగము అనునది ఛాయాలగపదవికారము.) (3) సంకీర్ణమనునది పలురాగములుగలిసి రంజనమును ఇచ్చుట యగును. ఇమ్మూటికిని క్రమముగా ఇప్పటివాడుకలోగల శంకరాభరణం, భైరవి, జుజావంతి మొదలైన కొన్నిరాగములు చెప్పవచ్చును. (3) ఉత్తమ మధ్యమ అధమరాగములు అని రాగములు మూడువిధములగును. (1) ఉత్తమరాగము గీతప్రబంధ ఛాయాలాపములు మొదలైనవి జేయుటకు యోగ్యమైనది. (2) మధ్యమరాగము గీతప్రబంధాలాప ఛాయములు

మొదలైనవానికి యోగ్యముగా నుండియు అధికప్రచారములోలేనిది. (8) అధమరాగము గీత ప్రబంధాలాప తానయములు మొదలైనవానికి యోగ్యము లేనిదియును, సంకీర్ణమును, పామరులు భ్రమింపదగినదియును ప్రచారమందుండు నదియునైనది.

(11) గీతి. గ్రామరాగంబులు శుద్ధ గ్రామరాగం, భిన్నగ్రామరాగం, గౌడగ్రామ రాగం, వేసరగ్రామరాగం, సాధారణీగ్రామరాగం అని యైదువిధంబులుగా భాగింపబడి శుద్ధగీతి, భిన్నగీతి, గౌడగీతి, వేసర గీతి, సాధారణీగీతి యని గీతులు పాడుటకుపయోగింపబడి వచ్చినవి.

(12) తాళము: మార్గం దేశీ యని రెండు విధంబులగును. (1) మార్గతాళము చచ్చత్పుట. చాచపుట, షట్పితాపుత్రక, సంపద్వేష్టాక, ఉద్ఘట్టంబులని ఐదువిధంబులగును. వాని అంగంబులును. అక్షరకాలంబును క్రింద గనుపింపబడుచున్నవి.

తాళనామంబులు.	అంగములు.	అక్షరకాలంబులు
(1) చ చ్చ త్పు ట ం	౽ ౽ ౽ 1 ౩	40
(2) చా చ పు ట ం	౽ 1 1 ౽	౩0
(౩) ష ట్పి తా పు త్ర క ం	౩ 1 ౽ ౽ 1 ౽	60
(4) సంపద్వేష్టాకం	౩ ౽ ౽ ౽ ౩	60
(5) ఉ ద్ఘ ట్ట ం	౽ ౽ ౽	౩0

ఈ ఐదు మార్గతాళములును పరమేశ్వరుడు తాండవముజేసినకాలంబున ఈశానాదిపంచ ముఖములనుండి కలిగినవని సంగీతరత్నాకరంబున జెప్పబడియున్నవి. ఈ ఐదు తాళంబులే పూర్వ మందుండినవి. వీనికి తాళంబులకేర్పడిన పదిప్రాణంబులును గలవు. ఈ ఐదు తాళంబులకు

శ్లో. పంచలఘ్వక్షరోచ్చార మితిమాత్రేహకథ్యతే.

ఐదులఘ్వక్షరమ ల నుచ్చరించుకాలము ఒక మాత్రయగును. కాబట్టి ఒక లఘు 5 అక్షర కాలము, గురు పది అక్షరకాలము, ప్లుతము 15 అక్షరకాలము. ఇప్పటికాలమున ఈతాళములకు మాత్రయొకటి నాలుగు అక్షరకాలముగా బెట్టుకొని పాడుచున్నారు. కల. కల అనునది చచ్చ త్పుటము మొదలయిన మార్గతాళములందే ఉపయోగింపబడును. కల అనుట "గురుఃకలాత్ర" గురు అను అగమని శార్ఙ్గదేవులు జెప్పియున్నారు. మార్గతాళము లైదును ఒక్కొక్కటియు మూడువిధములగును. అవి యథాక్షరతాళము (ఏక కలాతాళము) ద్వికలాతాళము, చతుష్కలా తాళము. యథాక్షరతాళము అనునది చచ్చత్పుటము మొదలైన ఐదుతాళములకు నేర్పడిన ప్రమాణము. ద్వికలా తాళమనునది యథాక్షరతాళముయొక్క రెట్టింపు కలలను గలది. చతు ష్కలాతాళమనునది యథాక్షర తాళముయొక్క నాలుగుభాగములనుగలది. పై జెప్పిన కలలు

మార్గతాళముల గురువును దోపజేయుచున్నవి. తక్కిన దేశితాళ లక్షణముల లక్షణ సంగ్రహ ములో జూడుడు.

వాగ్గేయకారక లక్షణము

శ్లో. శాబ్దాతురుచ్యతే గేయం ధాతురిత్యభిధీయతే,
వాచం గేయంచ కురుతే యస్సవాగ్గేయకారకః.

శబ్దరూపమైన సాహిత్యముమాతు. స్వరరూపమైనవర్ణమెట్టు ధాతుః ఈరెంటిని జేయు వాడు వాగ్గేయకారకుడు. సుశబ్దాపశబ్దముల దెలియదగిన వ్యాకరణము, అమరకోశాదినిఘంటు వులు, అనుష్టుప్ మొదలైన ఛందస్సులు, ఉపమాద్యలంకారంబులు, శృంగారాదిరసంబులు, విభా వాది భావంబులు, సంగీతాదికలలు, శౌర్యత్రికంబులు, సుశారీరము, ద్రుతము మొదలైన లయ, చచ్చత్పుటాదితాళంబులు, అప్పటప్పటికి కొత్తకొత్తగా వికసింపగల ప్రజ్ఞయను ప్రతిభ, ద్వేష రోషపరిత్యాగము, చిత్తార్ద్రత (సరసత్వము), ఉచితజ్ఞత, ప్రబంధరచనా ప్రౌఢిమ, సభలో జయించుట, అన్యులచిత్తంబులెఱుగుట, శీఘ్రముగా గీతంబుల నిర్మించుట, త్రిస్థానంబులందు గమక వ్యాపకంబులతోను, రాగరూపకాది విశేషంబులతోను ఆలాపించుట, చిత్తైకాగ్రత ఇవికలిగినవాడే వాగ్గేయకారకుడు. (2) మిక్కిలి ధాతురచనకలగి మాతురచనయందు మందముగలవాడును, ధాతు మాతువులుదెలిసి ప్రబంధంబులందు ప్రౌఢము లేనివాడును మధ్యముడు. (3) రమ్య ముగ మాతురచనగలిగి మందమైన ధాతురచనగలవాడు అధముడు. (4) కథాసందర్భములతో ధాతుమాతువుల రచించు వస్తుకవివరుడనబడును. (5) వర్ణకవి. (వర్ణించుకవి) మధ్యముడు. ఒకరిపల్లసేయబడినమాతునకు వర్ణక్రమంబులతో ధాతునేర్పరించువాడనియు, లేక పల్లవిని మట్టు నెత్తుకొని దానినే క్రమనులు దప్పక కల్పనలతో వర్ణించి పాడువాడనియు కొందఱు. (6) మార్గదేశీయముల నెఱిగినవాడు గాంధర్వుడు. (7) మార్గముమాత్ర మెఱిగినవాడు స్వరాది, (8) ఇతరుల సాహిత్యపు ధాతులో (వర్ణ మెట్టులో) మాతుకల్పన సేయువాడు కుట్టి కారుడు, వీడు అధమాధముడు. (9) మనోహరంబైన శబ్దోచ్చారణము, సుశారీరము, గీతా రంభపరిసమాప్తములు జేయుటయందు సమర్థత, రాగాంగాదిరాగంబుల ఎఱుక, ప్రబంధగానశీలత, బహువిధాలాపంబుల దెలియుట, సకలస్థాననులందు నాయాసము లేక నుచ్చముగ గమకంబుల ప్రకాశపఱచుట, కంఠస్వాధీనము, సావధానము, క్రమములేమి, సకలదోషంబుల వర్జించుట, అభ్యాసతత్పరత, దేశభాషాజ్ఞానము వినువారల మోహింపజేయుట, ఇవిగలిగినవాడే గాయనుడు. (10) గుణములు కొంచెము తక్కువగానుండినను దోషములేనివాడు మధ్యముడు. (11) దోష ముతోగూడినవాడు అధముడు. (12) శిక్షకారుడు అన్యులకునేర్పించును. (13) అనుకారుడు అన్యులభంగినినుసరించును. (14) రసికుడు రసంబులనెఱిగించును, (15) రంజకుడు వినువారిని

రంజింపజేయును. (16) భావుకుడు గానంబున మిక్కిలి ప్రకాశంబును జూపును. (17) ఏకలుడు ఒంటిగా గానముసేయును. (18) యమళుడు. ఇద్దఱు గానముసేయును. (19) బృందకుడు గుంపునజేరి గానముసేయును. (20) మీదజెప్పిన గాయనులవలెనే మాధుర్యముగల ధ్వనులును రూపయౌవనములును చాతుర్యములునుగల గాయనీమణులును గలరు.

గాయక దోషంబులు

1. సందష్టుడు	పండ్లు గఱచుకొని	పాడును.
2. ఉద్ఘుష్టుడు	విరసంబుగనధికధ్వనితో	,,
3. భీతుడు	భయముతో	,,
4. శంకితుడు	సందేహంబుతో త్వరితంబుగ	,,
5. కంపితుడు	అవయవంబుల కంపముతో	,,
6. వికలుడు	స్వరంబుల హెచ్చుతగ్గులతో	,,
7. వితాళుడు	తాళమును విడిచి	,,
8. కరభుడు	ఒంపెపిల్లవలె గొంతును నిడిపించుకొని	,,
9. ఉడ్వడుడు	*మేకనెమరువేయుటవలె నోరుకదలించి	,,
10. ఝోంబకుడు	గొంతు, నుదురు మొగఁబులనరంబులు దెలియునట్లు	,,
11. నిమీలకుడు	కండ్లుమూసుకొని	,,
12. విరసుడు	రంజింపు (రుచి) రసములులేక	,,
13. అపస్వరుడు	స్వరశ్రుతులను విడిచి	,,
14. అవ్యక్తుడు	గద్గదకంఠఁబుతో అక్షరము దెలియక	,,
15. స్థానభ్రష్టుడు	త్రిస్థానంబుల విడిచి	,,
16. అవ్యవస్థితుడు	స్వరస్థానంబుల విడిచి వ్యవస్థలేక	,,
17. మిశ్రకుడు	రాగంబుల గలిపి	,,
18 అనవధానుడు	గమకస్థానంబుల దప్పి	,,
19. అనునాసికుడు	ముక్కుతో	,,
20. సూత్కారి	ఉస్ ఉస్ అని సీత్కారముతో	,,
21. కరాళి	భయముగలుగునట్లు నోరుదెఱచుకొని	,,
22, తుంబకి	సొరకాయవలె బుగ్గలనుబ్బజేసుకొని	,,
23. కాకి	కాకమువలె క్రూరధ్వనితో	,,

*తీసినే దవడతానము లేక మేక తాన మందురు.

24. వక్రి గొంతును వక్రము జేసుకొని ,,
25. ప్రసారి గానప్రవర్తనమువలె కరాద్యవయవచేష్టలతో పాడును ,,

ఇవిగాక గాయన గుణదోషవిశేషంబులు మఱియు గలవు. వానిని రత్నాకరమున జూడుడు.

శారీర లక్షణము

శ్లో. తారానుధ్వని మాధుర్య రక్తి గాంభీర్యమార్దవైః
ఘనతాస్నిగ్ధతాకాంతి ప్రాచుర్యాది గుణైస్యుతం
తత్సుశారీరమిత్యుక్తం లక్ష్యలక్షణకోవిదైః.

తారస్థాయి ననుసరించునట్టి ధ్వని, చెవులకింపు, రంజనము, గంభీరత, మృదుత్వము, ఘనము, విసువారల మోహింపజేయుట, అధికశోభ ఇవి మొదలైన గుణములుగలది సుశారీరమని లక్ష్యలక్షణజ్ఞులు జెప్పుదురు. కుశారీరము.

శ్లో. అనుధ్వాన విహీనత్వం రూక్షత్వం త్యక్తరక్తితా
నిస్సారతా విస్వరతా కాకిత్వం స్థానవిచ్యుతిః
కార్శ్యం కార్కశ్య మిత్యాద్యైః కుశారీరం కుదూషణైః.

శ్రుతిని అనుసరించని ధ్వని, క్రూరత్వము, రంజనములేమి, రుచిలేమి, స్వరవిహీనము, కాకధ్వని, స్థానభ్రష్టము, కృశత్వము, కఠినము, ఇత్యాది దోషంబులుగలది కుశారీరమని జెప్పుదురు.

శ్లో. విద్యాదానేన తపసా భక్త్యావాపార్వతీపతేః
ప్రభూతభాగ్య విభవైః సుశారీర మవాప్యతే.

విద్యాదానము, తపస్సు, శివభక్తి. జన్మాంతరపుణ్యవిశేషము వినిచేతనే మంచిశారీరము కలుగునని తాత్పర్యము.

సంగీతలక్షణ సంగ్రహము

సంగీత ప్రశంస

శ్లో. విఘ్నౌఘ హారిణం సర్వ భక్తాభిమతకారిణం,
వారణాస్య మహంవందే మౌలావర్దేందు ధారిణం.

శ్రీమదఖండపరిపూర్ణ సచ్చిదానంద పరమాత్మ స్వరూపుడైన భగవంతునిచేత శ్రోత్రానందమును, ఆత్మానందమును గలిగించునాదముల రంజనములు గలుగునట్లు విభాగించి యేర్పఅచబడిన విద్యను సంగీతశాస్త్రమందురు. గీతము (గానము) వైదికగానము, వ్యాఖ్యా గానము, లౌకికగానము, కేవల లౌకికగానమని నాలుగువిధములు. సామగానమును వైదికగాన మనియు, ఋషిప్రోక్తములైన గద్యము, పద్యము లేక గద్య పద్యములుగానుండు రామాయ ణాది గ్రంథముల గానమును వ్యాఖ్యాగానమనియు. సంస్కృతభాషచేతను దేశభాషలచేతను దేవ స్తుతులుగా నిబద్ధములుగా గాని అనిబద్ధములుగాగాని సేయుగానమును లౌకికగానమనియు, దేవతాస్తుతులు లేకనే చేసెడిగానమును కేవల లౌకికగానమనియు సూతసంహితలో చెప్పబడి యున్నది.

శ్లో. గీతిగానేన యోగస్స్యాత్ యోగాదేవ శివైక్యతా,
గీతిజ్ఞోయదియోగేన సయాతి పరమేశ్వరం. (సూతసంహిత)

గనుక, భక్తితో నొకదేవతనుగుఱించి గానముసేయు గాయనులకు చిత్తైకాగ్రత కలుగును. చిత్తైకాగ్రతయే యోగము. యోగముచేత పరమాత్మైక్యత్వము కలుగును.

శ్లో. కావ్యాలాపాశ్చయేకేచిద్గీతాని సకలానిచ
శబ్దమూర్తి ధరస్యైతే విష్ణోరంశా మహాత్మనః. (విష్ణుపురాణం.)
సంగీతము భగవదంశమని తాత్పర్యము.

శ్లో. నాహంవసామి వైకుంఠే నయోగిహృదయే రవౌ,
మద్భక్తాయత్రగాయంతే తత్రతిష్ఠామి నారద.

ఓయి నారద! నేను వైకుంఠమందును, యోగీశ్వరుల హృదయములందును, సూర్య మండలమందును వసింపలేను. నాదు భక్తులు యెచ్చోట గానము సేయుచున్నారో అచ్చటనే వసింపుచున్నాను. అని భగవద్వాక్యము.

శ్లో. త్రివర్గఫలదాస్సర్వే దానయజ్ఞ జపాదయః,
ఏకం సంగీతవిజ్ఞానం చతుర్వర్గ ఫలప్రదం. (శివసర్వస్వము.)

దానయజ్ఞ జపాదులన్నియు త్రివర్గములైన ధర్మార్థకామమోక్షముల నిచ్చుచున్నవి. సంగీతజ్ఞానమొకటియే చతుర్వర్గములైన ధర్మార్థ కామమోక్షముల నిచ్చుచున్నదియని పరమేశ్వర వాక్యము. సంగీతమును గాంధర్వవేదమందురు. గాంధర్వము పదునెనిమిది విద్యలలో నొకటి. ఈపదునెనిమిది విద్యలకు సృష్టికర్త పరమేశ్వరుడే.

శ్లో. అష్టాదశానాం ఏతాసాం విద్యానాం భిన్నవర్త్మనాం,
ఆదికర్తాకవిస్సాక్షా చ్ఛూలపాణిరితి శ్రుతిః.

అని మహాభారతములో శాంతిపర్వమున రాజధర్మములో జెప్పబడియున్నది. ఎల్లప్పుడును గానము వినవలెనను కాంక్షచేతనే పరమేశ్వరుడు కంబళ అశ్వతరులనెడు నాగరాజులను కుండలరూపములుగా ధరించుకొనియున్నాడని సంగీతరత్నాకర వ్యాఖ్యానకారులైన కల్లినాథులు వచించియున్నారు. గానమువలన సరస్వతీదేవిని, వేణుగానమువలన విష్ణువును, సామగానంబువలన చతురాననుడును, వీణాగానమువలన సరస్వతియును ప్రీతిబొందుచున్నారు. జ్ఞానహీనములైన శిశుపశుఫణిమృగాదులు గానరస వశమగుచున్నవి. గానముచేత చేతనములు అచేతనములును, అచేతములు చేతనములునుగా నగుటవలన జ్ఞానముగల మానవులు* సంగీతజ్ఞానము నగరంగి తృప్తిబొందుట కేమిసందేహమున్నది!

సామవేదాదిదంగీతం సంజగ్రాహా పితామహాః. (రత్నాకరం)

సంగీత రత్నాకరమందు భార్గదేవులచే జెప్పబడిన సంగీతాచార్యులలో మూడవ ఆచార్యులైన బ్రహ్మదేవుడు సప్తస్వరములుగల సామవేదములోనుండి సంగీతమును గ్రహించెను.

తస్యగీతస్య మాహాత్మ్యం కేప్రశంసితుమీశతే,
ధర్మార్థకామమోక్షాణా మిదమేవైకసాధనం. (రత్నాకరం)

ధర్మార్థకామమోక్షములకు యీసంగీతమే ముఖ్యసాధనముగానున్నది. కాబట్టి యీ సంగీతవిద్యయైనది మిగుల మహిమగలదిగానున్నది.

---

*శ్లో. సంగీతసాహిత్యరసానభిజ్ఞస్సాక్షాత్పశుఃపుచ్ఛవిషాణహీనః
అనెడి ఈ ప్రాచీనశ్లోకమందు సంగీతరసము తెలియని మనుష్యుని తోక కొమ్ములులేని పశువుగా చెప్పియుండుటవలన యీపశువు అద్భుతమైన పశువని తలచవలెను ఇటీగాక ఆంగ్లేయ భాషా పండితుడైన షేక్స్పియర్ అనునొక మహాకవి సంగీతమువలన కరగని మనుష్యుడు ప్రాణిహింస, రాజద్రోహము మొదలైనవి సేయభయపడడని జెప్పియున్నాడు.

శ్లో. వీణావాదన తత్వజ్ఞః శ్రుతిజాతి విశారదః,
తాళజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం సగచ్ఛతి.

(యాజ్ఞవల్క్యస్మృతి)

వీణావాదనముల స్వభావమునెఱిగినవాడును, శ్రుతిజాతుల వివేచనములు దెలిసిన వాడును, తాళమును దెలిసినవాడుగా నెవడున్నాడో వాడుప్రయాసములేక మోక్షమును బొందుచున్నాడు, మహాభూతములును గానమునకు స్వాధీనముపడుచున్నవియని పలువిద్వాంసుల చరిత్రములువినబడుచున్నవి. రమారమి 400 సంవత్సరములకు మునుపుండిన గోపాలనాయకుడనే వాడు* ఉత్తరదేశములో నొకరాజసభయందు దీపకరాగమునుపాడి దీపమునంటింప జేసినట్లును, తంజావూరి మహారాష్ట్రరాజసభయందు రమారమి 150 సంవత్సరములకు మునుపుండిన వీరరాఘవయ్య యనువైణిక శ్రేష్ఠులు గాలిలేని వేసంగికాలములో వసంతరాగమును వాయించి చల్లగాలినిరప్పించినట్లును, దానివలన "చల్లగాలివీరరాఘవయ్య" యనిమహారాజు పేరిచ్చి నట్లును, ఈదక్షిణదేశములో ప్రబలవిద్వాంసులై 100 సంవత్సరములకు మునుపుండినవారును, నాదు పెత్తండ్రియునైన ముద్దుస్వామిదీక్షితులనేవారు వానలేనికాలమున అమృతవర్షిణియనేరాగమును పాడి వానను రప్పించినట్లును వాడుకొనుచున్నారు. గ్రంథవిస్తరభీతిచేత ఈసంగీతప్రశంసను ఇంత నుట్టుతో చాలించుకొంటిని.

శ్లో. శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరసం ఫణీ,
స పవళ్ళంకరోవేత్తి సమగ్రం వేత్తినాపరః.

అను నీశ్లోకార్థమువలెనే సంగీతశాస్త్రములో జెప్పబడియున్న సకల లక్షణ లక్ష్యములను సకలవిద్యలకును ప్రథమాచార్యుడైన సదాశివుడొకడే యెఱుగుగాక, తక్కినవారెవరునెఱుగ నేరరు. గనుక పెద్దిల యనుగ్రహబలమువలన కొంత ఎఱిగిన నేను సమస్తమును జెప్ప నెంతయు శక్తుడుకాను. అయినను ప్రాచీనసంగీతశాస్త్రములు విశేషముగానుండినప్పటికిని తనకు మునుపటిది యైన 800 సంవత్సరముల సంప్రదాయము ననుసరించినవారును, 250 సంవత్సరములకు మునుపుండినవారును, సంస్కృతభాషలో విశేషపాండిత్యముగలవారును, గంగావతరణ కావ్యగ్రంథకర్తలైన నీలకంఠదీక్షితులవారి గురువును, దక్షిణదేశ సంగీత సంప్రదాయోద్ధారక మూలపురుషులునైన వెంకటమఖిచే తనచతుర్దండి ప్రకాశికలో జెప్పబడిన సంప్రదాయములైన లక్ష్యలక్షణములు మిక్కిలి

---

* ఈ గోపాలనాయకులు తాళార్ణవరాగకదంబములను ప్రబంధంబులు జేసియున్నాడని కల్లినాథులు సంగీతరత్నాకర తాళాధ్యాయ వ్యాఖ్యానమందును, గోపాలనాయకులే శ్రుతులనెఱిగినవారని వెంకటమఖి తన చతుర్దండి ప్రకాశికలో శ్రుతిప్రకరణమందును జెప్పియున్నారు. ఈగోపాలనాయకుడు కల్లినాథులకు మునుపటివారు.

దుర్లభముగా నుండుటవలన తెలిసినమట్టు ఆసంప్రదాయముల దెలియనివారికి దెలియపరచవలెనని కలిగినయపేక్షచే ప్రాయదొరగొంటిని. పూలతోజేరిన నారును మహానదులను జేరిన ఊరివరద నీరునుబోలె. "వెంకటేశ్వరదీక్షితులు" అను వెంకటమఖి మొదలయిన మహానుభావుల లక్షణ లక్ష్యములతో జేరిన నాదువచనములను, పసిబిడ్డలతొక్కుపలుకులవిని ఆనందించి లాలించు తల్లిదండ్రులవలె మహాత్ములు గ్రహించి నన్ను అనుగ్రహించి ఆదరింతురుగాక!

లక్షణ సంగ్రహము

సంగీతము

శ్లో. చైతన్యం సర్వభూతానాం వివృతింజగదాత్మనాం,
నాదబ్రహ్మామృతదానంద మద్వితీయ ముపాస్మహే.
గీతం వాద్యం తథానృత్యం త్రయం సంగీతముచ్యతే. (రత్నాకరం)
గీతము, వాద్యము, నృత్యము ఈమూటిని సంగీతమందురు.
గీతవాద్యోభయం యత్ర సంగీతమితికేచన.
గీతవాద్యముల మాత్రము కొందఱు సంగీతమని చెప్పుచున్నారు.

నాదము:- సంగీతమునకాధారము నాదము.

శ్లో. నకారం ప్రాణనామానం దకారమనలంవిదుః,
జాతః ప్రాణాగ్ని సంయోగాత్తేన నాదోభిధీయతే.

నాదశబ్దమునగల నకారముప్రాణమనియు, దకారము అగ్నియనియు సంజ్ఞగావున ప్రాణాగ్ని సంయోగమువలన నాదము కలుగుచున్నది.

శ్లో. ననాదేన వినాగీతం ననాదేనవినాస్వరః,
ననాదేన వినారాగః తస్మాన్నాదాత్మకంజగత్.

నాదములేనిచో గీతమును, నాదములేనిచో స్వరమును, నాదములేనిచోరాగమునులేవు. గనుక ప్రపంచము నాదస్వరూపముగానున్నది. మనుష్యశరీరములో ఆకాశాగ్నులు సంబంధించి వాయుకంపమువలనగలిగెడి సూక్ష్మధ్వనులేనాదములు. ఆనాదములు హృదయము కంఠము శిరస్సు అనెడి మూడుస్థానములలో వ్యాపించి ముఖమువలన వెడలుచున్నవి.

శ్లో. నాదాచ్ఛ్రుతయోజాతాస్తేభ్యోషడ్జాదయస్స్వరాః,
తేభ్యోరాగ స్సముత్పన్నో గీతం తస్మాచ్చజాయతే,
అతోనాదాత్మకం గీతం వాద్యంగీతానువర్తిచ.

నాదమువలన శ్రుతులును. శ్రుతులవలనషడ్జాదిస్వరములును, స్వరములవలన రాగమును, రాగమువలన గీతమును. కలుగుచున్నది కాబట్టి, గీతమునాదస్వరూపము వాద్యము గీతము వను సరించినది.*

శ్రుతి:- నాదమెప్పుడును ఒకేరీతిగానుండక నతిమందముగాను అత్యుచ్చముగానుండుము. ఈ విధమైవేఱ్వేఱు విధముగానేయదగిననాదములలో నతిమందమైన నాదముమొదలుఅత్యుచ్చమైన నాదమువరకు నొకటికొకటిపైపై విడివిడిగానేయదగిన నాదములు అఱువదియాఱువిధములౌను. వీనిలో మొదటి ఇరువదిరెండునాదములు మంద్రభాగనాదములనియు, రెండవయిరువదిరెండునాదములు మధ్యభాగనాదములనియు, మూడవయిరువదిరెండునాదములు తారభాగనాదములనియు జెప్పబడును. ఈవిధ వ్యత్యాసములగు నొకొక్కభాగమందుగల ఇరువదిరెండు నాదములును పూర్వాచార్యులచే శ్రుతులని వ్యవహరింపబడియున్నవి. "శ్రూయంత ఇతి శ్రుతయఃతిః" అను వ్యుత్పత్తిచేత శ్రుతి యనిపేరొందెను. (శ్రుతి = వినదగినది.)

[స్థాయి. శ్లో.- మంద్రోహృన్మధ్యమఃకంఠశ్శిరస్తారక సంజ్ఞికం. అనునట్లు మంద్రశ్రుతులు ఇరువదిరెండును హృదయమందును, మధ్యశ్రుతులు ఇరువదిరెండును కంఠమందును, తారశ్రుతులు ఇరువదిరెండును శిరస్సునందును కలుగుచున్నవియని జెప్పుచున్నారు. ఈ మంద్రమధ్యతారములు క్రమముగా మంద్రస్థాయి, మధ్యస్థాయి. తారస్థాయి *యనివచింపబడును. (స్థాయి—స్వరములు నిలిచెడిచోటు.)

[స్వరము:- ఈ శ్రుతులు విడివిడిగాను వ్యక్తముగాను శబ్దించవు గనుక వ్యక్తముగ వినదగినదియును, ఇంపుగలదియునుగా నుండునటుల శ్రుతులను పంచి పూర్వాచార్యులచే రంజనముగల యక్షరములచే జేర్చిపలికింపబడియుండుటయే స్వరమనబడును.

1. స్వతోరంజయతి శ్రోత్రం స్వరఇత్యభిధీయతే. తానే రంజనమునీయగలది స్వరమని తాత్పర్యము. (2) మధుకణలేశ మొక్కొకటియును స్వభావమున తీపుగలదిగా నుండినప్పటికిని కొన్ని కణలేశములు జేరియొకబిందుమాత్రమైతేకాని యనుభవించువారికి తీపునీయనేరదు. అటు

---

* ప్రగద్దపక్కియొక్క ఛాయ యెటుల నాప్రగద్దపులుగు ననుసరించియేగునోఅటులనే వాద్యగాని వాచనము గాయకునిగానము ననుసరించి యేగును.

* మంద్రమును తగ్గుస్థాయియనియు, మధ్యమును సమస్థాయియనియు, తారమును పెచ్చుస్థాయియనియు, జెప్పుదురు. ఈమూటిని స్థిస్థాయియనిపలుకుదురు. ఒకయంత్రమందు మంద్రమునకు క్రిందను తారమునకు మీదను ఎన్నిస్థాయిలు యుండినప్పటికిని స్థాయి యొకటికి యిరువదిరెండేసి శ్రుతులుగల వని యెంచవలెను.

వలెనే మధుకణలేశములుబోలిన కొన్ని శ్రుతులనొకటిగా గూర్చి యింపుగల యొక స్వరరూప ముగా గావింపబడెను. (3) ఒక రస స్వరూపముగానే యన్నిస్వరములునుండినట్టయితే తేనెను మాటిమాటికి విడువక భుజించువారికి యెటులరుచింపనోపదో అటులనే రంజనముగలిగింపదు. ఆహారసుఖ మపేక్షించువారును వేఱువేఱు రుచులనీయగల షడ్రసపదార్థములజేర్చి భుజించి తృప్తిబొందుదురు. కాబట్టి యొకటికొకటి పొంచ్చివేఱుబడిన కొన్నికొన్ని శ్రుతులచేరికవలనగలిగిన ప్రత్యేకరకములైన ఋషభము మొదలగు ఆఱుస్వరములును షడ్రుచులజేర్చి భుజించుటకు ఆధార మైన అన్నముబోలిక షడ్జస్వరమునొకటిగా జేర్చియేడుస్వరములుగా ప్రాచీనాచార్యుడైనపరమ శివుడమర్చియున్నాడు. (4) మీదజెప్పబడిన శ్రుతులచేకూర్పబడిన సప్తస్వరములునుమంద్రమధ్యతార ములనెడు మూడుస్థాయిలయందును గానముసేయబడును. శ్రుతుల సంబంధముగల ఏడు స్వర ముల పేళ్లును, వానిసంకేతాక్షరములును. ఒక్కొక్కస్వరము ఇన్ని ఇన్ని శ్రుతులుగలవియనియు క్రింద జూపింపబడియున్నవి.

మొదటి స్వరము	షడ్జము	స	(4 శ్రుతులు)
రెండవ స్వరము	ఋషభము	రి	(3 ")
మూడవ స్వరము	గాంధారము	గ	(2 ")
నాల్గవస్వరము	మధ్యమము	మ	(4 ")
ఐదవ స్వరము	పంచమము	ప	(4 ")
ఆఱవస్వరము	ధైవతము	ధ	(3 ")
ఏడవస్వరము	నిషాదము	ని*	(2 శ్రుతులు)

ఈ సప్తస్వరముల సంకేతాక్షరములు ఆదిమొదలు వాడబడివచ్చుచున్నవి యనుటయివి ఛందస్సు, శిక్షయను వేదాంగములందును, అథర్వణవేదమునుజేరిన ప్రాచీనఉపనిషత్తు (గర్భోప నిషత్తు) ఒకటియందును గనబడుటచేత ప్రకాశించును.

5. ఒకస్థాయియందుగల ఏడుస్వరములకు సప్తకము అనియు, వీనితో నీస్థాయికిపైనిగల స్థాయిషడ్జమును జేర్చుటవలనగలుగు స, రి. గ, మ, ప, ధ, ని, స, అనుఎనిమిది స్వరములకు అష్ట కము అనియుపేరు.

---

*ఈ సప్తస్వర సంకేతాక్షరములలో (స) అను అక్షరము పరమశివునియందును, (రి, గ, మ, ప, ధ,) యను అక్షరములు క్రమముగా సదాశివుని యొక్క సద్యోజాతాది పంచముఖములందును, (ని) అను అక్షరము మహేశ్వరునియందును ఉద్భవించినట్లు గోవిందామాత్యులు తనరాగతాళ చింతామణియను పద్యకావ్యములో జెప్పియున్నారు.

శ్లో. తత్రతుర్యశ్రుతౌషడ్జ స్సప్తమ్యాం ఋషభోమతః,
తతో నవమ్యాం గాంధార స్త్రయోదశ్యాంతు మధ్యమః,
పంచమ స్సప్తదశ్యాంతు ధైవతోవింశతిశ్రుతౌ,
ద్వావింశేతు నిషాదస్యాచ్ఛుతిష్విత్థం స్వరోద్భవః,
ఏతేషడ్జాదయ స్సప్తస్వరాశుద్ధాఃప్రకీర్తితాః (స్వరమేళ కళానిధి)

పై జెప్పబడిన ఏడుస్వరములను ఇరువదిరెండు శ్రుతులలో నాలుగవశ్రుతియందు షడ్జమును, ఏడవశ్రుతియందు ఋషభమును, తొమ్మిదవ శ్రుతియందు గాంధారమును, పదమూడవ శ్రుతియందు మధ్యమమును, పదునేడవశ్రుతియందు పంచమమును, ఇరువదవశ్రుతియందు ధైవతమును, ఇరువదిరెండవశ్రుతియందు నిషాదమునుగలుగుచున్నవి. షడ్జముమొదలైన ఈఏడును శుద్ధ స్వరములని రామామాత్యులచే తన స్వరమేళకళానిధిలో జెప్పబడియున్నది. ఇటులనే సంగీతరత్నాకరము మొదలైన గ్రంథములందును. జెప్పబడియున్నది.

7. ఈ ఏడుశుద్ధ స్వరములనే ప్రకృతిస్వరములని జెప్పుదురు.

8. ఈయేడుశుద్ధస్వరములలో షడ్జము పంచమము దక్క తక్కిన ఋషభగాంధార మధ్యమధైవతనిషాదములైన ఐదుశుద్ధస్వరములు ఎప్పుడును ఒకనాదముగానే శబ్దించక శ్రుతిభేదములవలన వేఱు వేఱు ధ్వనులుగలవిగా శబ్దించుచున్నవి. ఈరీతిగా శ్రుతిభేదములవలన వికారమందు స్వరములు వికృతిస్వరములని జెప్పబడును.

9. శుద్ధ (ప్రకృతి) స్వర వికృతిస్వర నిరూపణము: (1) శుద్ధస్వరములు తమజన్మ స్థానములైన నియతశ్రుతులందే యుండునప్పుడు తమకుగలశ్రుతులు తగ్గినప్పటికిని వికృతిస్వరములుగా కానేరవు. అనగా వికారమందని శుద్ధస్వరములే. ఉదాహరణము- షడ్జమునకుగల నాలుగు శ్రుతులలో మూడవశ్రుతియందుకాకలి నిషాదముదోచియది షడ్జముయొక్క మూడుశ్రుతులజెంది నప్పుడు షడ్జము మిగిలిన ఒకేశ్రుతిగలదిగా యున్నప్పటికిని తన నియతశ్రుతిని విడిచిజారకుండుట వలన అదిశుద్ధస్వరమే. ఏస్వరముతనదు నియతశ్రుతినివిడిచి వేఱొకశుద్ధస్వరముగలుగు శ్రుతియందు గాని, శుద్ధస్వరములు గలుగనివేఱుశ్రుతియందుగాని కలుగుచున్నదో ఆస్వరము వికృతిస్వరమన బడును.

10. వికృతి స్వరములెల్వియనిన:- 1. పంచశ్రుతిఋషభము, 2. షట్శ్రుతి ఋషభము, (3) సాధారణగాంధారము, (4) అంతరగాంధారము, (5) వరాళిమధ్యమము, (6) పంచశ్రుతి ధైవతము, (7) షట్శ్రుతిధైవతము, (8) కైశికినిషాదము, (9) కాకలినిషాదము.

11. మీద గనుపించిన ఇరువదిరెండుశ్రుతులు పేళ్లును, వానినుండి ఏడుస్వరములును, తొమ్మిదివికృతి స్వరములును గలిగించెడిరీతిని దీనిక్రింద ఈ కాలవ్యవహారమువలె వెంకటమఖి విరచిత చతుర్దండి ప్రకాశిక ననుసరించి గనుపింపబడిన శ్రుతిపథకమున జూడుడు.

		స	రి	గ	మ	ప	ధ	ని
I	1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22							
	తీవ్ర, కుముద్వతి, మంద, ఛందోవతి, దయావతి, రంజని, రక్తిక, రౌద్రి, క్రోధ, వజ్రిక, ప్రసారిణి, ప్రీతి, మార్జని, క్షితి, రక్త, సందీపని, ఆలాపిని, మదంతి, రోహిణి, రమ్యా, ఉగ్ర, క్షోభిణి							
	ధ ని	ని		ని ని	గ	మ		ని

12 ఈ పథకములో శ్రుతిబంతులకుపైన శుద్ధస్వరములును, శ్రుతిబంతులకు క్రింద వికృతిస్వరములును వ్రాయబడియున్నవి.

13. పైగనుపించిన శ్రుతిపథకమునగలఇరువదిరెండు శ్రుతులలో మొదటి శ్రుతియందు కాకలినిషాదమును; నాలుగవశ్రుతియందుషడ్జమును; ఏడవశ్రుతియందు శుద్ధఋషభమును; తొమ్మిదవశ్రుతియందు శుద్ధగాంధారమును, పంచశ్రుతిఋషభమును; పదియవశ్రుతియందు సాధారణ గాంధారమును, షట్శ్రుతి ఋషభమును; పన్నెండవశ్రుతియందు అంతరగాంధారమును; పదమూడవ శ్రుతియందు శుద్ధమధ్యమమును; పదునారవశ్రుతియందు వరాళిమధ్యమమును;*, పదియేడవ శ్రుతియందు పంచమమును; ఇరువదియవ శ్రుతియందుశుద్ధధైవతమును; ఇరువదిరెండవశ్రుతియందు శుద్ధనిషాదమును, పంచశ్రుతిధైవతమును గలుగుచున్నవి.

14. శుద్ధస్వరములు ఏడు, వికృతిస్వరములుతొమ్మిది. అంతుపదియారు స్వరములు మీద జూపించినట్లు ఇరువదిరెండుశ్రుతులలో పదిరెండు (12) స్థానములనుండికలుగుచున్నవి. అందువల్లనే వీణమొదలైన జంత్రవాద్యములలో నీపదియారుశుద్ధవికృతస్వరముల నుపయోగ పఱచుటకై పదిరెండుస్థానములేర్పడినవి. వీనినిక్రిందజూడుడు.

---

* ఇది ఈకాలమున ప్రతిమధ్యమమని వాడబడుచున్నది.

(1) శుద్ధఋషభము (2) శుద్ధగాంధారము, లేకపంచశ్రుతిఋషభము; (3) సాధారణ గాంధారము, లేక షట్శ్రుతిఋషభము; (4) అంతరగాంధారము; (5) శుద్ధమధ్యమము; (6) వరాళి మధ్యమము; (7) పంచమము; (8) శుద్ధధైవతము; (9) శుద్ధనిషాదము, లేక పంచశ్రుతిధైవతము; (10) కైశికినిషాదము, లేక షట్శ్రుతిధైవతము; (11) కాకలినిషాదము; (12) షడ్డము*

15. ఈస్వరములు వీణలోమేరువుగాక పదిరెండుమెట్లలో పదిరెండుస్థానములందు గలవు. ఈస్థానములవీణలోజూడుడు.

16.ఒక్కొక్కప్రకృతివికృతిస్వరములకుఇన్నిఇన్నిశ్రుతులుగలవనుటనుశ్రుతివీణవలననెఱుగనగును. ఆశ్రుతివీణ ఇపుడు వాడుకలోగల సర్వరాగమేళవీణయందు మధ్యస్థాయిని* 1-6-8వ మెట్లకు నడిమిని రెండేసిమెట్లును, 2-4-9-11వ మెట్లకు నడిమిని యొక్కొక్కమెట్టును, 3-5-7-10-12 ఈమెట్లులుండినట్లునుబెట్టితే శ్రుతి వీణయగునని వెంకటమఖిచెప్పియున్నారు. అటులబెట్టుటవలన నొక్కొక్కప్రకృతి స్వరములకును, అలప్రకృతి స్వరస్థానము నాశ్రయించుటవలన గలుగు నొక్కొక వికృతిస్వరములకును ఇన్నిఇన్నిశ్రుతులుగలవని యెఱుగుటయుగాక నుచ్చోచ్చ తరమైన నాదభేదముల నెఱుగవచ్చును. ఇవియన్నియు నీక్రిందగనుపింపబడిన శ్రుతివీణాపథకమున జూడుడు.

శ్రుతివీణా పథకము



* మధ్యస్థాయిషడ్జము స్థానములేక సారణితంతినుండి కలుగుటవలన స్థానములుగల మధ్యస్థాయి ఋషభము మొదలుకొని యెత్తుకొనబడినదియుగాక నిచ్చటషడ్జమునకై తారస్థాయిషడ్జమెత్తుకొనబడినది.

* స్వరరాగమేళవీణలో మధ్యస్థాయినిగల స్వరస్థానములు (ఇండ్లు) విరివిగానుండుటవలన మధ్యస్థాయి యెత్తుకొనబడెను.

వాది; సంవాది; అనువాది; వివాది

శ్లో. వాదీసయః ప్రయోగే బహుళోరాజా, యయోస్తుమధ్యేస్యుః,
ద్వాదశ వాష్టౌ శ్రుతయోఽహాత్యా సంవాదినౌ తౌస్తుః,
ఏకశ్రుత్యంతరితౌ వివాదినౌ వైరిణౌ మిథోభవతః,
అనువాదినస్తు శేషాభృత్యా ఇత్థంయథార్థాస్తే (రాగవిబోధం)

(1) వాది, ఒకరాగమునగల అంశస్వర (జీవస్వర)మునుబోలి మాటిమాటికి నుపయోగ పరచెడి స్వరము వాదియనబడును. ఆవాదిరాజునకు సదృశమైనది (2) సంవాది రెండుస్వరములకు నడుమ నెనిమిది లేక పదిరెండు శ్రుతులుండితే ఆరెండుస్వరములను పరస్పరము సంవాదుల నబడును. ఆ సంవాది వాది యైనరాజునకు మంత్రిని బోలినది.

(ఉదాహరణము) i సమౌ, సపౌ, రిధౌచైవ నిగౌసంవాదినౌ మిథః,

ఏవంశుద్ధస్వరేషూక్త స్సంవాది స్వరనిర్ణయః. (చతుర్దండిప్రకాశిక)
శుద్ధస్వరములలో (స—మ), (స—ప), (రి—ధ), (ని—గ) ఇవిపరస్పరము సంవాదులగును.

ii శుద్ధశ్చ మధ్యమశ్శుద్ధ నిషాదశ్చేత్యుభౌస్వరౌ,
శ్రుత్యష్టకేనాం తరితావపి సంవాదినౌనహి. (చతు.ప్ర)
శుద్ధమధ్యమ శుద్ధనిషాదములు తమనడుమ నెనిమిదిశ్రుతులు గలిగియున్నప్పటికిని పర స్పరము సంవాదులుగా కానేరవు.

iii సాధారణాఖ్యగాంధార కైశికాఖ్యనిషాదయోః,
తథైవాంతర కాకల్యో స్సంవాదో వికృతేష్వపి,
శుద్ధర్షభేణ సంవాదీ వరాళీమధ్యమస్తథా. (చతు. ప్ర)

వికృతిస్వరములలో సాధారణగాంధారమును, కైశికినిషాదమును; అంతరగాంధారమును కాకలి నిషాదమును, శుద్ధఋషభమును, వరాళిమధ్యమమును పరస్పరము సంవాదులగును.

(3) వివాది: రెండుస్వరములనడుమ నొకశ్రుతియుండితే ఆరెండుస్వరములును పరస్ప రము వివాదులగును. ఆవివాది శత్రువునకు సదృశమైనది.

ఉదా: రిగౌధనీ చశుద్ధేషు స్వరౌస్యాతాం వివాదినౌ,
సాధారణాంతరౌచైవ కైశికీ కాకలీ, స్వరౌ,
మిథోవివాదినౌజ్ఞేయౌ విక్వతేషుస్వరేష్వపి. (చ. ప్ర.)

శుద్ధస్వరములలో (రి–గ): (ధ–ని) ఇవిపరస్పరము వివాదులగును. వికృతస్వరములలో సాధారణగాంధారము లేక షట్శ్రుతి ఋషభమును, అంతరగాంధారమును; కైశికినిషాదము లేక షట్శ్రుతిధైవతమును, కాకలి నిషాదమును పరస్పరము వివాదులగును.

(4) అనువాది. వాది, సంవాది, వివాది, కానిస్వరములు అనువాదులగును. ఆ అనువాది భృత్యునివంటిది. ఈ వాది సంవాది అనువాది వివాదులనుగని పెట్టు మార్గమును యీ క్రింద జూపింపబడిన వీణాప్రస్తారపథకమున జూడుడు.

III

1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22



(5) మీదజెప్పియుండుట పరిశోధించిచేడెబ్బదిరెండు మేళములలో గలిగెడిరాగముల పాడుటయందు, 1. శుద్ధఋషభమునుండి శుద్ధగాంధారమునకు ఎక్కుట; 2. శుద్ధగాంధారమున నుండి శుద్ధఋషభమునకు దిగుట; 3. షట్శ్రుతిఋషభమునుండి అంతరగాంధారమునకు ఎక్కుట; 4. అంతరగాంధారముననుండి షట్శ్రుతిఋషభమునకు దిగుట; 5. శుద్ధధైవతమున నుండి శుద్ధనిషాదమునకు ఎక్కుట; 6. శుద్ధనిషాదముననుండి శుద్ధధైవతమునకుదిగుట; 7. షట్శ్రుతిధైవతమున నుండి కాకలినిషాదమునకుఎక్కుట; 8. కాకలినిషాదముననుండి షట్శ్రుతి ధైవతమునకు దిగుట; ఈ ఎనిమిది విధములందును వివాదిదోషములు గనబడుచున్నవిగావున, ఈ ఎనిమిది విధములు దక్క తక్కిన స్వరములను ఏరీతిగా బట్టిననురంజనము చెడదు.

6 ఈ ఎనిమిది విధములయిన వివాదిస్వర ఆరోహణ అవరోహణములు మొదటి చక్రమును జేరిన మొదటి ఆరుమేళములందును, ఆఱవచక్రమునుజేరిన 31, 32, 33, 34, 35, 36వ మేళములందును, ఏడవచక్రమునుజేరిన 37, 38, 39, 40, 41, 42వ మేళములందును, పరెండవచక్రమునుజేరిన 67, 68, 69, 70, 71, 72వ మేళములందును, ఒక్కొక్కచక్రము యొక్క మొదటిదియు, కడపటిదియునైన మేళములందును, అనగామీదజూపించిన మేళములలో

1, 6, 31, 36, 37, 42, 67, 72వ మేళములు దక్క తక్కిన 7, 12, 13, 18, 19, 24, 25, 30, 43, 48, 49, 54, 55, 60, 61, 66వ మేళములందును గనుబడుచున్నవి. ఈ నలువది (40) మేళములందును పాడునప్పుడు వాదివివాది లక్షణముల ననుసరించియేపాడుట సంప్రదాయము గానున్నది. అదిఎటులనిన, వివాదిస్వరమును అనేకముగా వర్జించియైనను. లేక శత్రువునకు సదృశమైన వివాదిస్వరమందు వాది, సంవాది, అనువాది స్వరములలోనేదైనయొక స్వరముయొక్క ఛాయను గమకముచే నెక్కించి (గమకములను కపటక్రియలచే) వివాదిని మిత్రునివలెజూపించియైనను పాడుటసంప్రదాయజ్ఞులవాడుకగానున్నది. ఇట్లునేయనియెడల వివాదిస్వర ప్రయోగముచే గానముయొక్క రంజనముచెడును. ఇదియే భరతమతంగాదిముునులమతము.

గ్రా మ ము

శ్లో. యథాకుటుంబినస్సర్వే ఏకీభూతాభపంతిహి,
తథాస్వరాణాం సందోహోగ్రామఇత్యభిధీయతే.

కుటుంబముగలవారు అనేకులుచేరి ఒకగ్రామమెట్లగునో అటుల మూర్ఛనయును, మూర్ఛనాభేదములవలన గలుగుమేళములును సంభవించుటకుపయోగములైన స్వరసముదాయనుల చేరికయే గ్రామమనబడును. ఈగ్రామముగాంధార గ్రామము, మధ్యమగ్రామము, షడ్జగ్రామము లని మూడు విధములనబడును. ఈ గ్రామముక్రమముగా గాంధారము, మధ్యమము, షడ్జములను స్వరములను మొదలుగాగలవి. (1) గాంధారగ్రామము షడ్జముమొదలు ధైవతమువరకుగల సరిగమపధ యను స్వరములు మూడేసి శ్రుతులును, నిషాదమునాలుగు శ్రుతులునుగలదియగును.

(2) మధ్యమగ్రామము: సోపాంత్యశ్రుతి సంస్థేస్మిన్మధ్యమగ్రామ ఇష్యతే.

పంచమము సాందీపినియనెడు తనదు మూడవ శ్రుతి స్థానమును జెంది 4, 3, 2, 4, 3, 4, 2 శ్రుతులను క్రమముగా పొందిన స, రి, గ, మ, ప, ధ, ని, యను స్వరములు గలదియగును.

(3) షడ్జగ్రామము: షడ్జగ్రామఃపంచమేస్యచతుర్థశ్రుతి సంస్థితే, పంచమము నాలుగు శ్రుతులతో గూడి 4, 3, 2, 4. 4, 3, 2 శ్రుతులను క్రమముగాపొందిన స, రి, గ, మ, ప, ధ ని. యనుస్వరములు గలదియగును. వీనిక్రమములను క్రిందగనుపింపబడిన శ్రుతిగ్రామ పథకమున గమనించిచూడుడు.

	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21	22
గాంధార గ్రామము			స			రి			గ			మ			ప				ధ				ని	
మధ్యమ గ్రామము				స			రి		గ				మ			ప				ధ			ని	
షడ్జ గ్రామము				స			రి		గ				మ				ప			ధ			ని	

(2) శ్లో గాంధారగ్రామమూచట్లే తదాతం నారదోమునిః.
ప్రవర్తతే స్వర్గలోకే గ్రామోసౌన మహీతలే. (రత్నాకరం.)

గాంధారగ్రామము స్వర్గలోకములో ప్రకాశించుచున్నది యనినారదులుచెప్పినట్లు శార్ఙ్గ దేవులచే రత్నాకరమున జెప్పబడియున్నది.

(3) ద్వౌగ్రామౌ విశ్రుతౌలోకే షడ్జమధ్యమసంజ్ఞికౌ, (భరతులు)

అనిభరతమునుఁబుచెప్పినట్లు ఆమునీంద్రునికాలమందే షడ్జగ్రామము, మధ్యమగ్రామము లను రెండు గ్రామములు మాత్రము వాడుకలోనుండినట్లు తెలియబడుచున్నది. పై జెప్పినరెండు గ్రామములును వాడుకయందున్నట్లు శార్ఙ్గ దేవులును జెప్పియున్నారు. రమారమి 400 సంవత్సర ములకు మునుపు గలిగిన సంగీతపారిజాతమను గ్రంథమందు

(4) మూర్ఛనాధారభూతాస్తేషడ్జగ్రామస్త్రిమూత్తమః (సంగీత పారిజాతం.)

ఈశ్లోకము చొప్పున ఆకాలమందే మధ్యమగ్రామము వాడుకలోలేనట్లును సంగీతజ్ఞులు శ్లాఘ్యముగా షడ్జగ్రామమును మాత్రము వాడుకలో బెట్టుకొనివచ్చినట్లును తెలియవచ్చు చున్నది.

(5) తథాహిమధ్యమగ్రామే త్రిశ్రుతిః పంచమఃఖలు,
అస్మాభిర్మధ్యమ గ్రామోప్యసత్ప్రాయఇతీర్యతే,
ఏక ఏవతుషడ్జగ్రామ ఇత్యవధార్యతే. (చతుర్దండిప్రకాశిక)

మధ్యమ గ్రామమునగల త్రిశ్రుతి పంచమమైనది లక్ష్యమార్గమువలన వరాళీమధ్యమ మగుచున్నది. కాబట్టి షడ్జగ్రామ మొకటియే గ్రహింపబడుచున్నదియని పెంకటమఖి జెప్పి యున్నారు.

మూర్ఛన

శ్లో. క్రమాత్స్వరాణాం సప్తానాం. ఆరోహాశ్చావరోహణం,
మూర్ఛనేత్యుచ్యతేతాస్తు ప్రతిమేళంచసప్తధా. (చతుర్దండి.)

క్రమముగా సప్తస్వరములయొక్క ఆరోహణమును, అవరోహణమును మూర్ఛనయని చెప్పబడుచున్నది. (1) ఆరోహణము. స రి, గ, మ, ప, ధ, ని యనియొక్కటి. (2) అవరోహణము. ని, ధ, ప. మ. గ, రి, స యని దిగుట. (మూర్ఛనయను శబ్దమునకువినువారిని మోహింపజేయుటయని యర్థము,

(2) షడ్జము మొదలు నిషాదమువరకు ఆరోహణమువలనను, నిషాదము మొదలు షడ్జమువరకు అవరోహణమువలనను మొదటిమూర్ఛన కలుగుచున్నది. ఇటులనే ఋషభము మొదలు మీదిస్థాయిషడ్జమువరకు ఆరోహణమువలనను, ఆషడ్జముమొదలు ఋషభమువరకు అవరోహణమువలనను రెండవమూర్ఛన కలుగుచున్నది. ఇటులనే గాంధారముమొదలైన స్వరము లొక్కొక్కటియందును ఒక్కొక్క మూర్ఛన కలుగుచున్నది. దీనిక్రమమును క్రిందజూడుడు.

ఆరోహణము	అవరోహణము
స రి గ మ ప ధ ని ,	ని ధ ప మ గ రి స .
రి గ మ ప ధ ని స ,	స ని ధ ప మ గ రి .
గ మ ప ధ ని స రి ,	రి స ని ధ ప మ గ .
మ ప ధ ని స రి గ ,	గ రి స ని ధ ప మ .
ప ధ ని స రి గ మ ,	మ గ రి స ని ధ ప .
ధ ని స రి గ మ ప ,	ప మ గ రి స ని ధ .
ని స రి గ మ ప ధ ,	ధ ప మ గ రి స ని .

ఇటుల సప్తస్వర స్వరూపములు గలవిగా జెప్పబొయ్యెడి డెబ్బదిరెండు మేళములలో నొక్కొక్కమేళములందును ఏడేసి మూర్ఛనలు వెంకటమఖివల్ల జెప్పబడియున్నవి.

తాసము

స్వరముల విస్తరింపు, లేక గుణించుట. అదిశుద్ధతానము కూటతానములని రెండు విధములగును. (1) ఒకరాగము ప్రకాశిల్లునట్లు జూపించుటయే శుద్ధతానము. (2) రెండురాగములు ప్రకాశిల్లునట్లు జూపించుటయే కూటతానము. ఈకూటతానము భాషాంగరాగ స్ఫూర్తిచేగలుగు తానమని కొందరెంచెదరు. భాషాంగరాగము తనజనకరాగస్వరములుగాక ఏదైన వేఱొకరాగాంగ రాగ స్వరమును మాత్రము విధించినట్లుపాడుటయే యగును. ఉదాహరణము. రాగాంగమైన

హరికేదారగౌళగీతములో భాషాంగరాగములతో జేర్చి జెప్పబడియున్న కాంభోజిరాగమువకు కైశికి నిషాదమేవచ్చును. అటులుండినప్పటికిని (స ని ధ సా) అను ప్రయోగమందుమాత్రము కాకలి నిషాదము రావచ్చునని విధించియున్నారు. తక్కినచోటులన్నియు కైశికి నిషాదమే రావలెను. ఇటువంటి భాషాంగరాగముచేత రెండురాగప్రకాశములు గలుగనేరవు గనుక లక్షణ కారులు జెప్పినట్లు కూటతానములలో ముందటి సగమందొక రాగమును, మరుసటి సగమందొక రాగమును ప్రకాశింపవలెను. భాషాంగరాగమువలన కూటతానమును రెండు రాగప్రకాశము గలదిగా నెంచుట సరికాదని దోచుచున్నది. కాంభోజిబోలిన భాషాంగరాగముల రాగాంగ రాగ గీతములలో జేర్చి విరచించిన వెంకటమఖియే కూటతానము భాషాంగరాగ ప్రకాశముగలదియని జెప్పవచ్చును. అట్లు చెప్పక రెండు రాగవ్యక్తి గలదియని జెప్పియుండుట నూహింపుడీ.

వర్ణము

శ్లో. గానక్రియోచ్యతే వర్ణస్స చతుర్ధా నిరూపితః
స్థాయ్యారోహ్యవరోహీచ స్థాయీ సంచారిణౌతథా.

వర్ణమనునది గానముయొక్క క్రియ. అది స్థాయి, ఆరోహి. అవరోహి, సంచారి యని నాలుగువిధములగును. (1) స్థాయి వర్ణము. ఏ స్వరమందు ప్రారంభించునో ఆ స్వర మందే తిరుగవచ్చి నిలిచెడి గానక్రియ స్థాయీవర్ణమగును. ఉదాహరణము: సా సా సా; సా సా సా; సా పా సా; స గ రి స; రి గ మ ప మ గ రి. (2) ఆరోహివర్ణము: ప్రారం భించిన స్వరమందుండి క్రమముగా నెక్కెడి గానక్రియ ఆరోహివర్ణ మగును. ఉదాహ రణము: సా రి గా; రి గ మ ప ధా. (3) అవరోహివర్ణము: ప్రారంభించిన స్వరమందుండి క్రమముగా దిగెడి గానక్రియ అవరోహివర్ణ మగును. ఉదా: స ని ధ ప మ గ రి; ని ధ ప మ గా; ధ ప మ గ రి సా. (4) సంచారి వర్ణము. పై జెప్పిన మూడు వర్ణములను కలిసెడి గాన క్రియ సంచారివర్ణ మగును. ఉదా: స మ గ ని దా; స ని ధ ప ధా; రి మ గ మ గ రి సా. ఈ కాలమందు పై జెప్పిన వర్ణక్రమముల ధాతువను స్వరములతో జేరిన మాతువను సాహిత్య ముల మాత్రము వర్ణ మెట్టని జెప్పుచున్నారు.

అలంకారము

శ్లో. క్రమేణ స్వరసందర్భ మలంకారం ప్రచక్షతే (రత్నాకరం.)

ఈ వర్ణ భేదములను అనుసరించి క్రమముగా స్వరముల జేర్చుటయే అలంకారము అనబడును. గానమునకు అందమును గలుగజేయునది అలంకారమని తాత్పర్యము. అహోబల

పండితునిచే తన సంగీత పారిజాతమున జెప్పబడిన ఏడు ప్రసిధలంకారములతో స్వరాళి[1] (సరళి) అనెడి ఝంపటా తాళముతో జేరిన అలంకారము ఒకటిని జేర్చి వెంకటమఖి ఎనిమిది అలంకార ములుగా జెప్పియున్నారు. (1) ఝంపటాలంకారము. ఇది ఝంపటా తాళముతో జేరినది. ఈ ఝంపటాతాళము[2] నాలుగక్షరకాలముగల ఒక లఘువును, రెండేసి అక్షరకాలముగల రెండు ద్రుతములును గలది యగును. ఇది రెండు మాత్రలు. స రి గ మ | ప ధ | ని స ।। స ని ధ ప | మ గ | రి స ।। ఇప్పుడు వాడుకలోనుండు సరళి, వరుసలు, జంట సరళి, జంట సరళి వరుసలు పై జెప్పిన ఝంపటాతాళాలంకారముగానే యున్నవి. (2) ధ్రువాలంకారము. ఇది ధ్రువ తాళముతో జేరినది. ఈతాళము ఆఱు అక్షరకాలములుగల లఘుశేఖరమును[3] నాలుగేసి అక్షర కాలములుగల రెండు లఘువులనుగలది. అంతు పదునాలుగు అక్షరముల కాలము స రి గ మ గ రి | స రి గ రి | స రి గ మ ।। (3) మత్యతాళాలంకారము. ఇది మత్యతాళముతో జేరి నది. ఈ తాళము నాలుగక్షర కాలముగల ఒక లఘువును రెండక్షరకాలముగల ఒక ద్రుతమును, నాలుగక్షరముగల ఒక లఘువును గలది. అంతు పది అక్షర కాలము. స రి గ రి | స రి | స రి

---

1. ఈ కాలమున వాడుకలో డెబ్బదిరెండు మేళములున్నప్పటికిని, పదునేనవ మేళమైన మాయామాళవ గౌళ మేళమునగల ఈ స్వరాళిని (సరళిని) మొట్టమొదట అభ్యాసమునకు ఎత్తుగొనియుండుటకు కారణమేమనిన? శుద్ధమధ్యమము ముఖ్యమగుటకును, ఋషభధైవత గాంధారనిషాద శుద్ధ వికృతస్వర భేదములో ఈమేళమునుజేరిన ఋషభ ధైవతస్వరములుదక్క ఎగ్గిన ఋషభ ధైవతములును, పెంచైన ధ్వనిగల గాంధార నిషాదములును లేవుగనుక ఇని పట్టుబడితే తక్కిన స్వరభేదములును సులభముగా పట్టుబడును. కాబట్టి యీ మేళస్వరములనే అభ్యాసము సేయవలెనని ప్రాచీన సంప్రదాయజ్ఞులు ఏర్పాటుజేసి యుండవచ్చును. ఇదిగాక మన పూర్వీకులు ఆస్తిక మతస్థులు గనుక మంగళమును గోరి నాశములేని శుద్ధ వికృతి స్వరములుగల ఈ మేళస్వరావళిని ప్రథమాభ్యాస మునకు ఎత్తుకొని యుండవచ్చునని సంప్రదాయజ్ఞులైన పెద్దలు జెప్పుచున్నారు.

2. వాడుకయందు ఈ ఝంపటాతాళమును ఆదితాళము అని జెప్పుట ప్రసిద్ధిగా నున్నది ఈ ఝంపటాతాళము చతురశ్రజాతి త్రిపుటయగును. ఈ ఆదితాళ లక్షణమును ఏకతాళాలంకారము జెప్పుచోట జూడుడు.

3. లఘుశేఖరము అనునది ఆఱక్షరకాలము గలది. నాలుగక్షరకాలముగల ఒక లఘువు రెండక్షర కాలముగల ఒక ధ్రుతము అని జెప్పక లఘుశేఖరమని వెంకటమఖి జెప్పిన తాత్పర్యమేమనిన? వైణికులు రంజనముగలుగుటకై లఘుశేఖరముయొక్క ఆఱక్షరములలో మొదటి అక్షరమున తాళ ఘాతకు బదులు వేసెడి పక్కమీటును తక్కిన రెండు లఘువుల మొదటి అక్షరములందు రెండు పక్క మీట్లును వేసుకొని ధ్రువతాళమును వాయించుటయే. ఈ మార్గము ఇప్పుడును వాడుకగా నున్నది. గాయనులును పై జెప్పిన వాడుకగానే ధ్రువతాళముల వేసుకొని పాడుచున్నారు.

గ మ ।। (4) రూపకతాళాలంకారము. ఇది రూపకతాళముతో జేరినది. ఈతాళము రెండు ద్రుతకాలముగల ఒక ద్రుతము, నాలుగద్రుతకాలముగల ఒక లఘువును గలది. అంతు ఆఱు అక్షరకాలము. స రి | స రి గ మ ।। (5) జంపెతాళాలంకారము. ఇది జంపె తాళముతో జేరినది. ఈ తాళము ఏడద్రుతకాలముగల ఒక లఘువును, ఒక అక్షరకాలము గల ఒక అనుద్రుతమును (విరామమును) రెండద్రుతకాలముగల ఒక ద్రుతమును గలది. అంతు పది యక్షరకాలము. స రి గ స రి స రి | గ | మా ।। (6) త్రిపుటతాళాలంకారము. ఇది త్రిపుట తాళముతో జేరినది. ఈ తాళము మూడద్రుతకాలముగల ఒక లఘువును, రెండేసి అక్షరకాలము గల రెండు ద్రుతములును గలది. అంతు ఏడద్రుతకాలము. స రి గ | స రి | గమ ।। (7) అట్ట తాళాలంకారము. ఇది అట్ట తాళముతో జేరినది. ఈ తాళము ఐదేసి అక్షరకాలముగల రెండు లఘువులును, రెండేసి అక్షరకాలముగల రెండు ద్రుతములును గలది. అంతు పదునాలుగు అక్షరకాలము గలది. స రి గా | సా రి గా | మా | మా ।। (8) ఏక తాళాలంకారము. ఇది ఏక తాళముతో జేరినది. ఈ తాళము రెండద్రుతకాలముగల ఒక ద్రుతముగలది. ఈ ఏకతాళము రంజనము గలిగింపదని ఏకతాళస్థానమునందు ఆది తాళము నుంచబడియున్నది. ఆదితాళము నాలు గక్షరకాలముగల ఒక లఘువుతో జేరినది. (స రి గ మ), ఈ అలంకారములు ఇప్పటి వాడుకలో నున్నవి. సూళాదిమార్గములైన పై జెప్పిన ధ్రువము మొదలుగల ఏడు తాళములును, ఝంపటా తాళమును, ర గ ణ మత్యమను తాళమునుదక్క తక్కిన తాళములను గీతములందు జేర్పదగదని వెంకటముఖి జెప్పియున్నారు. (సూళయను శబ్దమునకు గీతమని యర్థము.) సూళయనునది దేశీయపదము "లడయోరభేదః" అని యుండుటవలన సూడశబ్దములోగల డకారమునకు లకారము వచ్చినది.

గ మ క ము లు

సంగీత సాంప్రదాయజ్ఞులు గానముజేయునప్పుడు శుద్ధ వికృతి స్వరముల నాతములను ఏర్పడినట్లు బట్టక వినువారికి రంజనముగలుగుటకై మిక్కుటముగ స్వరములను గమకములతో జేర్చి పాడుటయే వాడుక.

శ్లో. (1) స్వరస్య కంపో గమకః శ్రోతృ చిత్తసుఖాపహాః (రత్నాకరము).
(2) స్వరస్వరంహిగమకః శ్రోతృచిత్త సుఖావహాః (చతుర్దండి ప్రకాశిక)

వినువారి చిత్తములకు ఇంపుగలుగునట్లు స్వరములు కదలించుటయే గమకమందురు. చెవులకింపుగలుగునట్లు ఏ స్వరమందును గమకముల నెక్కించవచ్చును.

(2) స్వీయస్థాన శ్రుతిగతాం ఛాయాం హ్యన్యాశ్రయామపి,
ఛాయాం గమయతీ త్యేష గమకః పరికీర్తితః. (చతుర్దండి.)

ఒక స్వరము ఏ శ్రుతియందు కలుగుచున్నదో ఆ శ్రుతినాదము వేఱుశ్రుతినాదచ్ఛాయ యును పొందజేయుటయే గమకమని చెప్పబడును (ఛాయా = శోభ.) ఈ గమకములు పదు నేను విధములని చెప్పబడి యున్నవి. ఇవి

తిరుపః స్ఫురితశ్చైవ కంపితోలీనఇత్యపి,
ఆందోలితో వలిశ్చాథ త్రిభిన్నః కురుళాహతౌ,
ఉల్లాసితః ప్లావితశ్చ హుంఫితో ముద్రితస్తథా,
నామితో మిశ్రితశ్చేతి భేదాః పంచదశ స్మృతాః (చతుర్దండి.)

1. (1) కంపితము. (—) ఒక స్వరమును ఒక అక్షరకాలము కదలించి దానికి డాసిన మీది స్వరముయొక్క ఛాయను వచ్చునట్లు జేయుట కంపితమగును. (కంపితము = కదలింపు.) (2) లీనము. ఒక స్వరమందే రెండక్షరకాలము నిలిచి కదలించి దానికి డాసిన మీది స్వరము యొక్క ఛాయను రప్పించి లయింపజేయుట లీనమగును. (లీనము = లయింపు, లేక సక్తము తగులజేయుట.) (3) ఆందోలితము. ఒక స్వరమందే నాలుగక్షరకాలమువరకు కదలించి దానికి డాసిన మీది స్వరముయొక్క ఛాయను రప్పించుట ఆందోలనమగును. (ఆందోలితము = ఊఁగడము). (4) ప్లావితము. ఒక స్వరమందే పది రెండక్షరకాలముకదలించి దానికి డాసిన మీది స్వరచ్ఛాయను రప్పించుటయే ప్లావిత మగును, (ప్లావితము = తేలుట)

2. (5) i స్ఫురితము. ( ) స స, రి రి మొదలగుచున్న ఆరోహణమునగల జంట స్వరముల వెనుకటి స్వరములందు రమారమి ముప్పాతిక అక్షరకాలము నిలిచి, దానిని గొట్టి దానికి డాసిన క్రింది స్వరముయొక్క ఛాయను రాజేయుట స్ఫురితమగును, ఉదాహరణము ∴ స స యొక్క వెనుకటి స ను గొట్టి ∴ స స ను సనిస అగునట్లు సేయుట. (స్ఫురితము = తోచుట లేక చలనము.)

ii ప్రత్యాఘాతము. (∴) స స, ని ని మొదలయున అవరోహణ జంట స్వరములందు రెండవ స్వరమును గొట్టి దానిమీది స్వరముయొక్క ఛాయను రాజేయుట ప్రత్యాఘాతమగును. ఉదా: ∴ స స యొక్క వెనుకటి స ను గొట్టి ∴ స స ను సరిస అగునట్లు వాయించుట. ఈ ప్రత్యాఘాతమును స్ఫురితమునకు మాఱుపాటుగా డోలము అని చెప్పబడియున్నది. డోలముయొక్క కదలింపును ముఖ్యములోపల నీరు పొరలునట్లుండునని చెప్పుచున్నారు. (డోలము = కదలింపు.)

(6) తిరుపము. (w) ఒక స్వరమందు అర అక్షరకాలము నిలిచి దానిని అదిమి దానికి డాసిన మీది స్వరముయొక్క ఛాయను రాజేయుట తిరుపమగును. (తిరుప్ = హింస పరచుట.) ఈ తిరుపము స్ఫోకు అని చెప్పుచున్నారు. (7) ఆహతము. ఇది రవ అనియు,

ఖండింపు అనియు రెండువిధములగును. (ఆహతము = కొట్టుట.) (i) రవ. (∧) ఏదైన నొక స్వరముననుండి రాల్చుకొని రాలెడు స్వర చ్ఛాయతో క్రింది స్వరమునకు వచ్చుట. ఉదా: ప మ అని దిగునపుడు ప ప̂ మ అని దిగుట.

(ii) ఖండింపు. ( ) ఒక స్వరముననుండి దానికి డాసిన స్వరము లేకనే వేఱొక క్రింది స్వరమునకు దిగునప్పుడు, నడిమినిగల ఏదైన నొక స్వరమును ఖండించి విడిచి, తోడనే దిగెడి స్వరమునకు ఖండింపబడిన స్వరముయొక్క ఛాయను గలుగజేయుట. ఉదాహరణము (మ రి = మ గ̌ రి), (పరి = ప గ̌ రి,)

(8) వళి. (∩) ఒక స్వరమును సుడియించిపట్టి, దాని మీది స్వరముయొక్క ఛాయను రాజేయుట. (వళి = సుడియింపు)

(iii) శి. ఉల్లసితము. దీనిని జారు అని చెప్పుచున్నారు. ఇది ఎక్కుజారు, దిగుజారు అని రెండువిధములగును. (i) ఎక్కుజారు: (/) ఒక స్వరముననుండి దానికి పైనిగల ఏదైన నొక స్వరమునకు ఎక్కునప్పుడు నడుమగల స్వరములను జారినట్లు రాచుకొని యేగుట. ఈ నడుమగల స్వరముల ఛాయ లోపల నణగియుండునేగాక, వ్యక్తముగా వినబడనేరదు. ఉదా: షడ్జమునుండి పంచమమున కెక్కునప్పుడు షడ్జమునందే, పంచమముయొక్క నాదము కలిగి, ఋషభ గాంధారస్వరములను లోపల నణగించుకొని యేగుటయే ఎక్కుజారువగును. (జారు = జారడము) (ii) దిగుజారు. (\) అవరోహణంబున వచ్చెడి ఈ గమకము ఎక్కుజారునకు ఎదురైనది. (10) హుంపితము. (గుంభితము) ఈ గమకము జారువును బోలినదే. వెడలినది మొదలు నిలుచువరకు నాదంబును హుం అని పెరిగించుకొని ఆరోహణ క్రమంబుగా నేగుటయును అవరోహణ క్రమంబుగా దిగుటయును గుంభితమగును. హుంపితము = హుం అని ధ్వనిని వర్ధిల్లజేయుట. (II) కురుళము. ఇది ఒడిగింపు, ఒరయిక అని రెండు విధంబులగును. (i) ఒడిగింపు, (x) ఇది నోటిపాటయందు జారువును బోలినదే. ఒక స్వర స్థానమందు దానికి పయినిగల డాసినదిగాని, లేక డాసిన రెండవ స్వరంబును గాని పలికించునట్లు సేయుట ఒడిగింపు అనబడును. ఉదా: ఋషభ స్వరమందు గాంధార స్వరంబునుగాని మధ్యమ స్వరంబునుగాని వీణలు పలికించునట్లు సేయుట.

(ii) ఒరయిక. (ఒరిక) (∽) ఒక మీది స్వరంబుననుండి క్రిందిస్వరంబులకు దిగునప్పుడు ఒక్కొక్క స్వరములకు వెంబడి దానికి డాసిన మీది స్వరముయొక్క ఛాయను గనుపింప వానిని రాచుకొని దిగుట ఒరిక యనబడును. ఉదా: స̆ ని̆ ధ̆ ప = స రి̆ ని̆ స ధ̆ ని̆ ప. (ఒరిక = రాచుట. (కురుళము = ముంగురులు.) ముంగురుల నుదుటబడక నెటుల ప్రక్క నొదిగించు

కొందురో అటువలె స్వరంబుల నొదిగించి పట్టుటకు ఒదిగింపు అని చెప్పుచున్నారు. (12) త్రిభిన్నము. వీణవాయించు సమయములో మంద్ర పంచమ సారణి తంత్రులందు అడ్డంబుగా డాచేతి వ్రేళ్ళను పెట్టుకొని వలచేతిచే మూడు తంత్రులను చేర్చి మీటుట త్రిభిన్నమగును. ఈ విధంబుగా రంజనమునకయి సేయుట గలదు. (13) ముద్రితము. నోటిని మూసుకొని పాడుటలో గలుగు స్వరముల కదలిక ముద్రితము అగును. ఈ గమకము నోటి పాటకుమాత్రము తగును. (14) నామితము. నాదమును తగ్గించి సూక్ష్మధ్వనితో పాడుటవలన గలుగు స్వరంబుల కదలిక నామితమగును. (15) మిశ్రితము పై చెప్పిన గమకంబులు రెండు మూడు కలసివచ్చునట్లు సేయుట మిశ్రితము అగును.[1]

శ్లో. స్ఫురితః ప్రతిఘాతశ్చ కంపితో లీనఇత్యపి,
ఆందోళితో వళిశ్చాథ హుంపితోల్లాసితౌ తథా.

ఈ శ్లోకంబున గమకంబులు పదియని చెప్పబడియున్నది. ఈ ప్రాచీన శ్లోకము సంప్రదాయజ్ఞులు చెప్పుచున్నారేగాక ఈ గ్రంథమందున్నదియని తెలియలేదు.

మేళము

శ్లో. సప్తభిశ్చ స్వరైః పూర్ణషడ్భిస్తై ష్షాడవోమతః,
ఔడవః పంచభిః ప్రోక్త ఏవం మేళస్త్రి ధామతః,
షాడవాఔడవాషడ్జం వినామేళానతే మతాః,
శుద్ధత్వ వికృతాభ్యాంచ ఇతిమేళామయోదితాః.

(సంగీత పారిజాతం.)

అని 400 వర్షములకు ముందుండిన అహోబలులు తనదు సంగీత పారిజాతంబులో మేళము సంపూర్ణము, షాడవము, ఔడవము లని మూడువిధంబులు. అవి శుద్ధ స్వర వికృత స్వరంబులతో నుండుననియు, షాడవ ఔడవములో షడ్జస్వరము వర్జింపబడదనియు చెప్పియున్నారు. రమారమి ఇన్నూటయేబది సంవత్సరములకు మునుపుండిన వెంకటమఖి ప్రసిద్ధమేళములు పంతొమ్మిది యని తన చతుర్దండి ప్రకాశికలో చెప్పియుండుటయుగాక, డెబ్బదిరెండు మేళములును, తానే కల్పించినట్లును చెప్పియున్నారు. ఈ డెబ్బదిరెండు మేళములు సిద్ధించుటకొఱకై క్రింద గనుపించినట్లు శుద్ధ వికృతి స్వరముల పేళ్ళను, తనచే గల్పింపబడిన వాని సంకేతాక్షరములతో చేర్చి నిరూపించియున్నారు. శుద్ధ వికృతి స్వరములు పదియూఱుగా నుండినప్పటికిని అవి గలి

---

1. ఈ గమకంబుల వీణలో వాయించి చూపించు విధము ఈ పుస్తకముయొక్క వేఱొకభాగమందు [illegible]లతో ప్రకాశపరచియున్నది.

గెడు స్థానములు పదిరెండు. ఆ పదియాఱు స్వరములును వాడుకలో గల సర్వరాగమేళ వీణ లోని పదిరెండు స్థానములలో గనుపింపబడుచున్నవి.

వీణలో మధ్యస్థాయి

1. మొదటి స్థానమున — క అను శుద్ధ ఋషభమును;
2. రెండవ స్థానమున — రి అను పంచశ్రుతి ఋషభమును, గ అను శుద్ధ గాంధారమును;
3. మూడవ స్థానమున — రు అను షట్శ్రుతి ఋషభమును, గి అను సాధారణ గాంధారమును;
4. నాల్గవ స్థానమున — గు అను అంతర గాంధారమును;
5. ఐదవ స్థానమున — మ అను శుద్ధ మధ్యమమును;
6. ఆరవ స్థానమున — మి అను ప్రతీ మధ్యమమును;
7. ఏడవ స్థానమున — ప అను పంచమమును;
8. ఎనిమిదవ స్థానమున — ధ అను శుద్ధ ధైవతమును;
9. తొమ్మిదవ స్థానమున — ధి అను పంచశ్రుతి ధైవతమును, న అను శుద్ధ నిషాదమును;
10. పదియవ స్థానమున — ధు అను షట్శ్రుతి ధైవతమును, ని అను కైశికి నిషాదమును;
11. పదునొకండవ స్థానమున — ను అను కాకలి నిషాదమును;
12. పదిరెండవ స్థానమున — స అను షడ్జమును కలుగుచున్నవి.

వీనిలో రెండవది మూడవదియైన స్థానములు కొన్ని సమయమున రి, రు అనెడి ఋషభములు గాను, కొన్నిసమయమున గ, గి అనెడి గాంధారములుగా నగుచున్నవి యనియు; తొమ్మిదవ పదియవ స్థానములు ధి, ధు అనెడిధైవతములుగాను, న, ని అనెడి నిషాదములుగాను అగుచున్నవి యనియు తెలియవచ్చుచున్నవి. ఒక సమయమునందే రెండవ మూడవ స్థానములు ఋషభములుగాను గాంధారములుగాను కానేరవు. ఇటులనే తొమ్మిదవ పదియవ స్థానములు ధైవతములుగాను, నిషాదములుగాను కానేరవు. ఇట్లు కానేరవనునది స రి గ మ ప ధ ని యనుటలో ఋషభమునకు పైన గాంధారమును, ధైవతమునకు పైన నిషాదమును రావలెననునియమమువలన స్పష్టమగును. స రి గ మ అనునది పూర్వాంగమనియు, ప ధ ని అనునది ఉత్తరాంగమనియు వెంకటమఖి చే చెప్పబడియున్నది. ఒకశ్రుతి, లేక స్థానము కొన్నివేళలలో ఋషభముగాను, కొన్ని వేళలలో గాంధారముగాను కావచ్చును. ఉదా: * 1, 2, 3, 4 ఐన సహోదరులు నలుగురు.

---

* ఈ ఉదాహరణము వెంకటమఖి జెప్పియున్నారు.

వారిలో మొదటివాని పేరు, ర. 4వ వాని పేరు గు. వీరలొకప్పుడును పిన్న పెద్దకానేరరు గావున వేరు పేరులందరు. నడుమగల ఇద్దఱును 1 (ర) మొదలుగా క్రమమున నొక్కక్కరు పిన్నలై 2 (గ) 3 (గి) అనియు, 4 (గు) మొదలుగా క్రమమున నొక్కొక్కరు పెద్దలై 3 (రు), 2 (రి) అనియు రెండేసి పేరులు వహించుచున్నారు. ర పెద్దవాడగునప్పుడు గ, గి, గు ఐన ముగ్గురిలో నొకడు పిన్నవాడై వెనుక రావచ్చును. రి పెద్దవాడగునప్పుడు గ, గి, గు ఐన ముగ్గురిలో నొకడు పిన్నవాడై వెనుకరావచ్చు. రి పెద్దవాడగు నప్పుడు గి, గు ఐన ఇద్దరిలో నొకడు పిన్నవాడై వెనుక రావచ్చును. రు పెద్దవాడగునప్పుడు గు అనువాడే పిన్నవాడగును. మరియు, గు పిన్నవాడగునప్పుడు ర, రి, రు ఐన ముగ్గురిలో నొకడు పెద్దవాడై ముందుగా వచ్చును. గి పిన్నవాడగునప్పుడు ర రి ఐన ఇద్దరిలో నొకడు పెద్దవాడై ముందుగావచ్చును; గ పిన్నవాడగునప్పుడు ర అనువాడే పెద్దవాడగును. కాబట్టి నడిమినిగల ఇద్దఱు పిన్నలుగాను పెద్దలుగా నగుటవలె పై ని జూపించిన 1, 2, 3, 4 స్థానములలో 1 మొదటి స్థానము ఎప్పుడును శుద్ధ ఋషభమే. అది గాంధారము కానేరదు. 4 నాల్గవస్థానము ఎప్పుడును అంతరగాంధారమే. అది ఋషభము కానేరదు. నడుమగల 2, 3 డవ స్థానములు కొన్నిసమయమున ఋషభములుగాను, కొన్ని సమయముల గాంధారములుగాను అగుచున్నవి. ఈ పూర్వాంగము వలెనే ఉత్తరాంగములోగల 8, ,9 10, 11వ స్థానములందు 8వ స్థానము ఎప్పుడును ధ అను శుద్ధ ధైవతమే. అది నిషాదము కానేరదు. 11వ స్థానమెప్పుడును ను అను కాకలి నిషాదమే. అది ధైవతము కానేరదు. నడుమగల 9, 10 యవ స్థానములు కొన్ని సమయములలో న ని అను నిషాదములుగాను అగుచున్నవి. ఈ వివరణముల క్రిందగనుపింపబడిన వాడుకలో గల శుద్ధ వికృతస్వరపథకమున జూడుడు.

1	2	3	4	5	6	7	8	9	10	11	12
ర	రి గ	రు గి	గు	మ	మి	ప	ధ	ధి న	ధు ని	ను	స

పై జెప్పబడిన శుద్ధ వికృతిస్వరములకు లక్ష్యజ్ఞులిచ్చిన నామములును, లక్షణజ్ఞులిచ్చిన నామములును, వీనికి వెంకటముఖివల్ల నివ్వబడిన ర రి రు మొదలైన సంకేతాక్షరములును క్రింద గనుపింపబడిన పథకమున జూడుడు.

VI

స్వరములు	లక్ష్యనామములు	లక్షణ నామములు	వెంకటమఖి ఇచ్చిన సంకేతాక్షరములు
షడ్జము	షడ్జము	షడ్జము	స
1 ఋషభము	గౌళ ఋషభం	శుద్ధఋషభం	ర
2 మొదటి వికృతి	శ్రీరాగఋషభం	పంచశ్రుతిఋషభం	రి
3 రెండవ వికృతి	నాటఋషభం	షట్శ్రుతిఋషభం	రు
1 గాంధారము	*ముఖారిగాంధారం	శుద్ధగాంధారం	గ
2 మొదటి వికృతి	శ్రీరాగగాంధారం	సాధారణగాంధారం	గి
3 రెండవ వికృతి	గౌళగాంధారం	అంతరగాంధారం	గు
1 మధ్యమము	శుద్ధ మధ్యమము	శుద్ధమధ్యమము	మ
2 దీని వికృతి	వరాళిమధ్యమము	ప్రతిమధ్యమము	మి
పంచమము	పంచమము	పంచమము	ప
1 ధైవతము	గౌళధైవతము	శుద్ధధైవతము	ధ
2 మొదటి వికృతి	శ్రీరాగధైవతము	పంచశ్రుతిధైవతము	ధి
3 రెండవ వికృతి	నాటధైవతము	షట్శ్రుతిధైవతము	ధు
1 నిషాదము	ముఖారినిషాదం	శుద్ధనిషాదము	న
2 మొదటివికృతి	శ్రీరాగనిషాదం	కైశికినిషాదం	ని
3 రెండవవికృతి	గౌళనిషాదం	కాకలినిషాదం	ను

*ముఖారి శుద్ధ స్వరములు గలదిగానుండియు వాడుకలో మాఱుబడియున్నది.

(కాని యిది సందిగ్ధము. షడ్జగ్రామమందలి సామవేదస్వరములు శుద్ధస్వరము లను కొన్నచో పాడుకలోని ముఖారిమాఱుపడలేదనవలెను. కనకాంబరి - 1వ మేళము - లోని స్వరములు శుద్ధములని గ్రహించిన తర్వాత ప్రస్తారవళమున వచ్చిన రెండవ సంపూర్ణ మూర్ఛనను 'శుద్ధముఖారి' గా ఈవల గ్రహించుట జరిగినది, 72 మేళముల ప్రస్తారపద్ధతిలోకలిగిన లోపము లలో ఇది మొదటిదనవచ్చును, (రా. అ.)

ఈ ప్రకృతి వికృతిస్వరముల మాఱుపువలనగలుగు రెబ్బదిరెండు మేళములు ప్రస్తారక్రమ ముగా గనుపింపబడుచున్నవి.

పూర్వాంగము ఉత్తరాంగములైన రగమ, పధనస అను శుద్ధ స్వరక్రమము వలన గలుగునది మొదటిమేళము.

ఇకను, ఒక పూర్వాంగమైన రగమ చేత ఉత్తరాంగమైన పధనస ను ప్రస్తరించితే

1 రగమ {
పధనస	రగమ పధనస	i
పధనిస	రగమ పధనిస	ii
పధనుస	రగమ పధనుస	iii
అనగా		
పధినిస	రగమ పధినిస	iv
పధినుస	రగమ పధినుస	v
పధునుస	రగమ పధునుస	vi

అని రగమ చేత మొదటి ఆఱు ప్రస్తారములుగలిగెను,

ఇటులనే

2 రగిమ చేత 6 ను;	5 రిగుమ చేత 6 ను;
3 రగుమ చేత 6 ను;	6 రుగుమ చేత 6 ను;
4 రిగిమ చేత 6 ను;	

అంతు 6×6 = 36 ప్రస్తారములు మ అను శుద్ధ మధ్యమ ప్రస్తారముచేత గలిగెను. వీనిని పూర్వ మేళములని చెప్పియున్నారు.

ఈరీతిగా మి అను వరాళి మధ్యమమునుచెట్టి ప్రస్తరించితే 1 రగమి యను పూర్వాంగముచేత ధన, ధని, ధను, ధిని, ధిను, ధును అని 6 ప్రస్తారములును.

2 రగిమి చేత 6 ను;	5 రిగుమి చేత 6 ను;
3 రగుమి చేత 6 ను;	6 రుగుమి చేత 6 ను;
4 రిగిమి చేత 6 ను;	

అంతు $6 \times 6 = 36$ ప్రస్తారములు గలుగుచున్నవి. వీనిని ఉత్తర మేళములు అని జెప్పియున్నారు.

మ మి వలన $36 \times 2 = 72$ మేళములు కలిగినవి.

శ్లో. ప్రతి మేళమపి స్పష్టం శ్రుతి ర్ద్వావింశతి స్తథా. (చతుర్దండి.)

అను నీ శ్లోకములో జెప్పియున్నట్లు డెబ్బది రెండు మేళములలో నొక్కొక్క మేళ మందును ఇరువది రెండు శ్రుతులుండుట స్పష్టమే. ఈ వివరము క్రిందగల మేళపథకమున జూడుడు.

VII

*పూర్వ మేళములు — 36

సంఖ్య	పూర్వాంగము			ఉత్తరాంగము		
	స్వర భేదము	శ్రుతి భేదము	పంచమ శ్రుతి	స్వర భేదము	శ్రుతి భేదము	శ్రుతుల మొత్తము
I	ఽ ర ఽ ఽ గ ☐ మ	3-2-4	4	ఽ ధ ఽ ఽ న స	3-2-4	22
II	ఽ ర ఽ గి ☐ మ	3-3-3	4	ఽ ధ ఽ ని స	3-3-3	22
III	ఽ ర ☐ గు ☐ మ	3-5-1	4	ఽ ధ ☐ ను స	3-5-1	22
IV	☐ ఠ ఽ గి ☐ ఎ	5-1-3	4	☐ ధి ఽ ని స	5-1-3	22
V	☐ ఠ ☐ గు ☐ మ	5-3-1	4	☐ ధి ☐ ను స	5-3-1	22
VI	# రు ☐ గు ☐ మ	6-2-1	4	☐ ధు ☐ ను స	6-2-1	22

*ఉత్తరమేళములు — 36

సంఖ్య	పూర్వాంగము			ఉత్తరాంగము		
	స్వర భేదము	శ్రుతి భేదము	పంచమ శ్రుతి	స్వర భేదము	శ్రుతి భేదము	శ్రుతుల మొత్తము
I	♭ర ♭ఎ ♭గ ♯మి	3-2-7	1	♭ధ ♭ఏ ♭న స	3-2-4	22
II	♭ర ♭ఎ ♯ మి	3-3-6	1	♭ధ ♭ని స	3-3-3	22
III	♭ర ♮గు ♯మి	3-5-4	1	♭ధ ♮ను స	3-5-1	22
IV	♮ఠ ♮ఎ ♯మి	5-1-6	1	♮ధి ♮ని స	5-1-3	22
V	♮ఠ ♮గు ♯మి	5-3-4	1	♮ధి ♮ను స	5-3-1	22
VI	♯రు ♮గు ♯మి	6-2-4	1	♯ధు ♮ను స	6-2-1	22

*శుద్ధ వికృతి స్వరములకు ఈ సంగీత సంప్రదాయ ప్రదర్శనిలో గనిపించియుండు అంగ్లేయ గుఱు తులు ఈ పథకములందు గనుపింపబడి యున్నవి.

పూర్వ మేళములకును ఉత్తర మేళములకును 'మ' అనునదే 'మి' అని మాఱుబడినదిగాక వేఱు వ్యత్యాసములేదు. ఇటుల 'మి' అను నొకస్వర వ్యత్యాసమువలన మేళమే మాఱుబడునో యనిన, ఒక కుండ నిండిన పాలలో కొంచెము పెరుగు పోసితే పెరుగగునట్లు మేళము వేఱుబడు చున్నది యని వెంకటమఖి జెప్పియున్నారు. ఒక పూర్వాంగమువలన గలుగు 6 మేళములు జేరి ఒక చక్రము అగుచున్నది. ఇటులనే శుద్ధమధ్యమముయొక్క 6 పూర్వాంగములవలన గలుగు 36 మేళములకు 6 శుద్ధ మధ్యమచక్రములనియు, వరాళి మధ్యమముయొక్క 6 పూర్వాంగ ములవలన గలుగు 36 మేళములకు 6 వరాళి మధ్యమ చక్రములనియు పేరు. వెంకటమఖి తనచే గల్పింపబడిన డెబ్బది రెండు మేళములు గౌరవమునకని జెప్పిరేని వృత్త రత్నాకరము యొక్క వృత్తప్రస్తారమునగల ఒక వృత్తమును, తాళప్రస్తారమునగల ఒక తాళమును వ్యర్థము కానేరదనుటవలె నిదియు గౌరవమునకుగా, కానేరవు అని సమాధానము జెప్పియున్నారు.

శ్లో. నహితత్కల్పనే ఫాలలోచనోఽపి ప్రగల్భతే. (చతుర్దండి)

అను శ్లోకరీతిగా తనచే కల్పింపబడిన రెబ్బదిరెండు మేళములకంటె నధికముగా గాని, తక్కువగా గాని నుడుటకన్నుగల పరమశివునిచేతను కల్పింప నలవికాదనియు;

తస్మాద్యథైక పంచాశద్వర్ణాస్యుర్మాతృకాభిదాః,
నహీయన్తే నవర్ధన్తే తథామేళాద్విసప్తతిః. (చతుర్దండి)

ఏబదియొక అక్షరములకుపై నధికరింప శక్యముకానేరదువలె మేళములను రెబ్బదిరెంటికిపై గలుగ వనియు తనదు చతుర్దండి ప్రకాశికలో జెప్పియున్నారు. ఈరీతిని రెబ్బదిరెండు మేళములను వెంకటమఖి కల్పించునపుడు వారికాలములో ప్రసిద్ధముగానుండిన మేళము లిరువదియందు కొన్ని టిని వీనితో జేర్చవలెనను నపేక్షచే ఒక్కొక్క మేళమునకును ఇన్నోసంఖ్యయని దెలియునట్లు గణితశాస్త్రమందు ఉపయోగింపబడివచ్చెడు కటపయాదిసంఖ్యలచే రెండు అక్షరపదములను ఆ యా మేళములకు మునుపు జేర్చియున్నారు. ఉదా: (1) మాయా మాళవగౌళ, (2) ధీర శంకరాభరణము; (3) చల నాట మొదలగునవి. కటపయాది సంఖ్యావిధులు

శ్లో. సంఖ్యాః అచశ్చనూన్యాని సంఖ్యాః కటపయాదయః
మిశ్రేతూపాంత్య హల్స్థాన్యోగణోయం తోయ హల్తు సస్వరః (జ్యోతిషం)

అను ఆర్ష వాచ్యరీతిగా (1) విడిగాయున్న ప్రాణాక్షరములును, హల్లక్షరములును పూజ్యముల గనుపించును. (2) మిశ్రాక్షరములైన జడ్డక్కరములలో పూర్వాక్షరములతో సంబంధించిన రెండవ యక్షరముయొక్క హల్లును సంఖ్యలో జేర్చక విడిచి రెండవదియైన ప్రాణ్యక్షరములను సంఖ్యలో జేర్చవలెను. ఉదా: (మిశ్ర అను పదములో శ్ అను హల్లును తోసి ర యను ప్రాణ్య క్షరమును సంఖ్యకు ఎత్తుకోవలెను. (3) అక్షరముల లెక్కించుటయందు "అంకానాం వామతో గతిః" (సూర్య సిద్ధాంతము.) అన్న సూత్రప్రకారము క్రిందనుండి ఏక, దశ స్థానములుగా గైకొనవలెను. ఉదా: (1) "మాయామాళవగౌళ" అనుటలో మా = 5, యా = 1, అగుట వలన మా అను 5 ఏక స్థానమందును, యా అను 1 దశస్థానమందు నుంచితే 15 అగును. (2) "ధీర శంకరాభరణము" అనుటలో ధీ = 9, ర = 2 అగుటవలన ధీ అను 9 ఏకస్థానమందును, ర అను 2 దశస్థానమందు నుంచితే 29 అగును. (3) "చలనాట" అనుటలో చ = 6, ల = 3 అగుటవలన చ అను 6 ఏకస్థానమందును, ల అను 3 దశస్థానమందు నుంచితే 36 అగును. (4) "గీర్వాణి" అనుటలో గీ = 3, ర్వా లో ర్ అను హల్లు తోయబడి వా = 4 చేర్చబడెను గనుక గీ అను 3 ఏక స్థానమందును, వా అను 4 దశస్థానమందు నుంచితే 43 అగును. ఈవిధము గానే తక్కినవి యూహ్యంబులు.

(11)

క ట ప యాది సంఖ్యా పథకము

1	2	3	4	5	6	7	8	9	10
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ
ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న
ప	ఫ	బ	భ	మ					
య	ర	ల	వ	శ	ష	స	హ	ళ	†

† కాది నవకము, టాదినవకము, పాదిపంచకము, యాద్యష్టకము - అని యప్పటి సంకేతము. కనుక ఞ - న అనునక్షరములు ఈపథకములో చేరవు. ఞ కారము ప్రత్యేకముగా నుడదు. నకారము పూజ్యముగా గ్రహింపబడును. కనుక 'కనకాంబరి' లోని 'కన' 10 సూచించగా 'వామలోగతి' ప్రకారము 01 యయి ఒకటిని దెలుపును. (రా. అ)

ఇటులుండగ గణితశాస్త్ర విధికి విరోధముగా హల్లక్షరములను సంఖ్యలో జేర్చుకొను నట్లును, ఋ అనుప్రాణాక్షరమును ర యను ప్రాణ్యక్షరముగా మార్చి దానికి దగినట్లు సంఖ్య జేర్చుకొన నట్లును ఈకాలమున వాడబడుచున్న 72 మేళముల లోపల ఏ మేళములను గణితశాస్త్ర విధుల విచారించక జేర్చియున్నారు. అవి యెవ్వి యనిన.

(1) చక్రవాకము, ఇది 26 అగుచున్నది. దీనిని 16 గాను,
(2) దివ్యమణి, ,, 18 ,, 48 ,,
(3) విశ్వంభరి ,, 44 ,, 54 ,,
(4) చిత్రాంబరి ,, 26 ,, 66 ,,
(5) ఋషభప్రియ ,, 60 ,, 62 గాను జేర్చియున్నారు.

18. అంతర గాంధార కాకలీ నిషాద నిరూపణము.

ప్రాచీన పద్ధతిలో శార్ఙ్గదేవులమతమున జెప్పిన శ్రుతిపథకమందు 14 స్థానములలో 19 శుద్ధ వికృతి స్వరములు గలిగినవి యనుటను కనవచ్చును. శార్ఙ్గదేవులకాలమందే మతంగమును

యొక్క రెండవ శ్రుతిని పొందిన అంతరగాంధారమును, షడ్జముయొక్క రెండవ శ్రుతిని పొందిన కాకలీనిషాదమును, అల్పప్రయోగములు గలవియని సంగీతరత్నాకరమందు జెప్పబడియున్నది. ఇటులనే రామామాత్యులును జెప్పియున్నారు. శార్ఙ్గదేవులకు వెనుకటివారును, వెంకటమఖికి ముందటివారునైన రామామాత్యులకాలమునకు మునుపే మధ్యమషడ్జముల రెండవ శ్రుతులును పొందిన అంతర గాంధార కాకలీనిషాదములు బొత్తిగా వాడుకలోనుండి తొలగినదనియు పిమ్మట నవి (అంతర గాంధార కాకలీనిషాదములు) మధ్యమ షడ్జముల మూడవ శ్రుతి స్థానములపొందినవి యనియు, రామామాత్యులు వీణలో పదిరెండు స్థానముల జెప్పుటవల్లను, చ్యుతమధ్యమ గాంధారము అని అంతర గాంధారమునకును, చ్యుత షడ్జ నిషాదమని కాకలీనిషాదమునకును పేరుపెట్టి యుండుటవల్లను స్పష్టమగును.

శ్లో. చ్యుతమధ్యమ గాంధార చ్యుతషడ్జనిషాదకౌ,
క్రమాదంతరకాకల్యోః స్థానే ప్రతినిధీ విదుః. (స్వరమేళకళానిధి)

రామామాత్యులకు వెనుకటివారైన వెంకటమఖి చ్యుతమధ్యమ గాంధారమని అంతరగాంధారమునకును చ్యుతషడ్జనిషాదమని కాకలి నిషాదమునకును జెప్పబడివచ్చిన నామములు తనకాలమునకు మునుపే లేక మాఱుబడినందువలన చ్యుతమధ్యమగాంధారము, చ్యుతషడ్జ నిషాదము అని జెప్పి నోపక మధ్యమ షడ్జముల మూడవ శ్రుతులందు గాంధార నిషాదములు ధ్వనించుటచేత అంతర గాంధారము కాకలీనిషాదము అను నామములనే నిర్ణయించినట్లుగా దెలియవచ్చుచున్నది. అవియే ఈకాలమందును వాడుకగా వచ్చుచున్నవి.

14. పంచమశ్రుతి ఋషభ ధైవత నిరూపణము.

ఇచ్చోట పంచశ్రుతి ఋషభము అనియు, పంచశ్రుతి ధైవతము అనియు జెప్పబడు రెండు స్వరములును, ఈకాలమున "చతుశ్రుతి ఋషభ" మనియు, "చతుశ్రుతి ధైవతము" అనియు జెప్పుచున్నారు. వానికి ఆనామములు (చతుశ్రుతి ఋషభ చతుశ్రుతి ధైవతములు) ఆదికాలములో నేర్పడి పిమ్మట నవి తొలగబడిన వివరమును ఇచట కొంత వివరింతుము.

పూర్వకాలములో శార్ఙ్గదేవుల మతమందు షడ్జము తననియత శ్రుతిని విడిచి తన మూడవశ్రుతి స్థానమందు చ్యుతషడ్జమైనప్పుడు శుద్ధ ఋషభము తన నియత శ్రుతియందే యుండుకొని తన మూడు శ్రుతులతో షడ్జముయొక్క నాలుగవ శ్రుతియైన ఒక శ్రుతిని జెంది చతుశ్రుతి ఋషభము అను వికారమును, పంచమము తన నియత శ్రుతిని విడిచి తన మూడవ

శ్రుతి స్థానమందు చ్యుత పంచమమైనప్పుడు శుద్ధ ధైవతము తన నియత శ్రుతియందేయుండుకొని తన మూడు శ్రుతులతో పంచమముయొక్క నాలుగవ శ్రుతియైన ఒక శ్రుతినిజెంది చతుశ్రుతి ధైవతము అను వికారమును పొందినవి. అవి బొత్తిగా తొలగిన వెనుక ఋషభము తన స్థానమును విడిచి తనకుపై నిగల శుద్ధగాంధారస్థానమును ఆశ్రయించి తనమూడు శ్రుతులతో ఆ శుద్ధ గాంధారముయొక్క రెండు శ్రుతులజెంది "పంచశ్రుతి ఋషభము" అమ నామమును, ధైవతము తన స్థానమును విడిచి తనకు పైనిగల శుద్ధనిషాద స్థానమును ఆశ్రయించి తన మూడు శ్రుతులతో ఆ శుద్ధ నిషాదముయొక్క రెండు శ్రుతులజెంది "పంచశ్రుతి ధైవతము" అను నామమును జెందినవి. ఇటులనే రామామాత్యులను.

శ్లో. లఘ్వ్యేతుకుత్ర చిచ్ఛుద్ధ గాంధారస్థాన మాశ్రయన్,
ఋషభః కీర్త్యతే స్మాభిః పంచశ్రుత్యృషభాహ్వయః,
శుద్ధే నిషాదే నామాన్యత్వాన్న్య తృంచశ్రుతి ధైవతః. (స్వరమేళకళానిధి)

అను శ్లోకరీతిగా పంచశ్రుతి ఋషభ, పంచశ్రుతి ధైవతములని తన స్వరమేళ కళానిధిలో కారణముతో జెప్పియున్నారు.

14. A. వేఱొకరు స్కాందములో తృతీయాధ్యాయమున

సంగ్రహ చూడామణియందు పరమశివుడు పార్వతికి ఉపదేశించినట్లు తెనుగున వచన రూపముగా ఎవరో వ్రాసియున్నారు అది యెటులనిన? ఋషభము మొదలు షడ్జమువరకుగల 12 స్థానములలో ఒక్కొక్క స్థానమునకును రెండేసి శ్రుతులుగా శుద్ధ ఋషభము మొదలు వరాళి (ప్రతి) మధ్యమ స్థానమువరకుగల 6 స్థానములకు $6 \times 2 = 12$ శ్రుతులును, శుద్ధధైవతము మొదలు కాకలీనిషాదము వరకుగల 4 స్థానములకు $4 \times 2 = 8$ శ్రుతులును పంచమ షడ్జములు రెంటికిని ఒక్కొక్క శ్రుతివంతున $1, 1 = 2$ శ్రుతులును అంతు 22 శ్రుతులుగా లెక్కజేసి ఈ లెక్కప్రకారము శుద్ధగాంధార స్థానమును జెందినది చతుశ్రుతి ఋషభమనియు, శుద్ధనిషాదస్థానమును జెందినది చతుశ్రుతి ధైవతమనియు చెప్పియున్నారు. ఈ వివరమును క్రింద గనుపింపబడియున్న పథకమున జూడుడు.



ఈ సంగ్రహ చూడామణిలోగల ఈ విషయములు స్కాందమున గనుబడమిం జేసియు, ఈ మార్గము సంగీతరత్నాకరము మొదలయిన ప్రాచీన గ్రంథములలో లేనందునను, భరతమతంగాది మునులు ఇరువదిరెండు శ్రుతులలో ఏ యే శ్రుతులందు ఏ యే స్వరములు ఉద్భవించినట్లు చెప్పి యున్నారో అట్లులేనందునను ఒక్కొక్క స్వరమునకు వివాదిదోషము లేర్పడుట వల్లను ఈ మతము నిజమని నమ్మిదగినది కాదని యెంచుటకు సందేహమేలేదు.

15. I. రాగము

శ్లో. యోసౌ ధ్వని విశేషస్తు స్వరవర్ణ విభూషితః,
రంజకోజన చిత్తానాం, సరాగకథితో బుధైః. (రత్నాకరం).
రంజక స్వరసందర్భో రాగఇత్యభిధీయతే. (సంగీతపారిజాతం)
రంజయంతి మనాంసీతి రాగాస్తే దశలక్షణాః. (చతుర్దండి ప్రకాశిక)

వినువారి చిత్తమును సుఖపరచి ఇచ్ఛించిసట్లు జేయు స్వరవర్ణముల చేరికకు రాగము అని పేరు. (రాగము = ఆస)

II. రాగములకు

శ్లో. గ్రహాంశ మంద్ర తారాశ్చ న్యాసాపన్యాస కౌతథా,
అపి సన్యాస వినాసో బహుత్వం చాల్ప తా తథా. (చతుర్దండి)

(1) గ్రహ, అంశ, మంద్ర, తార, న్యాస, అపన్యాస, సన్యాస, విన్యాస, బహుత్వ, అల్పత్వములను పదిలక్షణములు మతంగులు మొదలయిన మునీంద్రులచే జెప్పబడియున్నవి. వీని లక్షణములను సంగ్రహముగా జెప్పుచున్నాము. (1) గ్రహము. ఒక రాగము మొదట ఏ గ్రహముచే గ్రహింపబడుచున్నదో, ఆ స్వరమే గ్రహమనదగును. (గహము = గ్రహించుట.) రాగలక్షణము విధించుచో ఒక్కొక్క రాగమునకు ఈ ఈ స్వరము గ్రహమని విధింపబడియున్నది. ఒక రాగమునకు షడ్జముదక్క ఒక స్వరము గ్రహముగా విధించినచో ఆ గ్రహస్వరము ఏ స్వరముగా నుండినప్పటికిని షడ్జస్వర స్థానమునుంచియే పాడవలెను. షడ్జ గ్రహమునకు షడ్జస్వర స్థానమునే గొని పాడవలెను. ఈ పుస్తకములో ధుని భిన్న షడ్జరాగగీతము బౌళిరాగ శ్రీరంగ ప్రబంధము జూడుడు. ఇట్లు పాడుటయే గ్రహస్వరమగును. ఈ విధముగానే గ్రహస్వరలక్షణమును మున్నూరు సంవత్సరములకు మునుపుండిన గోవిందామాత్యులును తమ రాగ తాళ చింతామణి యను పద్యకావ్యములో జెప్పియున్నారు ఇట్లు గ్రహస్వరము పాడుట 400 సంవత్సరములకు మునుపు గలిగిన సంప్రదాయముగా నున్నది.†

(2) అంశము: ఒక రాగము పాడునపుడు ఆ రాగ రంజనమును ప్రకాశింపజేయుటయును, రాజువలె ముఖ్యముగానున్నదియునైన స్వరమే అంశమగును. అదియే జీవస్వరము. (3) మంద్రము: తగ్గు స్వరములవలన పాడుటయే మంద్రమగును. దీనినే మంద్రగతియందురు. (4) తారము: ఉచ్చ స్వరములచే పాడుటయే తారమగును. దీనినే తారగతియందురు. (5) న్యాసము: ఒక రాగమును పాడి ముగించు స్వరమే న్యాసమగును.

---

† ఈ గ్రహస్వర నియమము ఇప్పుడర్థములేనిది. పూర్వకాలమున నెప్పుడో వేఱు వేఱు షడ్జగ్రామ స్వరములకు వేఱు వేఱుగా తంతులనమర్చికట్టి, వ్రేళ్ళతోనో చిన్న పుల్లవంటి 'కోణము' తోనో వాయింపవలసిన హార్ప్ (Harp) వంటి వీణలో భిన్నరాగములను వాయించుసపుడు, స రి గ మ ప ధ ని స్వరతంత్రులలో ఒక్కొక్కదానికి ఆధారషడ్జముగా భావించుకొని నిర్వహించుచుండిరనుకోవలసియున్నది. ఇట్లు ఏర్పడినవే షాడ్జి ఆర్షభి మొదలైన యేడు ప్రాచీన జాతులని నాయూవా ఆధారషడ్జమును స్థిరమైన గ్రహస్వరముగా ప్రతిష్టించి గానవాదనములు సాగించు ఇప్పటిపద్ధతిలో ఈ రాగమునకిది గ్రహస్వరమని విధించు శాస్త్రము వట్టి ఆడంబరము మాత్రమే. (రా. అ.)

శ్లో. గ్రహాంశా యత్రనోచ్యేతే తత్రషడ్జం విదుర్బుధాః. (రత్నాకరం)

ఒక రాగమునకు గ్రహ అంశన్యాసములు చెప్పబడనియెడల షడ్జమునే గ్రహ అంశ న్యాసములుగా గొనవలెను.

(6) అపన్యాసము : ఒక రాగమును పాడునపుడు నడుమ నడుమ ముగించు స్వరము అపన్యాసమగును సన్యాస విన్యాసములు దీనిలోపల నణగియున్నవి యని భరతమునులవలన చెప్పబడియున్నది. (7) సన్యాసము : ఒక రాగమును పాడునపుడు మొదట పలుఖండములుగా విభాగించి ఒక్కొక్క ఖండమును ముగించు స్వరము సన్యాసమగును. (8) విన్యాసము : ఒక రాగమును పాడునపుడు దాని ఖండముల అవయవములుగా నుండు స్వరము విన్యాసమగును. (9) బహుత్వము : ఒక రాగమును పాడునపుడు ఒక స్వరమును మాటిమాటికి గ్రహించి పాడుట బహుత్వమగును. ఇది అలంఘన మనియు, అభ్యాసమనియు రెండువిధములగును. (i) ఒక స్వరమును విడువక పాడుట అలంఘనమగును. (ii) ఒక స్వరమును ఎడతెగక నుచ్చరించుట లేక నడుమ ఎడ విడిచి మాటి మాటికి నుచ్చరించుట అభ్యాసమగును. (10) అల్పత్వము : ఒక రాగమును పాడునపుడు ఒక స్వరమును అధికముగా నుచ్చరింపక నుండుట అల్పత్వమగును. అది లంఘనము, అనభ్యాసము, లని రెండు విధములగును. (i) పాడునపుడు ఒక స్వరమును బొత్తిగా నుచ్చరింపక విడిచి పాటుట లంఘనమగును. (ii) పాడునపుడు ఒక స్వరమును అభ్య సించునట్లు ఎడతెగక (లేక మాటి మాటికి) నుచ్చరింపక ఏదైన నొక సమయమున నల్పముగ నుచ్చరించుట అనభ్యాసమగును. ఈ పదిలక్షణములును పూర్వకాలమున నుండిన రాగములకే గాక ఇప్పటి కాలరాగములకు గ్రహ అంశన్యాసములైన మూడు లక్షణములు మాత్రము గలవని వెంకటముఖి తన చతుర్దండి ప్రకాశికలో చెప్పియున్నారు.

III. రాగవిభాగము : మార్గరాగము, దేశీరాగము అను రెండు భాగములచే పది విధ ములగును. వానిలో మొదటిది మార్గరాగము, (1) గ్రామరాగము, (2) ఉపరాగము, (3) రాగము, (4) భాష, (5) విభాష, (6) అంతరభాష, అని ఆఱు విధములగును. రెండవది దేశీరాగము (1) రాగాంగము, (2) ఉపాంగము, (3) భాషాంగము, (4) క్రియాంగము అని నాలుగు విధములగును. మార్గ రాగములను ప్రాచీనపద్ధతిలో జూడుడు. అవి గంధర్వ లోక మున గలవు. రత్నాకరములో మధ్యమగ్రామ షడ్జగ్రామ సంబంధమైన రాగములు 264 చెప్ప బడి యున్నవి. అవి అనుభవమున లేదని ఆ రాగముల దొలగించి దేశీరాగములలో ఇప్పటి కాల మందుగల లక్ష్యలక్షణములకును సరియైనదిగా వెంకటముఖిచే చెప్పబడిన రాగములే ఇచ్చోట చెప్పబడుచున్నవి.

IV. రాగాంగరాగము: రాగాంగరాగమనునది అనేకముగా గ్రామరాగముల ననుసరించి యున్న సంపూర్ణరాగము. ఇది జనక రాగము, మేళరాగమని చెప్పబడును. ఈ రాగాంగరాగము సంపూర్ణము, షాడవసంపూర్ణము, ఔడవసంపూర్ణము, వక్ర సంపూర్ణము గానుండును. (ఉదా.) షాడవసంపూర్ణము మూడవమేళము స రి మ ప ధ ని స, స ని ధ ప మ గ రి స. ఔడవ సంపూర్ణము మొదటి మేళము సా రి మ ప ధ సా, సా ని ధ ప మ గా రి రీ స్సా. వక్ర సంపూర్ణము పదియవ మేళము స గ మ ప్పా ని ధ ని స సా, స ని ధ ని పా ని ప మ గ గ రి రి సా. దీనిలో ధైవత వక్రము.

V. వెంకటమఖి ఈ రాగాంగ రాగంబులను ముందర చెప్పినట్లు శుద్ధ వికృతి స్వర ప్రస్తారంబులచే డెబ్బదిరెండు విధములుగా పంచి, ఒక్కొక్కటికిని లక్షణ శ్లోకంబును, లక్షణ గీతంబును జేసి ఆ గీత సాహిత్యంబులలో మొదటి ఖండమందు ఆయా మేళంబులకు గల శుద్ధ వికృతస్వరప్రతినిధులై చెప్పబడిన ర, రి, రు మొదలైన సంకేతాక్షరంబుల నొక్కొక్క ఆ వృత్తము యొక్క మొదటి అక్షరంబుగా నమర్చియు, రెండవ ఖండమందు ఆయారాగాంగ రాగంబుల పేళ్ళును, వానిలో జనించెడి ఉపాంగ రాగంబుల పేళ్ళును, ఆ యారాగాంగరాగము ఇన్నో చక్రంబున ఇన్నో మేళమను సంఖ్యయును, మూడవఖండమందు ఆ మేళములో జనించిన భాషాంగ రాగ నామంబులును అమర్చియున్నారు. వీనియొక్క వివరణము ఈ పుస్తకములో రాగాంగరాగ లక్షణగీతంబులలో జూడుడు. ఈ డెబ్బది రెండు రాగాంగరాగ నామంబులును వాని సాహిత్యంబుల మొదటి శబ్దంబులును అనుక్రమణికగా మూలవగౌళమేళజన్య ఉపాంగమైన గుండక్రియారాగగీతమందు చెప్పియున్నారు. ఆ గీతంబును ఈ పుస్తకములో జూడుడు. డెబ్బదిరెండు రాగాంగరాగములకు గల మూర్ఛనలు అనేకముగా నొకటి కొకటి భేదమై రంజన భేదము కలుగునట్లును, అభ్యసించువారికి వ్యక్తంబుగా భేదంబు దోచునట్లును పూర్వాచార్యులు ఏర్పరచియున్నారు. ఈ డెబ్బదిరెండు రాగాంగరాగముల పేళ్ళును, గణితశాస్త్ర విరోధమైన కొన్ని నామములతోను, అన్నియు స రి గ మ ప ధ ని స స ని ధ ప మ గ రి స అనియే ఇప్పటి వాడుకలోగల డెబ్బదిరెండు మేళ కర్తల పేళ్ళును దీనిక్రింద జూపించియున్న మేళపథకంబులో జూడుడు.

రాగాంగ రాగ పథకము.

వెంకటమఖిచే గల్పింపబడిన ఒక్కొక్క చక్ర సంజ్ఞలును, ఒక్కొక్క చక్రములోగల రాగాంగ రాగంబుల సంఖ్యలును ఈ మేళ పథకములో గనిపింపబడియున్నవి.

చక్ర సంజ్ఞలు :

ఇందు - 1, నేత్ర - 2, అగ్ని - 3, వేద - 4, బాణ - 5, ఋతు - 6, ఋషి - 7, వసు - 8, బ్రహ్మ - 9, దిశి - 10, రుద్ర - 11, ఆదిత్య - 12.

మేళ సంజ్ఞలు :

పా - 1, శీ - 2, గో - 3, భూ - 4, మా - 5, షా - 6.

పూర్వ మేళములు 72

ఇందు - ౧ - చక్రము		అగ్ని - ౩ - చక్రము.	
1. పా.	కనకాంబరి కనకాంగి	13. పా.	గేయహేజ్జిజ్జి గాయకప్రియ
2. శ్రీ.	ఘేనద్యుతి రత్నాంగి	14. శ్రీ	వాటీవసంతభైరవి వకుళాభరణం
3. గో.	గానసామవరాళి గానమూర్తి	15. గో.	మాయామాళవగౌళ
4. భూ.	భానుమతి వనస్పతి	16. భూ.	తోయవేగవాహిని చక్రవాకము
5. మా.	మనోరంజని మానవతి	17. మా.	ఛాయావతి సూర్యకాంతము
6. షా.	తనుకీర్తి తానరూపి.	18. షా.	జయశుద్ధమాళవి హాటకాంబరి

నేత్ర - ౨ - చక్రము		వేద - ౪ - చక్రము	
7. పా.	సేనాగ్రణి సేనావతి	19. పా.	ఝంకారభ్రమరి ఝంకారధ్వని
8. శ్రీ.	జనతోడి హనుమత్తోడి	20. శ్రీ.	నారీరితిగౌళ నటభైరవి
9. గో.	ధునిభిన్నషడ్జం ధేనుక	21. గో.	కిరణావళి కీరవాణి
10. భూ.	నటాభరణం నాటకప్రియ	22. భూ.	శ్రీరాగం ఖరహరప్రియ
11. మా.	కోకిలారవం కోకిలప్రియ	23. మా.	గౌరీవేళావళి గౌరీమనోహరి
12. షా.	రూపవతి	24. షా.	వీరవసంతం వరుణప్రియ.

బాణ - ఋ - చక్రము	బుతు - ౠ - చక్రము
25. పా. శరావతి మారరంజని	31. పా. కలావతి యాగప్రియ
26. శ్రీ. తరంగిణి చారుకేశి	32. శ్రీ. రాగచూడామణి రాగవర్ధని
27. గో. సారసేన సరసాంగి	33. గో. గంగాతరంగిణి గాంగేయభూషణి
28. భూ. హరికేదారగౌళ హరికాంభోజి	34. భూ. భోగచ్ఛాయానాట వాగధీశ్వరి
29. మా. ధీర శంకరాభరణము	35. మా. శైలదేశాక్షి శూలిని
30. షా. నాగాభరణం నాగానందిని.	36. షా. చలనాట.

ఉత్తర మేళములు 36.

ఋషి - ఌ - చక్రము	వసు - ఎ - వ చక్రము
37. పా. సౌగంధిని సాలగము	43. పా. గీర్వాణి గవాంబోధి
38. శ్రీ. జగన్మోహనం జలార్ణవము	44. శ్రీ. భవాని భవప్రియ
39. గో. ధాలివరాళి శూలవరాళి	45. గో. శివపంతువరాళి శుభపంతువరాళి
40. భూ. నభోమణి నవనీతము	46. భూ. స్తవరాజము షడ్విధమార్గిణి
41. మా. కుంభిని పావని	47. మా. సావీరము సువర్ణాంగి
42. షా. రవిక్రియ రఘుప్రియ.	48. షా. జీవంతిని దివ్యమణి $

బ్రహ్మ - ౯ - చక్రము		రుద్ర - ౧౧ - చక్రము	
49. పా.	ధవళాంగము	61. పా.	కుంతలము
	ధవళాంబరి		కాంతామణి
50. శ్రీ.	నామదేశి	62. శ్రీ.	రతిప్రియ
	నామనారాయణి		ఋషభప్రియ $
51. గో.	కాళిరామక్రియ	63. గో.	గీతప్రియ
	కామవర్ధని		లతాంగి
52. భూ.	రమామనోహారి	64. భూ.	భూషావతి
	రామ ప్రియ		వాచస్పతి
53. మూ.	గమకక్రియ	65. మూ.	శాంతకళ్యాణి
	గమనశ్రమ		మేచకళ్యాణి
54. షా.	వంశవతి	66. షా.	చతురంగిణి
	విశ్వంభరి $		చిత్రాంబరి $
దిశి - ౧౦ - చక్రము		ఆదిత్య - ౧౨ - చక్రము	
55. పా.	శామళ	67. పా.	సంతానమంజరి
	శామలాంగి		సుచరిత్ర
56. శ్రీ	చామరము	68. శ్రీ.	జోతిరాగము
	షణ్ముఖప్రియ		జోతిస్వరూపిణి
57. గో.	సుమద్యుతి	69. గో.	ధౌతపంచమము
	సిహ్లాంద్రమధ్యసుము		ధాతువర్ధని
58. భూ.	దేశిహ్లారవము	70. భూ.	నాసామణి
	హేమవతి		నాసికాభూషణి
59. మా.	ధామవతి	71. మా.	కుసుమాకరము
	ధర్మవతి		కోసలము
60 షా.	నిషధము	72. షా.	రసమంజరి
	నీతిమతి		రసికప్రియ.

$ ఈ మేళములు ఋషభాది సంఖ్యలకు విరోధముగాన్నవి

VI. ఉపాంగరాగము: ఇది రాగాంగ రాగమునజనించి తన జనక రాగమునకుగల శుద్ధ వికృతి స్వరములనే గలదియై ఔడవ షాడవ సంపూర్ణ వక్రములుగా నుండును. ఈ ఉపాంగ రాగము రాగాంగ రాగమునకు సొంత పుత్రుని బోలినది.

VII. భాషాంగరాగము: ఇది తాను జనించిన రాగాంగ రాగమునకుగల శుద్ధ వికృతి స్వరములనే గొనియుండినప్పటికిని అన్యరాగాంగ శుద్ధ వికృతి స్వరములలో లక్షణమున విధించి నట్లే, ఏదైన ఒకటి, లేక రెండు స్వరములను గొనియుండును. ఈ భాషాంగ రాగము రాగాంగ రాగమునకు స్వీకరించిన అన్యస్త్రీ పుత్రుని బోలినది.

VIII. క్రియాంగరాగము: దేశీరాగములు నాలుగు లోపల క్రియాంగమును జేర్చి వెంకటమఖి జెప్పియున్నారు. ఇప్పుడు క్రియాంగరాగము వాడుకలో లేనందున నిచట జెప్ప బడలేదు. ప్రాచీన పద్ధతిలో జూడుడు.

IX. సంపూర్ణము, షాడవము, ఔడవము: అని రాగములు మూడు విధములు. (1) సంపూర్ణము అనునది ఏడు స్వరములుగల రాగము (2) షాడవము అనునది ఆఱు స్వర ములు గల రాగము. (3) ఔడవము అనునది ఐదు స్వరములుగల రాగము.

X. వివాది స్వర దోష నివారణమార్గ నిర్ణయము. పై జెప్పినట్లే శుద్ధ వికృతి స్వర ప్రస్తరింపువలన గలుగు పూర్వమేళమందును, ఉత్తర మేళమందునుగల పండ్రెండు చక్రము లలో మొదటి చక్రమునగల ఆఱు మేళములలోను, ఏడవ చక్రమునగల ఆఱు మేళములలోను వచ్చు (స రి గ మ) అను శుద్ధ ఋషభ శుద్ధ గాంధార ప్రయోగములందును, పండ్రెండుచక్రములు గల ఒక్కొక మొదటి మేళములలో వచ్చు (ప ధ ని స) అను శుద్ధ ధైవత శుద్ధనిషాదప్రయోగము లందును వివాది దోషముగలుటవలన ఆరోహణమందు గాంధారమును వర్జించియు, అవరోహణ మందు ఉల్లసిత గమకముయొక్క రెండవ భేదమైన దిగుజారుతోను కురుళ గమకముయొక్క రెండవ భేదమైన ఒరయకతోను గాంధారమును జేర్చియు, (ఉదాహరణము) అవరోహణము స ని ధ ప మ గ రి స; ఆఱవచక్రమునగల ఆఱు మేళములలోను, పండ్రెండవ చక్రమునగల ఆఱు మేళములలోను వచ్చు షట్శ్రుతి ఋషభ అంతర గాంధార ప్రయోగములందును, పండ్రెండు చక్రములగల ఒక్కొక్క కడపటి మేళములో వచ్చు షట్శ్రుతి ధైవత కాకలీ నిషాద ప్రయోగములందును గలుగుచున్న వివాదిదోషముల ఆరోహణమందు తిరుపగమకమును నొక్కుచే షట్శ్రుతి ఋషభ ధైవతముల జేర్చియు, (ఉదా.) స రి గ మ ప ధ ని స; అవరోహణమందు షట్శ్రుతి ధైవత ఋషభముల వర్జించియు, లేక వీనితో నిషాద గాంధారముల వక్రముగా

జేర్చియు అంతు నలువది మేళములలో వచ్చు వివాదిదోషముల నిగ్రహించుటయే సంప్రదాయము. కొన్నిచోట్ల* స గ రి మ (స గ ర మ), (స రి గ రి మ), (స ర గ ర మ) అనియు, (ప ని ధ స), (ప న ధ స), (ప ధ ని ధ స), (ప ధ న ధ స), స మ రి గ మ (స మ రు గ మ), ప ని ధ ని స (ప ను ధు ను స), స ని ధ ని ప (స ను ధు ను ప) అను స్వర ప్రయోగములందు గమకములవలన వివాది దోషము తొలగును.

XI. వక్రరాగము : వక్రము అనునది స్వరములు క్రమముగా రాకనే క్రమము దప్పి వచ్చుట. ఉదా : మేఘరంజి అవరోహణము స ని మ గ స ర ని స. రి వక్రము. గౌళ అవరోహణము స ని ప మ రి గ మ రి స. గ వక్రము. సేనాగ్రణి ఆరోహణము స రి గ గ రి మ గ మ ప ని ధ స. మని వక్రం. రూపవతి అవరోహణము స ని ధ ని ప మ గ స. ధ వక్రము. ఫేన ద్యుతి ఆరోహణము స రి మ ప ధ ధ ప ని ని స. ని వక్రము.

XII. ఘన, నయ (రక్తి), దేశీయములని రాగము మూడు విధములు. (1) ఘనరాగమనునది ఘనమైన నాభిస్థానముగా గానక్రియలను చేయదగినది. ఇది శౌర్య వీర్యోత్సాహములు గల పురుషునిబోలినది. (2) నయరాగమనునది వినువారి చిత్తముల నీడ్చి రంజనమును జేయింపగలది. దీనిని రక్తిరాగము మార్గరాగము అని జెప్పుదురు. ఇది ఇంపు సొంపులుగల పలుకులచే చిత్తమును రంజింపచేసెడి స్త్రీలను బోలినది. (3) దేశీయము లేక ఔత్తరరాగము అనునది ఉత్తరదేశమునుండివచ్చి రంజనమును సేయు స్వభావముగలది. ఇది అన్యదేశములనుండివచ్చి ఇంపుగల పలుకులచే మనస్సును గైకొని మోహింపజేయగల భోగస్త్రీల బోలినది. ఈ ఘన, నయ, దేశీయరాగ శ్లోకంబుల గ్రంథవిస్తరభీతిచే ఇచట జెప్పలేదు.

16. తాళము : పాడునప్పుడు పాటయొక్క కాలప్రమాణమును కొలిచి చేతివలన గాని తాళయంత్రమువలనగాని కొట్టుటకు తాళమని పేరు. తాళము మార్గము, దేశీయము అని రెండువిధములగును. అవి దశప్రాణములను ఆధారములుగాగలవి, ప్రాణములనగా శరీరంబున కాస్పదంబులగు ప్రాణము మొదలైన పంచమహా ప్రాణంబులవలె కాలము మొదలు గ్రహము వరకు గల మహాప్రాణము లైదును, నాగము మొదలైన ఐదు ఉపప్రాణంబులవలె జాతి మొదలు ప్రస్తారమువరకుగల ఉపప్రాణము లైదును తాళంబునకు ఆధారంబులుగా నున్నవి. అవి——

---

*ఈ వక్రప్రయోగములుగల క్షుద్ర గాంధార నిషాదములను కురుళ గమక ప్రథమ భేదమైన ఒదిగింపుతో పట్టవలెను

శ్లో. కాలోమార్గః క్రియాంగాని గ్రహోజాతిః కళాలగుః,
యతిః ప్రస్తార కశ్చేతి తాళ ప్రాణా దశస్మృతాః.

1. కాలము, 2. మార్గము, 3. క్రియ, 4. అంగము 5. గ్రహము, 6. జాతి, 7. కళ, 8. లయ, 9. యతి, 10. ప్రస్తారము.

(1) కాలము: ఇది త్రుణ. లవ, కాష్ఠా, నిమిష, త్రుటి, ద్రుత, లఘు, గురు, ప్లుత, కాకపదములని పదివిధములగును వీనిలో నూరు తామరరేకులను దొంతిగాపెట్టి దానిలో నొక రేకును సూదిచే పొడుచుకాలము త్రుణము. అట్టి త్రుణములు 8 = లవము, లవములు 8 = కాష్ఠ, కాష్ఠలు 8 = నిమిషము, నిమిషములు 8 = త్రుటి, లేక అనుద్రుతము అనియు విరామము అనియు జెప్పుదురు. అది ఒక అక్షరకాలము. త్రుటి 2 = ద్రుతము (రెండక్షర కాలము) ద్రుతములు 2 = లఘు (నాలుగక్షర కాలము), లఘు 2 = గురు. (ఎనిమిది అక్షర కాలము) లఘు 3 = ప్లుతము (పండ్రెండక్షర కాలము), లఘు 4 = కాక పదము (పదియాఱు అక్షరకాలము). ఒక అక్షరకాలము అనునది ఒక లఘ్వక్షరమును ఉచ్చరించుకాలము. ఈ రీతిగా నాలుగు లఘ్వక్షరముల నుచ్చరించు కాలమునకు ఒక మాత్రయందురు అనుద్రుతము పాతికమాత్ర, ద్రుతము అరమాత్ర. లఘు ఒక మాత్ర; గురు రెండు మాత్రలు; ప్లుతము మూడు మాత్రలు; కాకపదము నాల్గు మాత్రలు. లఘు ఎల్లప్పుడును ఒక మాత్రగల నాలుగ క్షరకాలముగానే యుండదు. అది జాతుల ననుసరించి 3 4, 5, 7, 9 అక్షరకాలములుగానగును.

(2) మార్గము; ఒకటికొకటి భేదముగల కాల ప్రమాణములతో పాడెడి మార్గములకు మార్గము అని పేరు. అది దక్షిణ, వార్తిక, చిత్ర, చిత్రతర, అర్ధచిత్ర, అతి చిత్రములను ఆఱు విధములగును. 1/4 (పాతిక) మాత్రను ఒక కల (లేక కళ) గా గొనినది అతి చిత్రము. 1/2 (అర) మాత్రను ఒక కలగా గొనినది అర్ధచిత్రము. 1 (ఒ) మాత్రను ఒక కలగా గొనినది చిత్రతరము. 2 (రెండు) మాత్రలను ఒక కలగా గొనినది చిత్రము. 4 (నాలుగు) మాత్రలను ఒక కలగా గొనినది వార్తికము. 8 (ఎనిమిది మాత్రలను ఒక కలగా గొనినది దక్షిణము. శార్ఙ్గదేవులు రత్నాకరములో మార్గములు ధ్రువ, చిత్ర, వార్తిక, దక్షిణములను నాలుగువిధములగు ననియు, 1 (ఒక) మాత్రను ఒక కలగాగొనినది ధ్రువము; 2 (రెండు) మాత్రలను ఒక కలగా గొనినది చిత్రము; 3 (మూడు) మాత్రలను ఒక కలగాగొనినది వార్తికము; 4 (నాలుగు) మాత్రలను ఒక కలగాగొనినది దక్షిణము అనియు జెప్పియున్నారు.

(3) క్రియ: ఒక తాళముయొక్క ఆవర్తమునందు కొట్టు విసరుట ఎంచుట మొదలయిన వ్యాపారములచే ఒక తాళములోగల అంగములను జూపించుట క్రియ అనంబడును. అది

సశబ్దక్రియ, నిశ్శబ్ద క్రియ యని రెండువిధములగును. 1. సశబ్దక్రియ ఎడమచేతిని కుడిచేతిచే శబ్దముగలుగునట్లు గొట్టుట 2. నిశ్శబ్దక్రియ వ్రేళ్ళనే నెంచుట, కుడిచేతిని క్రింద విడుచుట లేక విసరుట, చుట్టుట మొదలైనవి. (i) ద్రుతముయొక్క క్రియ ఎడమచేతిని కుడిచేతిచేకొట్టుట. ఇది సశబ్దము. (ii) ద్రుతముయొక్క క్రియ ఎడమచేతిని కుడిచేతిచేకొట్టి కుడిచేతిని విసరుట. ఇది సశబ్దమును, నిశ్శబ్దముచు జేరినది. (iii) లఘుప్రయొక్క క్రియ ఒక అక్షరకాలము ఎడమ చేతిని కుడిచేతిచేకొట్టి ఒక లఘువులోగల తక్కిన అక్షరకాలమును ఎడమచేతిమీద కుడిచేతి చిటికెన మొదలైన వ్రేళ్ళను క్రమముగా బెట్టి యెంచుట (iv) గురువుయొక్క క్రియ ఎడమచేతిని కుడిచేతిచే గొట్టి మూడు వ్రేళ్ళచే నెంచి నాలుగక్షరకాలము కుడిచేతిని క్రింద విడుచుట. (v) ప్లుతము యొక్క క్రియ ఎడమచేతిని కుడిచేతిచే గొట్టి మూడు వ్రేళ్ళచే నెంచి నాలుగక్షరకాలము కుడి చేతినిచుట్టి నాలుగక్షరకాలము క్రింద విడుచుట. (vi) కాకపదక్రియ. ఇది నిశ్శబ్ద క్రియ. ఇది నాలుగక్షర కాలము కుడిచేతిని ఎడమప్రక్క కొనివచ్చి (సర్పిణి), నాలుగక్షరకాలము త్రిప్పికొని వచ్చి (కృష్ణ), నాలుగక్షరకాలము కుడిచేతిని మీదికెత్తి (పతాకము), నాలుగక్షరకాలము క్రింద బడ (పతితము) జేసుట ఈ అంగమును జేరిన తాళమును అమంగళమని కొందఱు వాడుకలో నుండి తొలగించి యున్నారు. (3) A. ఆవర్తము: ఒక తాళములోగల అంగములను ఒకతడవ చేయబడిన క్రియలంచుట్టు ఆవర్తమగును. సశబ్ద క్రియల తాళము వేయునప్పుడు ఒక్కొక్క అంగముల ప్రారంభమునందు చేతికొట్టులగుటచే ఒక్కొక ఆవర్తమందు ఎన్ని కొట్టులున్నవో అన్ని యంగములు ఆ తాళములోగలవని యెఱుగవచ్చును. ఉదా: ఒక తాళములో ఒక ఆవర్తము వేయునప్పుడు ఒక కొట్టును, మూడు వ్రేళ్ళచే నెంచుటయును, వెంబడి కొట్టి విసరుటయును, తిరుగనొకకొట్టును మూడువ్రేళ్ళచే నెంచుటయును గలిగినట్టయితే అది మూడు అంగముల తాళము మొదటి యంగము చతురశ్రజాతి లఘు. రెండవ అంగం ద్రుతం మూడవఅంగం చతురశ్రజాతి లఘు గనుక నిది చతురశ్రజాతి మధ్యతాళం. (2) ఒక తాళములో నొక ఆవర్తము వేయునప్పుడు ఒకకొట్టును రెండువ్రేళ్ళచే నెంచుటయును, వెంబడికొట్టి విసరుట యును తిరుగకొట్టివిసరుటయును గలిగినట్టయితే అది మూడంగంబులుగల తాళము. మొదటియం గము త్ర్యశ్రజాతి లఘు, తక్కినవి రెండుద్రుతంబులు గనుకనిది త్ర్యశ్రజాతి త్రిపుటతాళము. ఈరీతిక్రియలలో కొట్టుట యెంచుట మొదలైనవి ఒక్కొక్క అక్షరకాలంబునుగుఱించును. తాళము వేయుటలో శాస్త్ర బునకను వాడుకకును విరోధమై ఇప్పటికాలంబులో తప్పైన కొన్ని వ్యాపారంబులు ప్రకాశించుకొని యున్నవి. త్రిపుట చాపు, ఆటతాళచాపు, మిశ్రచాపు మొదలైన వానికి చాపు అని, శాస్త్రములో జెప్పబడని ఒక సాధారణమైన నామమునిచ్చి ఆయాతాళంబులకు శాస్త్రంబులలో నేర్పడిన క్రియల తగ్గించి వచ్చినారు ఉదా: త్రిపుట చాపు దీనిలో జాతి నామము జెప్పబడలేదు. ఆటులుండినప్పటికిని దీనియొక్క జాతి త్ర్యశ్రమని యెఱుగవచ్చును.

గనుక నీతాళమునకు ఏడు అక్షరకాలం; దీనిని జూపించుటకు ఎడమచేతిని గొట్టి కుడిచేతి వ్రేళ్ళ నెంచక, రెండుఅక్షరకాలము బెట్టియుండి తిరుగ నెడమచేతినిగొట్టి మూడక్షరకాలం కాచియుండుట త్రిపుటచాపు అని జెప్పుచున్నారు. ఇట్లు తాళము శాస్త్రవిధికి విరోధంబుగా వేయుటయుగాక త్ర్యస్రమను జాతినామమును విడిచినటులనే, త్రిపుటయను పేరును విడిచి శాపు (చాపు) అని మాత్రము జెప్పుచున్నారు. (శాపు అనునది కొట్టుతో మూడు అక్షరకాలముగాచి, నాలుగక్షర కాలము విసరుట.) దీనినే మిశ్రమని జెప్పువారును గలరు. (4) అంగము: ఒకతాళము యొక్క ఆవర్తములోగల అవయవంబులకు అంగము అని పేరు. (అంగము = అవయవము)

శ్లో. అనుద్రుతో ద్రుతశ్చైవ లఘు ర్గురు ప్లుత స్తథా,
కాకపాదం తథా ప్రోక్తం తాళాంగమితి షడ్విధం.

అనుద్రుత, ద్రుత లఘు, గురు, ప్లుత, కాకపాదములని ఆఱువిధంబులగును. వీనినిగుఱించి గుఱు తులు (సంకేతములు) ఉన్నవి. అనుద్రుతం, ⌣. ద్రుతము, ం. లఘు, |. గురు, ऽ. ప్లుతం, ३. కాకపాదం, ×. ఒకతాళం 100 అను గుఱుతులచేత వ్రాసితే దానిలో ఒక లఘు వును రెండు ద్రుతంబులును గలవియని యెఱుగనగును. పై జెప్పిన ఆఱు అంగములలో అను ద్రుతం, ద్రుతం, లఘు. అను నీమూడు అంగములలో ఇపుడు వాడుకలోగల ధ్రువము మొదలైన సూళాది ఏడుతాళంబులందును విలసిల్లుకొనియున్నవి. తక్కినవి దేశీయతాళంబులైన 128 తాళంబులలో విలసిల్లుకొనియున్నవి.

(5) గ్రహము॥ ఒక పాటలో తాళంబు నుపయోగించి యారంభించి యెత్తుటకు గ్రహము అని పేరు. గ్రహం = గ్రహణం, ఎత్తుట.) గ్రహము, సమ విషమంబులని రెండు విధంబులగును. (1) సమము, పాటయును తాళంబును ఒక్కటిగా నెత్తుటకు సమము అని పేరు. (2) విషమము। పాటయును తాళంబును సమంబుగా నెత్తక ముందు వెనుకగా నెత్తుట ఇది అతీతము, అనాగతమని రెండు విధంబులగును. (i) అతీతము, పాటమునుపును తాళము వెనుకను ప్రారంభించుట. (ii) అనాగతము, తాళము మునుపును పాట వెనుకను ప్రారంభించుట

(6) జాతి: తాళంబులను పంచు విధంబులకు జాతియని పేరు. మార్గతాళంబులైన చచ్చత్పుటము మొదలగు నైదు తాళములను ప్రాచీనపద్ధతిలో జూడుడు. వేఱ్వేఱు దేశంబు లలో గలిగిన పలువిధంబులైన తాళంబులకు దేశీతాళంబులని పేరు. అవి యనేకంబులు. వానిలో 120 తాళంబుల లక్షణంబులును, నామంబులును సంగీత రత్నాకరకారులు జెప్పి యున్నారు. ఆదేశీ తాళంబులలో జేరిన ధ్రువము మొదలైన ఏడు తాళంబులే 400 సంవత్సర ములకు పూర్వంబుననుండి అనేకంబుగా నేటి వరకు వాడుకలోనుండి వచ్చుచున్నవి.

శ్లో. ధ్రువోమఠ్యో రూపకశ్చ ఝంపా త్రిపుట ఏవచ,
అట తాళశ్చైకతాళ స్సప్తతాళాః ప్రకీర్తితాః.

(1) ధ్రువతాళము, ।ం।।; (2) మఠ్యతాళం, ।ం।; (3) రూపకతాళం, ం।; (4) ఝంపతాళం, ।ఽం; (5) త్రిపుటతాళం, ।ంం; (6) అటతాళం, ।।ంం; (7) ఏకతాళం, ।. జాతి త్ర్యశ్ర, చతురశ్ర, ఖండ, మిశ్ర, సంకీర్ణంబులని ఐదు. ధ్రువము మొదలైన ఏడు తాళంబులలో నొక్కొక్కటియును ఈ ఐదు జాతులలో జేరి గలుగు తాళంబులు $7 \times 5 = 35$. ఇప్పుడు వాడుకలోగల తాళంబులలో నుపయోగింపబడు అంగంబులందు అను ద్రుత ద్రుతంబులు రెండును మాఱుబడక నెప్పుడును అనుద్రుతం ఒక అక్షరకాలంబును, ద్రుతం రెండక్షరకాలంబులు గాగలవి. లఘువు ఏజాతిని యనుసరింపుచున్నదో ఆజాతుల నామములను అక్షరకాలమును జెందుచున్నది. ఇవ్విధ జాతి భేదంబులగునపుడు—

	జాతినామములు	అక్షరకాలము	లఘునామములు	అంగములు	మాత్రలు
i	త్ర్యశ్రం	3	త్ర్యశ్ర లఘు	ఴ	$\frac{3}{4}$ ముప్పాతిక మాత్ర
ii	చతురశ్రం	4	చతురశ్ర ,,	।	1 ఒక మాత్ర
iii	ఖండం	5	ఖండ ,,	।ఴ	$1\frac{1}{4}$ ఒకటింపాతిక
iv	మిశ్రం	7	మిశ్ర ,,	।।	$1\frac{3}{4}$ ఒకటిమూపాతిక
v	సంకీర్ణం	9	సంకీర్ణ ,,	।ఽ	$2\frac{1}{4}$ రెండుంపాతిక

ఈ ఐదుజాతులతో ఏడు తాళములు జేరి గలిగెడు ముప్పదియైదు తాళముల పేర్లును, అంగములను, అక్షరకాలమును క్రిందవ్రాయబడిన పఠకమున జూడుడు.

తాళము	అంగము	త్ర్యస్రజాతి	చతురస్రజాతి	ఖండజాతి	మిశ్రజాతి	సంకీర్ణజాతి
ధ్రువము	।ం।।	3,2,3,3=11	4,2,4,4=14	5,2,5,5=17	7,2,7,7=23	9,2,9,9=29
మత్యము	।ం।	3,2,3=8	4,2,4=10	5,2,5=12	7,2,7=16	9,2,9=20
రూపకము	ం।	2,3=5	2,4=6	2,5=7	2,7=9	2,9=11
ఝంప	।ం ం	3,1,2=6	4,1,2=7	5,1,2=8	7,1,2=10	9,1,2=12
త్రిపుట	।ం ం	3,2,2=7	4,2,2=8	5,2,2=9	7,2,2=11	9,2,2=13
అటతాళం	।।ం ం	3,3,2,2=10	4,4,2,2=12	5,5,2,2=14	7,7,2,2=18	9,9,2,2=22
ఏకతాళం	।	3	4	5	7	9

ఈ ముప్పది ఐదు తాళములును సూళాది తాళములందురు.

7. కళ : ఏక కళ, ద్వికళ, చతుష్కళ, అని మూడు విధములు. (1) ఏక కళ అను నది యథాశురకళ అని చెప్పబడును. అది ఒక క్రియ, ఒక అక్కరంబుగలది. (2) ద్వికళ ఒక క్రియ రెండు అక్కరంబులుగలది. (3) చతుష్కల. ఒక క్రియ నాలుగు అక్కరం బులు గలది.

8. లయ : గానముతోజేరి తాళము ఇంచుమించులేక నడచుటకు లయ యనిపేరు. అది విళంబలయ (చౌక), మధ్యలయ (సమం), ద్రుతలయ (వేగం) అని మూడువిధములు. (i) విళంబలయ అనునది ఏర్పడిన అక్షరక్రియతో మందగతిగా పాడుట (ii) మధ్యలయ అను నది ఏర్పడిన అక్షరక్రియలతో విళంబలయకు రెట్టింపు వేగముగలిగి సమగతిగా పాడుట. (iii) ద్రుతలయ అనునది ఏర్పడిన అక్కరక్రియలతో మధ్యలయకు రెట్టింపు వేగముగలిగి త్వరిత గతిగా పాడుట.

9. యతి : ఒక తాళములోగల అంగముల వ్యత్యాసమైన చేరికకు యతియని పేరు. అది (i) సమయతి, (ii) గోపుచ్ఛయతి, (iii) స్రోతోవహయతి, (iv) డమరు యతి, (లేక వేది మధ్యయతి), (v) మృదంగయతి (లేక యవ మధ్యయతి), (vi) విషమయతి, యని ఆఱు

విధములగును. i సమయతి అనునది ఒకతాళ ఆవర్తములోగల అంగములు ఒక రీతిగానే యుండుట. (సమముగాయుండుట) ఉదా : ౦ ౦ ౦ ౦ ౦ ౦ ౦ ౦. ఇటువలెనే తక్కిన అంగంబులను జూచుకొనేది. ii గోపుచ్ఛయతి అనునది అంగములు ఆవుయొక్క తోకవలె మొదట పెరిగి రానురాను తగ్గుకొనిబోవుట. ఉదా : ౩ ౨ ౧ ౦ ౦. iii స్రోతోవహాయతి అనునది అంగములు ఒక నదివలె మొదట కుఱుచయై రానురాను పెరుగుకొనిబోవుట. ఉదా : ౦ ౦ ౧ ౨ ౩. iv డమరు యతి అనునది అంగంబులు ఉడుకవలె నడుమ కుఱుచబడి రెండుప్రక్కలును పెరిగి యుండుట. ఉదా : ౩ ౨ ౧ ౦ ౦ ౦ ౧ ౨ ౩. దీనినే వేది మధ్యయతియనిజెప్పుదురు. v మృదంగయతి అనునది అంగములు నడుమపెరిగి యిరుప్రక్కలుకుఱుచగాయుండుట, ఉదా : ౦ ౦ ౧ ౨ ౩ ౨ ౧ ౦. vi విషమయతి అనునది అంగములు ఏలువిధములై కుఱుచబడియు పెరిగియు కలసియుండుట. ౧ ౦ ౨ ౦ ౩ ౧ ౨ ఒక తాళముయొక్క ఆవర్తములలోపల త్రికాలములైన గానక్రియలవలన పై జెప్పిన యతుల జూపింపవచ్చును అని సంప్రదాయజ్ఞులు జెప్పుచున్నారు.

10. ప్రస్తారము : ప్రస్తారము అనునది విస్తరించి గుణించుట, ఒక తాళములోగల అవయవముల అక్షరకాలముల గొని ఎన్ని విధముగా జేర్చి ప్రస్తరించి తాళభేదంబుల గల్పింప నగునని యెఱుగుట, ఉదా : ప్రస్తరించుక్రమము, ప్రస్తరించుటకు మొట్టమొదట బెట్టుకొనిన అంగమేదియో అదియే యథాంగము, లేక మూలాంగమందురు, ఆ మొదటి బంతినిగల పెద్ద అంగమునకు క్రింద పై గల పెద్ద అంగమునకు తగ్గిన సంఖ్యగల అంగమే బెట్టవలెను పెట్టిన అంగములో మిగిలిన సంఖ్యగల అంగముసు వామభాగమున నుంచవలెను, ఈ రెండవబంతిని గల పెద్ద అంగమునకు తగ్గిన అంగమును మూడవబంతిలో దానికి క్రింద నుంచవలెను, ఇందులో మిగిలిన సంఖ్యగల అంగమును వామభాగమున నుంచవలెను, ఇందులో మిగిలిన సంఖ్యగల అంగమును వామభాగమున నుంచవలెను. ఇటులనే ప్రస్తరించుకొని వచ్చుటలో మొదటి బంతిని బెట్టుకొనిన యథాంగ సంఖ్యకు తగిన తగ్గిన అంగములువచ్చినట్లయితే ప్రస్తారభేదములు లేవు, క్రింద లఘుప్రస్తారమువరకు గనిపించియున్న ప్రస్తారములను జూచి గమనించి ప్రస్తరించి జూచితే తెలియవచ్చును.

(1) విరామ ప్రస్తారము. ౦ ఇందులో భేదమొకటియే.

(2) ద్రుత ప్రస్తారను. ౦ ౦ ఇందులో భేదము రెండు. పాతాళసంఖ్య (విరామము) 2. మహాపాతాళసంఖ్య (అంగములు) 3.

(3) ద్రుత విరామ ప్రస్తారము. ఆ

ఒ ం

ం ఒ

ఒ ఒ ఒ ఇందులో భేదములు 4, పాతాళము విరామము 5, ద్రుతము 2, ద్రుతవిరామము 1, మహాపాతాళము (మూడు అంగములును జేరినది. 1, 2, 5) = 8.

(4) లఘు ప్రస్తారము 1 ఇది మూలాంగం

ఒ ఆ

ం ం

ఒ ఒ ం యథాంగం

ఆ ఒ ఇందులో భేదములు 8, పాతాళము విరామము 12

ఒ ం ఒ ద్రుతము 5, ద్రుత విరామము 2, లఘు 1.

ం ఒ ఒ మహాపాతాళము (నాలుగంగములును జేరినది)

ఒ ఒ ఒ ఒ 1, 2, 5, 12 =) 20.

(5) షోడశాంగ ప్రస్తార పాతాళ మేరు.

అంగము	భేదము	పాతాళము	మహాపాతాళము
విరామం	1	1	1
ద్రుతం	2	2	3
ద్రుతవిరామం	4	5	8
లఘు	8	12	20
లఘు విరామం	16	28	48
లఘు ద్రుతం	32	64	112
లఘు ద్రుత విరామం	64	144	256
గురు	128	316	572
గురు విరామం	256	702	1274

17. ఆలాపనము లేక ఆలప్తి :

శ్లో. తత్తాలావేషు సర్వత్రా ప్యాదావాక్షిప్తికా స్మృతా,
ఆక్షిప్తికైవ లోకేస్మిన్నాయిత్తమితి గీయతే. (చతుర్దండి ప్రకాశిక)

ఆలాపములో నెచ్చటను ఆక్షిప్తిక అను ఆలాపమే మొదటిదిగానున్నది. ఈ ఆక్షిప్తిక అనుదానినే ఆయిత్తము అని లోకులువాడెదరు. (1) ఆక్షిప్తిక లేక ఆయిత్తము.

శ్లో. పీనత్వేన యథాక్షిప్తం స్వనిర్వాహాయ భోజనం,
రాగేణాపి తథాక్షిప్తే త్యాదావాక్షిప్తికామతా. (చతుర్దండి ప్రకాశిక)

ఒకడు తాను పెరుగుటకై ఎట్లు భోజనము నపేక్షించునో అటులనే రాగము తాను వృద్ధిజెందుటకై ఆక్షిప్తికను అపేక్షించుచున్నది. గనుక రాగముయొక్క ఆరంభమందు మధ్యషడ్జమును ఆక్షిప్తికగా గొని మంద్రస్థాయియందును, మధ్యస్థాయి ఋషభ గాంధారస్వరము లోపలను గానముయొక్క క్రియను (వ్యాపారమును) జేసి రాగమునకును గాయకుని శక్తికిని దగినట్లు తారస్థాయి ఋషభగాంధార మధ్యమ పంచమముదాక నొకసారి పాడుకొనిపోయి మఱియు దిరిగి మధ్యస్థాయి షడ్జమునకువచ్చి పూర్తిసేయవలెను, ఇట్లు మీదబోయి వచ్చుటకు ఆక్షిప్తిక, లేక ఆయిత్తము అని జెప్పుదురు. (ఆక్షిప్తిక = (కొంచెము ముందుగా) ఱువ్వుట. ఆయిత్తము = (ఆరంభించుటకుగల) సన్నద్ధము లేక ప్రయత్నము. (2) మొదటి రాగవర్ధని లేక ఎడుపు; మొదటి విదారి లేక ముక్తాయి. (రాగవర్ధని = రాగమును పెంచుట. ఎడుపు = ఎత్తుట).

శ్లో. ఆక్షిప్తికానంతరంతు కర్తవ్యారాగవర్ధనీ,
ఇయమేవ జనైర్లోకే ఎడుప్పిత్యభిధీయతే,
తతోవిదారీ గాతవ్యాలోకే ముక్తాయిసంజ్ఞికా. (చతుర్దండి ప్రకాశిక)

పై జెప్పినట్లు ఆక్షిప్తికయైనతోడనే మొదటిరాగవర్ధనిని సేయవలెను. అది మధ్య షడ్జమునుండి వెడలి రాగమును పెంచుపనిని ముఖ్యముగా మంద్రస్థాయియందును అప్పటప్పటికి డాసిన స్థాయి యందును జేయవలెను. ఈ విధముగా సేయుటయందు స్వరములను గమకభేదములతో బట్టి ఉచితమైన వర్ణాలంకారముల నుపయోగించి విళంబకాలమే ముఖ్యముగా (చౌకముగా) పాడు నప్పుడు ఎడనెడ ద్రుతమధ్యమ కాలముల నిమిడించి ఆలాపింపవలెను, రాగ స్వరూపము వెలయునట్లు నిడిపింపగల స్వరముల నిడిపించి, తొలగింపగల స్వరముల దొలగించి, బహుత్వమీయగల స్వరముల అల్పముగాబట్టక, అల్పత్వమీయగల స్వరముల బహుత్వముగాబట్టక, తీరో

హీనావరోహణములలో వక్రములు గనుబడితే వానికిదగినట్లు వక్రముగా సంచరించి, రాగచ్ఛాయను జెఱుచు వివాదిస్వరములబట్టక, లేక గమకములచే వానిని వంచించి రంజనము గలుగునట్లు బట్టి, అన్యరాగస్వరములు కలయకను పాడి, పిమ్మట ద్రుతకాలముగానే పాడి పై జెప్పినట్లే తారస్థాయికేగి క్రమ్మఱతిరిగి క్రమముగా మధ్యషడ్జమునకు చీల్చుకొనిరావలెను. ఇట్లు తిరిగి చీల్చుకొనివచ్చుదానినే విదారి లేక ముక్తాయి అనిజెప్పుదురు. (విదారి = చీల్చగలది.) (3) రెండవ రాగవర్ధని, రెండవవిదారి: ఇది మొదటి రాగవర్ధనివలె తిరుగజేసుటయందు వేఱు విచిత్ర కల్పనలతో గమకవర్ణ అలంకారములు విలసిల్లునట్లు పనిజేసి ముఖ్యముగా మధ్యస్థాయియందును, మాటిమాటికి తక్కిన స్థాయిలయందును ఆలాపించి పిమ్మట తారమధ్యమ పంచమము వరకేగి అక్కడనుండి చీల్చుకొని క్రిందదిగవలసినది (4) మూడవరాగవర్ధని, మూడవ విదారి: ఇది పైగమనించినట్లు జేయుటలో ముఖ్యముగా పైస్థాయి స్వరములందే పనిజేయవలసినది. కొందఱు మూడుసార్లు రాగవర్ధని విదారికలనుపాడక రెండుసార్లే పాడి మూడుస్థాయిల స్వరములందును కలసిపాడి విడుచుటయును దప్పని జెప్పుచున్నారు.

శ్లో. యథాయోగ్యం సమూదాయ విన్యసేన్మధ్య షడ్జకే.

5. స్థాయి:

1. ఆరోహణస్థాయి: స్వరసంచారము జేయుటలో ఒకస్వరమున నారంభించి మఱియు ఆస్వరమునందేవచ్చి ముగించితే ఆస్వరమస్థాయి అనబడును. 1. మొదట మధ్యషడ్జస్థాయిని గనిపించుకొని దానికి పైనుండు స్వరములనంటక మంద్రస్వరములందును మంద్రషడ్జమందును పనిజేసి మధ్యషడ్జమునకువచ్చి కొంత నిలిచి మఱియు మధ్యషడ్జముననుండియే వెడలి మంద్ర షడ్జమువరకు పనిజేసి మధ్యషడ్జమున వచ్చినిలుచుట మధ్యషడ్జస్థాయి ఆలాపమగును. 2. వెనుక మధ్యస్థాయి ఋషభమును స్థాయిగాజెట్టుకొని ఈ ఋషభమునకు పై నిగల స్వరములలో నొకటిని ముట్టక క్రింది ఋషభమువఱకు పై నిజెప్పినట్లు రెండుసార్లు సంచారముజేసి విడిచి మధ్యఋషభమున న్యాసముజేసి; 3. మఱియు మధ్యస్థాయి గాంధారమును స్థాయిగా గైకొని మీది స్వరముల నంటక క్రిందిగల స్వరములందే పురుపుజెప్పినట్లు రెండుసార్లు సంచారముజేసి తిరిగి ఆగాంధారమందే న్యాసముజేసి ఈప్రకారమే, 4. మధ్యమ; 5. పంచమ; 6. ధైవత; 7. నిషాదము; 8. తారషడ్జమువరకు క్రమముగా రెండుసార్లు సంచారముజేసి తిరిగి ఆయాస్వరములందే న్యాసముజేయవలెను.

(ii) అవరోహణస్థాయి: 9 తరువాత తారషడ్జమును స్థాయిగాగొని దానికి క్రిందగల స్వరములనంటక షడ్జమందును, దానికిమీదగల తారస్థాయి స్వరములందే (ఆరోహణమునకు జెప్పినట్లు) రెండుసార్లు సంచరించి ఆతార షడ్జమందే న్యాసముజేసి, 10. పిమ్మట మధ్యస్థాయి

నిషాదమును స్థాయిగాగొని ఆనిషాదమందును దానికిమీదగల స్వరములందే రెండుసార్లు సంచారము జేసి మధ్యనిషాదమందు న్యాసముజే"; ఈ ప్రకారమే, 11. ధైవతము, 12. పంచమము; 13. మధ్యమము; 14. గాంధారము; 15. ఋషభములను క్రమముగా స్థాయీలుగా గైకొని పై జెప్పినట్లు రెండు రెండు సంచారములను న్యాసములును జేసి; 16. మధ్యషడ్జమును స్థాయిగాగొని సంచారములు రెండుజేసి తారస్థాయిలోనుండి చిల్చుకొని (విదారికగా) దిగవలెను. ఆరోహణస్థాయీలు పాడునప్పుడు ఆ యా స్థాయీ స్వరములకు మీదగల స్వరములలో నొకటియు నుపయోగింపదగదు. అవరోహణస్థాయీలు పాడునప్పుడు ఆయాస్థాయి స్వరములకు క్రిందగల స్వరములలో నొకటియు నుపయోగింపదగదు. అవరోహణ స్థాయీలుపాడుట ద్రుతకాలముగానే యుండవలెను. దీనియందు వర్జస్వరముల తొలగించి, ఆరోహణావరోహణ స్వరములననుసరించి స్వరముల అల్పత్వబహుత్వ దీర్ఘత్వ హ్రస్వత్వముల గమనించి, గమకముల చేతను నానావిధ వర్ణాలంకారములచేతను రాగము అను రామను (స్త్రీని) భూషణవతియు, మనోహరియుగా తోపించి వినువారి మనసుకరగి మోహించునట్లు సేయవలెను.

శ్లో. యత్రోపవిశ్యతే తానఃస్వరేస్థాయీ సకథ్యతే. (చతుర్దండి).

మీదగనిపించిన సంచారులను తానములని వచించి, తానములుండెడు స్వరము స్థాయి అనబడునని యు వెంకటమఖి జెప్పియున్నారు. (6) నాలుగవరాగవర్ధని, నాలుగవ విదారిక : ఇది రెండవ మూడవ రాగవర్ధని విదారికలబోలినదే. (7) మకరిణి : రంజనాస్పదమైన జీవస్వరమును స్థాయిగాబెట్టుకొని ఆస్థాయిని అల్పముగా జూపించి పైన ఒక స్వరమందు ముగించి, తిరుగ ఆలాపనముజేసి మునుపు ఎత్తిన స్థాయీస్వరమునే జూపింపవలెను. ఈరీతిగానే మూడుసార్లు ఆలాపనముజేసి, నాలుగవసారి ఇటుల ఆలాపించుకొని మంద్రమునుండి తారమువరకు ఆలాపనముజేసుకొని మధ్యషడ్జమున ఆలాపనమును ముగించవలెను. దీనినే భరతమునీంద్రులు మకరిణి అని జెప్పియున్నారు.

శ్లో. సాధారణం సర్వరాగేష్వేతదాలాప లక్షణం. (చతుర్దండి ప్రకాశిక)

పైగనిపించిన ఆలాపలక్షణము సకల రాగములకును సాధారణమైనదని వెంకటమఖి జెప్పియున్నారు. (8) ఆలాపనజేయుటలో తానం తానం తా అని ఆలాపించవలెనే గాని వేరు శబ్దోచ్చారణములు తగదని పూర్వాచార్యుల సమ్మతము. తానంతా అని విళంబముగా నాలాపనమున సేయునపుడు తానంతా అను అక్షరములు నెగ్గియుండక ఆకార అంకారములు దీర్ఘోచ్చారణములుగా నుండవలెను. సముద్రము ఎన్ని నదులు జేరినప్పటికిని ఎప్పటివలె నెట్లు ప్రకాశింపుచున్నదో, అటులనే ఎడనెడ ద్రుతమధ్యమకాలములు కొంత కొంత కలసి ఆలాపనము జేసినప్పటికిని చౌక (విళంబ) కాలమే స్థాయిగా ప్రకాశింపవలెను. కేవల విళంబకాలముగానే ఆలాపనము

జేసినట్టయితే శ్రావ్యముగా నుండదని సంప్రదాయజ్ఞుల సమ్మతము. (9) మధ్యమకాలము : తానం తా తానన్న తా నంన ఆని కొంత కొంతగా నెగ్గుకొని మధ్యకాలము గానముసేయునప్పుడు న్యాసము జేయునెడల కొంత విళంబకాలము రావచ్చును. దీనిలో మధ్యమకాలమే స్థాయిగా ప్రకాశింపవలెను. (10) ద్రుతకాలము తానంతా అని పాడుటలో విడివిడిగా ఆకార అంకారం బుల ఇమిడించి నాభితానముగా ద్రుతకాలము పాడునప్పుడు ద్రుతకాలమే స్థాయిగా నుండవలెను. న్యాసముజేయునప్పుడు మధ్యమ విళంబకాలంబులు రావచ్చును. ఈ ద్రుతకాలమునే ఘనం పాడుటందురు. ఈ మధ్యమ ద్రుతకాలములకును ఆ ఆలాపలక్షణమే.

18. తాయము : (తాయము = ఒక స్వరమును స్థాయిగా గొనుట) ఆయారాగముల ననుసరించి ఏదైన నొకస్వరమును స్థాయిగా గల్పించుకొని, దానిక్రిందగల స్వరములందు రాగ లక్షణముఁవలె సంచరించి మధ్యషడ్జమున న్యాసమొనరించి; (1) ఆ స్థాయికి పైని ఆరోహణ క్రమముగాగల మొదటిది, రెండవది, మూడవది, నాలుగవదియైన స్వరముల క్రమముగా నొక్కొక్క స్వరముగా చేర్చుకొని సంచారములుజేసి మధ్యషడ్జమందే న్యాసమొనరించవలెను. మఱియు, (2) అవరోహణ క్రమముగా ఆ నాలుగవ స్వరమందే తానమునారంభించి దానికి క్రిందగల స్వరములనంటక ఆ స్వరమందును, దానికి పయినిగల స్వరములందును సంచార మొన రించి మధ్యషడ్జంబున న్యాసంబులుచేసి, స్థాయికి మూడవది, రెండవది, మొదటిది యైన స్వరము లందు క్రమముగా ఒక్కొక్క స్వరముగా నెత్తుకొని సంచరించి మధ్యషడ్జమందే న్యాసములొన రించవలెను. ఈరీతిని యెనిమిది తానములు గానముచేసి స్థాయిస్వరము నెత్తుకొని ఆలాపలక్షణ ప్రకారముగా కొంచెమాలాపించి తారస్థాయినుండి విదారించుకొనివచ్చి మంద్ర (మధ్య) షడ్జమందు తాయము పాడుటను న్యాసంబుతో నిలువవలెను. అని వెంకటమఖి తమ చతుర్దండి ప్రకాశిక తాయ ప్రకరణములో జెప్పియున్నారు.

19. కటకము, తానము : వెంకటమఖి మొదలైన పూర్వీకులు తానంబులను కటక మని జెప్పుచున్నారు. ఆలాపలక్షణంబువలె ప్రతిరాగంబులగల తానంబులకు ఆయిత్తము, ఎడుపు, ముక్తాయి; ఎడుపు, (ఆయా రాగంబునకు దగినట్లు) స్థాయి, (క్రమంబుగా) ఆరోహి, అవరోహి, సంచారి, మకరిణి, ముక్తాయి అను లక్షణంబులుగల తానంబులు ఈ సంగీత సంప్రదాయప్రదర్శిని లోగల రాగంబుల కన్నింటికిని ప్రాచీనపుస్తకంబులో యున్నవి. పూర్వీకులచే వీణలో మిక్కిలి చేతిమార్పుల చమత్కారములు వెలయునట్లు సేయబడిన ఘనరాగ తానములను వైణికులు ముఖ్యంబుగా నభ్యసించి వాయించుట వాడుకగానున్నది.

20. గీతము : శుద్ధ ఛాయాలగసూడ. సూడ అనునది గీతవాచకమైన దేశీయ పదము. శాస్త్ర నియమంబులుగల ఛాయనుపొందిన గీతము శుద్ధ సాలగసూడ. సాలగము

అనునది ఛాయాలగ పదవికారము. ఈ సాలగసూడ, ధ్రువ, మత్య, ప్రతిమత్య, నిస్సారుక, అట్టతాళ, రాసతాళ, ఏకతాళములైన ఏడు భేదంబులు. వీనిలో ధ్రువము అనునది మొదటి ధాతుమాతువులతోచేరిన రెండు ఖండములు ఉద్గ్రాహము అను నొకఖండమగును. ఈ ఉద్గ్రాహ ఖండమందుగల స్వరములకంటె ఉచ్చమైన స్వరములగలిగిన ఆభోగము అనునొక ఖండముగలదు. ఉద్గ్రాహఖండముయొక్క మొదటిభాగ మెచట న్యాసముంచబడునో దానికి ధ్రువము అనిపేరు. ఈ ధ్రువము పదునొకండశ్రుతము మొదలు ఇరువదియాఅశ్రుతములవరకు గల పదియారు భేదము లకు నామములు, రసములు, తాళములు మొదలైన లక్షణములు వేఱ్వేఱ చెప్పబడియున్నవి. ఇటులనే తక్కిన ఆఱుతాళములకును చెప్పబడియున్నవి. ఈవివరములు విశదంబుగా చతుర్దండిప్రకాశికలో గీతప్రకరణమందును, సంగీతరత్నాకర ప్రబంధాధ్యాయాంతమందును చెప్పబడియున్నవి. గ్రంథవిస్తరభీతిచే నిచట విరివిగా చెప్పక చాలించుకొంటిని. ఇటువంటి గీతంబులు ఇప్పట్లో గనబడ లేవు. ధ్రువము మొదలైన సూళాది ఏడుతాళంబులును, ఝంపటయును, రగణమధ్యఁబును ఈ తొమ్మిది తాళంబులే గీతంబులందు జేర్చవలెనని వెంకటమఖి అలంకారంబులు చెప్పుచోట చెప్పి యున్నట్లే ఇప్పటివాడుకలోనున్న గీతంబులలో కనుబడుచున్నవి. గీతంబులు రెండు ఖండంబులు మూడు ఖండంబులుగానున్నవి. రెండు ఖండంబులుగానుండు గీతంబులలో మొదటిది ఉద్గ్రాహ ఖండము; ఈ ఉద్గ్రాహఖండ స్వరంబులకంటే ఉచ్చమైనస్వరంబులు గలదియే రెండవదియైన ఆభోగఖండము. ఈ రెండు ఖండంబులుగల గీతంబులలో మొదటిఖండమందే ధ్రువఖండము మధ్య షడ్జన్యాసంబుగా నుంచబడియున్నది. మూడుఖండంబులుగల గీతంబులలో మొదటిది ఉద్గ్రాహఖండము, రెండవ అభోగఖండము, మూడవది ముద్రాఖండంబుగా నుంటున్నవి. ఈ మూడు ఖండంబులుగల గీతంబులలో మాత్రము అంతరిగలదు. మొదటిదియైన ఉద్గ్రాహ ఖండంబులో ధ్రువం, అవతల అంతరి.* అవతల జావడ†; రెండవదియైన ఆభోగఖండం, పిమ్మట అంతరి; పిమ్మట మూడవది యయిన ముద్రాఖండం, పిమ్మట అంతరము. ఇటులనే ప్రాచీన పుస్తకంబులలోను, వాడుకయందును గనుబడుచున్నవి. ఈ అంత రంబును ఐదవ ధాతువనియు, త్రిఖండగీతంబుల మాత్రమే కనుబడుచున్నదనియు వెంకటమఖి చతుర్దండి ప్రకాశిక ప్రబంధ ప్రకరణంబులో చెప్పియున్నారు. ముద్రాఖండంబు అనేకంబుగా ఉద్గ్రాహఖండధాతువును గలదిగానే యుండినప్పటికిని, కొన్నిగీతముల ముద్రాఖండధాతు కొంచెము వేఱుగా కనుబడుచున్నవి. ఈవివరంబు ఈ పుస్తకంబులోగల నాదరామక్రియ, హిందోళరాగ గీతంబులు మొదలైనవానిని జూడుడు. ముద్రాఖండ ధాతువులు విశేషంబుగా

---

* అంతరంబుల ధాతుమాతులు మూడు ఖండంబులకును ఒకటిగానే యుండును.

† జావడ అనునది దేశీయపదం. ఆ పదమునకు గీతములో సగము అని అర్థము.

ఉద్గ్రాహఖండ ధాతువలెనుండుటవల్ల పాఠముసేయువాను పాలుమాలి విడిచియుండుట చేత అంతరంబుతోగూడిన అనేకగీతంబులు ముద్రాఖండంబు లేక నేయున్నవి. రూపకతాళమునగల కొన్ని గీతంబులు ధ్రువరూపకమనియు, రూపక ధ్రువమనియు రెండు విధములై కనుబడు చున్నవి. (1) ధ్రువరూపకమునునది మొట్టమొదట మూడుకొట్లు కొట్టి విసరి, అవతల కొట్టెడు ఒక కొట్టందే ధ్రువంబున్నది. తోడనే విసరి రెండుకొట్లును, ఉద్గ్రాహఖండాంతంబున విసరు వచ్చినపిమ్మటనున్న ఆభోగ ఖండారంభంబున మూడుకొట్లుకొట్టి విసరి, తోడనే ఒక కొట్ట కొట్టి విసరి రెండు కొట్లు కొట్టుకొనియేవచ్చి ఖండాంతమందు విసరినవెనుక ధ్రువఖండమును పాడుట వాడుక. కొన్ని గీతంబులలో ధ్రువముమీద జెప్పినట్లుండక ఆ ఉద్గ్రాహఖండమందే వేఱుచోటం దును గనుబడుచున్నది. (2) రూపక ధ్రువమనునది త్రిఖండగీతంబులుగాను అంతరమందు మూడు కొట్లుకొట్టి విసరి, తోడనే ఒకకొట్టుకొట్టి విసరి, పిమ్మట కొట్టెడు రెండవకొట్టందు ధ్రువమున్నది. ఆభోగఖండమును పాడి మీదజెప్పినట్లే తాళమువేసుకొనివచ్చి అంతరముపాడుట వాడుక. కొన్నిగీతంబులలో రంజనమునకై అనుద్రుత, ద్రుతంబులు మొట్టమొదట నెత్తబడి యున్నవి.

శ్లో. అష్టభాషాపదైర్యుక్తం అయ్య అంవోతియైర్యుతం,
స్వరరాగైః ప్రగాయంతి గీతమిత్యభిధీయతే.

గీతంబుల మాతువులు సంస్కృతాభాసమైన ప్రాకృతాది భాషాపదములును. ఆభోగ ఖండమాతువు లలో అర్థములులేని అ అ, ఐయ్య, తియ, అంవో ఇయ, అరే యను శబ్దములును ఉండవలెను.

శ్లో. గీత ప్రబంధ తాయానాం స్థాలనంబహిరంతరం,
తానాది మూర్ఛనానాంతు అంతస్థాలనమిత్యపి.

గీత ప్రబంధంబులగల ధాతుమాతుపుల ప్రత్యక్షరములందును లోమీటు వెలిమీటును, తాయము లోమీటు వెలిమీటును, తానారాగాలాపన కీర్తనాదులందు లోమీటు మీటుకొని వీణ వాయించుటయే పూర్వీకుల సంప్రదాయము. కీర్తనాదులలోగల మాతువుల ప్రత్యక్షరంబు లందును లోమీటు మీటుటయుగాక, సాహిత్యాక్షరంబులు దూరంబుగా నుండినట్టయితే వీణలో తంత్రీనాదము తెలియునట్లు సందర్భానుసారంబుగా అబద్ధపు మీటును మీటి వాయించుటయే వాడుక. తానంబులకు రెండేసి అక్షరంబులకొక మీటును, త్ర్యశ్రజాతి ఖండజాతులలోగల అంత్యాక్షరములందు నడిమిప్రేలిచే తడమీటును మీటవలెను.

21. ప్రబంధము: ప్రబంధము ఆఱు అంగములతోను, నాలుగుధాతువులతోను, స్వర సందర్భముగలదిగా జేర్చబడినది. 1. ఆఱు అంగములు. (1) స్వరము; (2) బిరుదము;

(3) పదము; (4) తెన్నకము; (5) పాటము; (6) తాళము. 1. స్వరమనుట సరిగమ పధని అను స్వరములు. 2. బిరుదమనుట, సంబోధనప్రథముగా ప్రబంధనాయకుని ధైర్య శౌర్యాదులను జేర్చుటకు. 3. పదమనుట క్రియకారక క్రియలచే ధైర్య శౌర్యాదులను జేర్చబడుట. 4. తెన్నకమనుట భాండీరభాషలో గలిగిన తేన అను శబ్దపుకారము. తత్ అను పదముయొక్క సంబంధముగలది. తత్ అను శబ్దము నిత్యమంగళరూపమైన పరబ్రహ్మవాచకము. "ఓం తత్సత్" అనుటవల్లను "తత్వమసి" అను మహావాక్యమువల్లను ప్రబంధములలో తేన తేన అను శబ్దము కనబడుచున్నది. 5. పాటమనుట వాద్యములోగలుగు అక్షరసముదాయము. దుద్రవీణలోగలుగు తక తక మొదలైనవియును, ముఖ వాద్యమైన శంఖములోగలుగు తుకు తుకు మొదలైనవి యును, ఉరోవాద్యములో గలుగు ధింత ధింత కిణ కిణ మొదలైనవియును తక్కిన వాద్యము లందు లక్షణానుసారముగా గలుగు పాటములును గలవెయగును. 6. తాళమనుట తాళప్రకరణ మున జెప్పబడినది.

11. ధాతు అనునది ప్రబంధమునకుగల అవయవము. ఆధాతువు (1) ఉద్గ్రాహము, (2) మేళాపకము, (3) ధ్రువము, (4) ఆభోగము. అని నాలుగు విధములు. 1. ఉద్గ్రాహము ఆనుట ప్రబంధముయొక్క మొదటిభాగము. మొదట గానమును గ్రహించుట. 2. మేళాపకము, ఉద్గ్రాహధ్రువములు గలయుటకు కారణమైనది. 3. ధ్రువము ప్రబంధముయొక్క ముగింపు. 4. ఆభోగము పైనిజెప్పిన ధాతువులగల స్వరములకంటె వెచ్చయిన స్వరములుగలది. ప్రబంధ మందుపయోగింపబడెడి యీ ధాతువును పరిభాష సంగీతాచార్యులైన మతంగాది మునులచే పచింపబడియున్నది. ప్రబంధము ద్విధాతుకము; త్రిధాతుకము చతుర్ధాతుకములని మూడు విధ ములు. ద్విధాతుకము ఉద్గ్రాహ ధ్రువములు గలది. త్రిధాతుకము ఉద్గ్రాహ ధ్రువ ఆభోగ ములుగలది. చతుర్ధాతుకము ఉద్గ్రాహ మేళాపక, ధ్రువ ఆభోగములుగలది. ఇదిగాక నిర్యుక్తము, అనిర్యుక్తములని రెండువిధములు. నిర్యుక్తము ఛందస్సు రాగతాళములుగలది. అనిర్యుక్తము మీద జెప్పిన పరిపాటులేక జెప్పబడినది. ఈప్రబంధములు (1) మేదినీజాతి; (2) ఆనందినీజాతి; (3) దీపినీ జాతి; (4) భావినీజాతి; (5) తారావళీజాతి అని ఐదువిధములు. 1. మేదినీజాతి స్వరములు మొదలగు షడంగములు; 2. ఆనందినీ జాతి ఐదంగములు; (3) దీపినీజాతి నాలుగు అంగములు; భావినీజాతి మూడు అంగములు; (5) తారావళీజాతి రెండు అంగములు. 1. మేదినీజాతి శ్రీరంగము మొదలు ఏడు భేదంబులు. 2. ఆనందినీజాతి పంచతాళేశ్వరము మొదలు ఏడి భేదం బులు. 3. దీపినీజాతి. సుదర్శనము మొదలు ఐదు భేదము లు. 4. భావినీజాతి, వర్ణము మొదలు పదియేడు భేదంబులు. 5. తారావళీజాతి ఏల మొదలు ఇరువదిరెండు భేదంబులు. ఇవి యన్నియు పదిజాతి ప్రబంధము. ద్విజాతి ప్రబంధము. (1) హాయలీల; (2) గజలీల; (3) ద్వి పది; (4) ద్విపదము; (5) పృత్తము; (6) ఘటకామ అని ఆఱు విధంబులు. చక్కిన భేదము

లును వాని లక్షణములును చతుర్దండి ప్రకాశిక ప్రబంధ ప్రకరణమందును సంగీతరత్నాకర ప్రబంధాధ్యాయమందును జూచితే స్పష్టమగును. తానీకరణము. కొన్ని తానీకరణములు గీతలక్షణమును, కొన్ని తానీకరణములు ప్రబంధలక్షణముల ననుసరించి యొడనెడ విళంబ మధ్యలయలుగలవిగా నుండును. అలంకార, గీత, ప్రబంధ, తానీకరణములు మూడుకాలములందును నోరును చేతులును సమముగా యథాక్షరముగానుండునట్లు పాడవలెను. సూళాదులు నోరును చేతులును సమముగానే ఏకకలగా పాడవలెను. పై జెప్పిన అలంకారగీత తాయప్రబంధతానీకరణములు వీణలో లోమీటు వెలిమీటుగా వాయించవలెను. గీతప్రబంధతానీకరణములు మొదట మధ్యతార స్థాయీలందును, తరువాత మంద్రమధ్యస్థాయీలందును వీణలో రెండుసార్లువాయించినట్లుండుట యే సంప్రదాయముగా నున్నది.

22. కీర్తన పద దరు చౌకవర్ణ తానవర్ణాదుల లక్షణము :

కీర్తనము మాతుదేవతాస్తుతిగాను, పల్లవి, అనుపల్లవి, చరణములతోను మొదటి చరణముయొక్క కడపటిభాగము అనుపల్లవియొక్క ధాతువు ననుసరించియును, తక్కిన రెండు చరణములును మొదటిచరణ ధాతువు ననుసరించియును; కొన్ని కీర్తనములలో అనుపల్లవి చరణముల కడపటి భాగములు మధ్యమకాల† ఖండములుగాను, అనుపల్లవి చరణాంతములందు పల్లవి నెత్తునట్లును; పల్లవి ఒక ఖండమును, అనుపల్లవి రెండు ఖండములును, చరణము నాలుగు ఖండములుగా; పల్లవి రెండు ఖండములుగా నుండితే తక్కినవి రెట్టింపు ఖండములుగాను ఉండవలెను. 100 సంవత్సరంబులుగా లక్షణలక్ష్యజ్ఞులచే సేయబడిన కీర్తనపు చరణమొక్కటియే ఆచరణమొక్కటిలో నాలుగు లేక ఎనిమిది, పది రెండు ఆవర్తములుగానున్నను ధాతుభేదములొందియు కొన్ని కీర్తనములు పల్లవి అనుపల్లవి చరణాంతంబున ఆయాఖండములకు దగినట్లు మధ్యమకాల ఖండములు గన్పడుచున్నవి. సాధారణముగా కీర్తన, చౌకవర్ణ, పద, దరు, రాగమాలిక, జావళి, స్వరజతి మొదలైనవియు విళంబకాలమే స్థాయిగా (చౌకముగా) నుండినప్పటికిని సందర్భానుసారమై ఎడ నెడ మధ్యమ *ద్రుతకాలము లిమిడింపబడియున్నవి. ఇదిగాక పై ప్పబడిన కీర్తనాదులు పాడునప్పుడు చేతియందెల్లప్పుడు నొకఅక్షరముతో నోటియందు సందర్భానుసారముగా రెండు నాయిగు అక్షరములతో కొన్ని కీర్తనల పదములు మధ్యమకాలమై కనబడుచున్నవి. జంత్రగాత్రములందు, మంద్ర గాంధారము మొదలు తార పంచమమువరకు సంచరింపులు కీర్తనాదులయందు కలిగియుండును.

---

† ఖండము ఖండిక అనుట ఆవర్తమే

$ చేతిలోవేయు ఒక లఘ్వక్షరకాలంబునకు నోటిలో నాలుగు లఘ్వక్షరములు బలుకుట సరళ క్రమంబున శివ కాలమైయున్నను, మధ్యమకాలమనియు, *చేతిలోవేయు ఒక లఘ్వక్షరకాలమునకు నోటిలో ఎనిమిది లఘ్వక్షరములు బలుకుట 4వ కాలమైయున్నను, ద్రుతకాలమనియు సంప్రదాయజ్ఞులు వాడుదురు.

23. పదము : పదముయొక్క మాతు శృంగారరస నాయికానాయక లక్షణవ్యవహారాదులతో పల్లవిని బట్టునట్టి అనుపల్లవ చరణమాతులనై విళంబకాలముగ పాడదగినదియై అనుపల్లవియందును మూడవచరణమందును నాయకముద్రలు గలిగినదియై కొన్ని పదములలో మూడవ చరణమందే ముద్రగలదియై యుండును. మొదటి చరణ ధాతువులనే రెండవ మూడవ చరణములనుసరించి యుండవలెను. శబ్దార్థములు చక్కగా నెఱిగి రసానుభవముతో చౌకముగా శ్రావ్యమగునట్లు పాడుటయే సంప్రదాయము.

24. దరు : దరు పదలక్షణంబులవలె, శృంగారరస మనుసరించి యుండుటయుగాక, ఒక చరణముతోను, కొంచెంకాలం తోసి పాడదగినదియును, కొన్నిదరువులు రెండుమూడు చరణములుగాను ఉండును.

25. చౌకవర్ణము : చౌకవర్ణము పదము బోలినదిగాక అనుపల్లవ ఆవర్తమునకు రెట్టింపైన ముక్తాయిస్వరము పల్లవినెత్తుకొనునట్లును, చరణము నాలుగు ఖండములుగాను, చరణ మొదటి ఖండాంతమున న్యాసముజేసుకొని విళంబలయగా నొక్కావర్తమైన మొదటిదియు, మధ్యమకాలముగా ఒకటికొకటి రెట్టింపైన ఆవర్తము గల రెండవది, మూడవది, నాలుగవదియైన స్వరముల క్రమంబుగా పాడి ఒక్కొక స్వరాంతంబున చరణముయొక్క మొదటి ఖండమును పాడి న్యాసముజేసుకొని పిమ్మట చరణముయొక్క తక్కిన మూడు ఖండములను పాడి అనుపల్లవిని గల ముక్తాయి స్వరమును పాడుకొని పల్లవినెత్తి నిలుపవలెను. కొన్ని చౌకవర్ణ స్వరములకు సాహిత్యాలును, కొన్ని చౌక వర్ణములు భక్తిరసముగాను ఉంటున్నవి.

26. తానవర్ణము : తానవర్ణము ఇది మధ్యమకాలముగానే యుండుట సంప్రదాయజ్ఞుల వాడుక. పల్లవి అనుపల్లవి-చరణపు మాతువులలోగల ప్రత్యక్షరములకును అకార ఇకారాదులు మిక్కిలి ఇమిడించి యుండుటయే వాడుక. అనుపల్లవి ముక్తాయి స్వర చరణస్వర క్రమములు చౌకవర్ణమునకు జెప్పినట్లే.

27. స్వరజతి : మధ్యమకాలము ననుసరించి శృంగారరసమైన మాతువును, పల్లవి, అనుపల్లవి చరణములును, అనుపల్లవమునకు కడపట ముక్తాయి స్వరరూపమైన ధాతువందు సగము పాటమును, సగముస్వరమును, కడపట తధిం గిణతోం అను పాటమును జేర్చి పల్లవిని ఎత్తునట్లు నుండవలెను. దీనికి సాహిత్యము గలదు. స్వరరూపమైన చరణపు మొదటి ఖండికయును, ఆస్వర సాహిత్యంబును పాడుకొని క్రమముగా చరణముయొక్క మొదటిది, రెండవది, మూడవది, నాలుగవదియైన స్వరసాహిత్యంబులపాడి అప్పటప్పటికి చరణపు మొదటి ఖండస్వరంబున న్యాసంబు జేసుకొని పిమ్మట చరణముయొక్క దక్కిన ఖండికలను చౌకవర్ణమునకు జెప్పినట్లే పాడవలెను.

కొన్ని స్వరజాతులు పాటసమూహమును గర్భమ మంచుకొని స్వరసందర్భరూపమై సాహిత్యంబులతో నుండుటలో ఆయాగాగ మూర్ఛలకు దగినట్లు అరోహణక్రమమైన స్వరములలో నొక టొకటికి ఒకటి లేక రెండేసి స్వరసాహిత్యంబులబెంచి రచించుటయును, ఇటులనే అవరోహణ క్రమముగా రచించుటయుగలదు. ఈ స్వరజాతుల మాతువులు దేవతాస్తుతిగా నుండుటయుగాక ఆరంభమున పల్లవమును బోలిన మాతువులు గనుబడుచున్నవి.

28. జతి స్వరము: ఇది నృత్యంబున కుపయోగకరమైనది. పల్లవ, అనుపల్లవ చరణంబులకు ధాతుమాత్రమే కనుబడుచున్నది. దీనిలో మూడవస్వర మేరాగమున కేది జీవస్వరమో దానినే ఎడుపు స్వరముగాబెట్టి రచించియున్నారు.

29. జావళి: ఇది దరు లక్షణమును, గ్రామ్య గానంబును అనుసరించియుండును.

30. తిల్లాన: ఇది అన్యదేశీయమైన తిరి తిల్లానా అను గ్రామ్య పాటములు, దేశీయ రాగము, వర్ణక్రమము. తాళబద్ధము, వీనితో గూడియుండును.

31. శబ్దము: శబ్దమునునది తాళపాట సాహిత్యంబుల బద్ధము.

32. సూళాది: (సూడ) సూళాది అన్నది ప్రసిద్ధాలంకార సప్తతాళంబులును, రగణ మత్యంబును, ఉద్గ్రాహ, ధ్రువ, అభోగధాతువులతో ఏకకలగా (యథాతురముగా) విళంబ మధ్యమ లయలు గలదియై వర్ణక్రమంబులలో సాహిత్యరూపమైయుండును. ఈ సూళాదులు శ్రీ పురందర విఠలదాసులవారు గాక దక్కినవారెవరును జూచినట్లు కనుబడలేదు.*

33. రాగమాలిక: శృంగారరసము, లేక భక్తిరసముగాను, అర్థములతో సమర్పబడిన రాగములును, తాళములకు దగినట్లయిన ఆవర్తములును, వర్ణక్రమంబుగా ఆయా రాగ జీవ స్వరములతో సమర్పబడిన మాతువును, పల్లవ అనుపల్లవ చరణములును, లేక తొమ్మిది, పదునాలుగు,

---

* పురందరదాసుల కాచార్యులైన శ్రీ వ్యాసరాయస్వామి రచించిన సూళాదులున్నవి. ఈ గ్రంథము నందే భిన్నషడ్జ మేళజన్యమైన భూపాళరాగమున రచించినది 'తందేయాగి తాయాగి' అను సూళాది వారిది ఉదాహరింపబడినది. శ్రీ స్వామివారి ముద్ర 'శ్రీకృష్ణ' యనునదే ఆసూళాదిలోగలదు. పురందర విఠలముద్ర అందులేదు కనుక అది పురందరదాసులదిగా ఈ గ్రంథమున నుల్లేఖించినది పొరబాటుపడలేదని యున్నది ఇదిగాక పై వ్యాసరాయలకు గురువగు శ్రీపాదరాయలవారును సూళాదులు రచించినారని విని. మరియు శ్రీపాదరాయలవారి సమకాలీనులగు తాళ్ళపాక అన్నమాచార్యులుగారు రచించినది, ఏడుతాళములు ఏడు రాగములును గల 'దేశీయసూళాది' యొకటి. ఇంకను అచ్చుపడనిది, తిరుపతి దేవస్థానపురాగిరేకులలోనున్నది. (రా. ఆ)

పదియాఱు రాగముల నమర్చులను, ఆయారాగముల కొనలందు తాళానుసారమైన ఆవర్తములు గల ముక్తాయి స్వరంబులను, కొన్ని స్వరములు సాహిత్యంబులతో గనుబడుటయుగాక, కొన్ని రాగమాలికలలో విలోమక్రమంబుగా రాగమొకటికి ఒక ఆవర్తస్వర సాహిత్యములవంతున పల్లవి లేక మొదటిరాగము నెత్తుకొనువరకు ఎన్ని రాగములున్నవో అన్ని రాగములకును స్వరసాహిత్యం బులు రచించియుండుటయును, అర్ధములతో రాగంబుల నమర్చియున్నట్లే రాగ, తాళముల నమర్చియున్న రాగతాళమాలికయును గనుబడుచున్నది.

84. పల్లవి పాడుక్రమము : ఏ తాళములుగానుండినప్పటికిని మాతువైన పల్లవి యొక్క ఆద్యక్షరము అతీత అనాగత సమగ్రహంబులలో ఏ గ్రహమున నెత్తినప్పటికినీ, అది తప్ప కను, మొట్టమొదట నోట మాతువుయొక్క ఏ అక్షరములు ఎట్లెట్లు తాళావయవాక్షరముల నమర్చి పాడుచున్నారో ఆయా అక్షరములు నిలుచుచోట్లు తప్పక కల్పనలు జేసి తాళానుసార ముగా ఒకటి, రెండు, లేక నాలుగు ఆవర్తములుగా పాడుకొనివచ్చుటలో మొదట పాతిక, అర, ఒక ఆవర్తముగా శక్త్యానుసారమునకు దగినట్లు పెంచుకొనివచ్చునప్పుడు వచ్చిన సంగతులురాక, రాగ తాళ నియమంబులు తప్పక, వినువారి కింపుగలుగునట్లు పాడవలెను. పిమ్మట పాతిక, అర, ఒకటి, రెండు, మూడు, నాలుగు వంతున స్వరములను విచిత్ర శయ్యలతో సామర్థ్యమునకు దగినట్లు పాడి పల్లవి యెడుపక్షరము దప్పక ఎత్తవలెను. ఇటుల కల్పనలుగా స్వరములు పాడునపుడు, ముత్తెము, పవడము, నీలములు గ్రుచ్చుటవలె స్వరముల ఎడనెడ పాటములును, అయారాగంబులకు దగిన గ్రహస్వరంబులను జేర్చి పాడుటయు సంప్రదాయము. ఇదిగాక ఎవరైతేను సమస్యగా స్వరవరుస, లేక పాటముల నిచ్చినప్పటికిని తాను పాడుకొనివచ్చు స్వర ముతో కడపటపెట్టి పాడి పల్లవి ఎడుపునెత్తవలెను. కడపటబెట్టు తదింగిణ తోం అనునది పాట ముతో జేరినదే. పూర్వీకులు పొనరుక్తులు రాక నుండుటకొఱకై పల్లవిని మధ్యమకాలముగానే పాడుట సంప్రదాయముగా నున్నది. ద్రుతకాలము కీర్తనములలో ఎడనెడ నెటులవచ్చునో అటుల పల్లవియందు వచ్చుటయులు కలదు. ఎడుపు మొదలైన అక్షరములన్నియు ద్రుతకాలము గానే ఇమిడించి పాడుట ఏబది సంవత్సరపు వాడుకగా నేర్పడినది. ఈలాగుపాడుటలో పొన రుక్తదోషంబులు మిక్కిలి కలుగుచున్నవనియు, ఇది సంప్రదాయముగాదనియు పెద్దలు జెప్పు కొని యుండిరి. ఇరువది సంవత్సరములుగా కొందఱు గాయకులు చేతిలోవేయు ఒక లఘ్వక్షర కాలమునకు నోటిలో పదియాఱు లఘ్వక్షరకాలమువంతున పాడుచున్నారు. ఇందులో వచ్చెడి పొనరుక్తులు జెప్పనలవిగాదు, అతి విళంబమును. అతి ద్రుతమునుగా పాడుట దోషమనియే పూర్వీకుల సమ్మతము.

శ్లో. గురుప్రసాద మార్గేణ శివానుగ్రహయోగతః,
లభ్యాచ గానసరణిః, ఇతరేషాంతు దుర్లభా.

రాగాంగోపాంగ భాషాంగరాగ మూర్ఛనలు

సంఖ్య		రాగనామములు	ఆరోహణము	అవరోహణము
రా	ఉ.భా			
1	రా	కనకాంబరి	సారిమ, పధసా	సానీధపమగారిరిస్సా
	ఉ 1	ముఖారి (ఋద్ధ)	సరిమప ధసా	సనిధప మగరిస
	2	ఋద్ధసావేరి	సరినుప ధసా	సధాధప పమరిసా
2	రా	ఫేనద్యుతి	సరిమప ధధపనిోనిస	సనిధధ పమగగరిస
3	,,	గానసామవరాళి	సరిమప ధనిస	సనిధప మగరిస
	ఉ 1	పూర్వవరాళి	సరిమప ధనిస	సనిధప మగరిస
	2	భిన్నపంచమము	సరిగగరిమపధప నినీస్సా	సనిధమా గగరిస
4	రా	భానుమతి	సరిమప ధనిస	సనిధపమగారిస
5	,,	మనోరంజని	సరిమప ధనీస	సనిసధప, మపమ, రిగోరిస
6	,,	తనుకీరి	సరిమపనిస	సనిదోనిప, మగరిస
7	,,	సేనాగ్రణి	సరిగగరిమ గమప, నిధ†స్సా	సానీధప మోగమా గగరిస
8	,,	జనతోడి(ర-దే)	సరిగామ, పధనీస	సనిధపమగారిస
	ఉ 1	నాగవరాళి	నరిగమప. మధనిస	సనిధమపోగరిస
	భా 1	పున్నాగవరాళి	నిసరిగమపధ	ధపమగరిసని
	2	అసావేరి (ర)	సరిమపధసా	సనిధపమగారిస
9	రా	ధునిభిన్నషడ్జము	సరిగామపధని ప	సనిధపమ గారిస
	ఉ 1	మోహననాట	సగామపధపమ, పనినిసా	సనిపధోధ, పమగస
	2	భూపాళము(ర)	సరిగపధస	సధపగరిస
	3	ఉదయరవి చంద్రిక	సగమపనినిస	సనిప, మమగస
10	రా	వటాభరణం	సగమప్పానిధోనిససా	సనిధనిపా, నిపపమగగ, రిరిసా
11	,,	కోకిలారవము	సా, రిమమప, మపధనిసా	సనిధధప, మగరిరిస
12	,,	రూపవతి	సరిమప, పససా	సనిధనిప, మగస

రాగాంగోపాంగ భాషాంగరాగ మూర్ఛనలు

సంఖ్య		రాగనామములు	ఆరోహణము	అవరోహణము
రా	ఉ.భా			
13	రా	గేయహెజ్జిజ్జి	స రి మ, గ మ ప ధ స	స నీ ధ ప మ గ రి స
14	,,	వాటివసంత భైరవి	స రి గ మ, మ ధ ని స	స ని ధ, మ గ మ ప మ గ రి న
	ఉ 1	లలితపంచమము	రి స గా మ ధ ని స	సా ని ధ ప మ గ రి స
15	రా	మాయామాళవ గౌళ	స రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	ఉ 1	సాళంగ నాట	స రి మ ప ధ స	స ని ధ ప మ గ రి స
	2	ఛాయాగౌళ	స రి మ ప ధ ప మ ప ధ స ని స	స ని ధ ధ ప మ గ స, రి స
	3	మంగళకైశికి (ర)	స రి గ మ ప మ గ, ప ధ ని స స రి మ గ ధ ప స	స ని ధ ప మ గ రి స
	4	మేఘరంజని	స రి గ మ ని స	స ని మ గ స రి * స
	5	మేచబౌళి (ర)	స రి గ ప ధ స	స ని ధ ప మా గ రి స
	6	టక్క 1	స గ మ ధ ధ ని * ధ స	స ధ మ గ రి * గ స
		2	స గ మ ప మ గ మ ధ ని స	స ని ధ మ ప మ గ మ రి గ స
	7	పాడి	రి మ ప ధ ప ని స	స ని ప, ధా * ప ప మ రీ స
	8	నాదనామక్రియ (ర)	స రి గ మ ప ధ ని స	స ని ధ ధ ప, మా గ రి రి స
	9	రేవగుప్తి	స రి గ ప ధ స	స ధ ప గ రి స
	10	కన్నడబంగాళ	స రి మ ప ధ స	స ధ ప మ గ రి స
	11	గౌళ (ఘ)	సా, రి మ ప ని స	స ని ప మ రి గ * మ రీ స్సా
	12	లలిత	స రి గ మ ధ ధ ని స	స ని ధ మా మ గ రి స
	13	గుజ్జరి	స రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	14	గుండక్రియ	సా, రి గ మ ప ధ ని స	సా ని ప మ గ మ, ధ ప మ గ రి స.
	15	మలహారి (ర)	స రి మ ప ధ స	స ధ స మ గ రీ స.
	16	బౌళి (ఘ)	స రి గ ప ధ ని స (అల్పనిషాదము)	స ని ధ ప గ రి స

రాగాంగోపాంగ భాషాంగరాగ మూర్ఛనలు

సంఖ్య		రాగనామములు	ఆరోహణము	అవరోహణము
రా	ఉ. భా			
15	17	ఆర్ద్రదేశి 1	స రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ గ గ రి స
		2	(రి స ని ధ) ని స రి గ మ ప ధ ప ధ ధ ధ స ని స	(ధ స) ధ ప మ గ గ గ రి స
	18	దేవరంజి	స మ ప ధ, ప ని ధ, ప ని స, ధ ని స, ధ స స.	స ని ధ ప మ సా
	భా 1	సౌరాష్ట్రము (ర)	స రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	2	పూర్వి (ర, దే)	స రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	3	గౌడిపంతు (ర)	స రి మ ప ని స	స ని ధ ప మ గ రి స
	4	మారువ	స గ మ ధ ని స	స ని ధ ప గ మ ✺ గ రి స, రి గ రి స
	5	సావేరి (ర)	స రి మ ప ధ సా	స ని ధ ప మ గ రి స
	6	మాళవపంచమం	స రి గ మ ప ని స	స ని ధ ధ ప మ గ రి రి స
	7	పూర్ణపంచమం	స రి గ మ ప ధ స	స ధ ప మ గ రి స
	8	మార్గదేశి	స రి గ రి గ ధ మ ప ధ స	స ధ మ ✺ ప గ రి స
	9	రామకలి (దే)	స రి గ ప ధ స	ని ధ ప మ గ రి స
	10	ఫరుజు	స రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	11	గౌరి (ర, దే)	స రి మ ప ధ ని స	సా ని ధ ప మ మ ప మ గ రి స
	12	వసంత (దే)	రి స గ మ ధ ని స	సా ని ధ ని ధ మూ గ, మ మ ప మ గ రి స
16	రా	తోయవేగ వాహిని	సా రి గ మ ప ధ ని సా	సా ని ధ ప మ గ రి సా
	భా 1	భైరవము (దే)	స రి గ మ ప ధ ని స	స ధ ప మ మ ప మ గ రి స
17	రా	ఛాయావతి	స రి గ మ ధ ధ ధ ని స	స ని ధ ప మ గ రి స
18	రా	జయశుద్ధమాళవి	స రి గ మ ప ని స	స ని ధ ✺ ని ప మ గ రి స

రాగాంగోపాంగ భాషాంగరాగ మూర్ఛనలు

సంఖ్య		రాగనామములు	ఆరోహణము	అవరోహణము
రా	ఉ. భా			
19	రా	ఝంకారభ్రమరి	సా రి గ మ ప ధ ని ధ ప ధ సా	స ని ధ ప మ, గ రి గా రి రి సా
20	రా	నారీరీతిగౌళ (ఘ)	స రి గ మ్మ, ప ధ ప ని ని సా	సా ని నీ ధ మా గ గ రి స
	ఉ 1	హిందోళ	స గ గ మ ని ధ ని స	సా నీ ధ మ గ స
	2	నాగగాంధారి	స రి మ గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	3	ఆనందభైరవి (ర)	స గ గ మ ప ధ * ప స ని స	సా ని ధ ప మ మ మా గ గ రి స
	4	ఘంటారవము (ర)	స గ రి గ మ ప ధ ప ని ధ ని స,	స ని ధ ప మ గ రి స
	5	మార్గహిందోళము	స గ గ మ పా మ, ధ ని స,	సా ధ మ గ స రి ✺ స
	6	హిందోళవసంతం	స గ గ మ ప ధ స స	స ని ధ ప ధ నీ ధ మ గ స
	7	అభేరి	స మ గ మ ప ప స స	సా ని ధ ప మా గ రి స
	8	నవరత్న విలాసము	స రి గ మ ప ధ ప స	స ధ ప మ గ గ మ రి స
	భా 1	భైరవి (ర)	సా, రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	2	ఆహారి (ర)	స రి స గ మ ప ధ ని స,	సా ని ధా ప మ గా రి స
	3	ధన్యాసి (ర)	ని స గా మ ప నీ సా్ని	ని ధ ప మ గ రి స
	4	గోపికావసంతం	రి ✺ స రి గ మ ప ధ ✺, ప ని నీ సా్ని	స ని ధ ప మ గ రి ✺ మ గ స
	5	మాంజి (దే)	ని స రీ గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స
	6	ముఖారి (ర)	స రి మ ప ధ సా,	స ని ధ ప మ గ రి స
21	రా	కిరణావళి	స రి మ ప, ధ ✺ ప ధ ని స,	స ని ప, ధ ప మ ప గ రి స
22	రా	శ్రీరాగము (ఘ)	రి మ ప ని స	స ని ప ధ ని ప మ రి గ ✺ రి స

రాగాంగోపాంగ భాషాంగరాగ మూర్ఛనలు

సంఖ్య		రాగనామములు	ఆరోహణము	అవరోహణము
రా	ఉ. భా			
22	ఉ 1	మణిరంగు	రి మ మ ప ని ని స	స ని ప మ గ రి రి స
	2	సాళగభైరవి	స రి గ మ ప ధ సా.	స ని ధ మ గ రి స
